31 . 08. 2025

VELTHURU TELUGU DAILY

# వెలుతురు

ఆదివారం | రంగారెడ్డి , నల్లగొండ

సంపుటి :07 సంచిక : 93 , పేజీలు : 12 వెల:రూ.5/-

SIMULANEOUSLY PUBLISHED FROM TELANGANA | ANDHRA PRADESH

తెలుగు దిన పత్రిక

www.velthuru.com

velthuru Newspaper



అసెంబ్లీ మీడియా కమిటీ మెంబర్ గా ఎన్నికైన సందర్భంగా... శాసన సభ సమావేశాల మొదటి రోజుననే అసెంబ్లీలోని ముఖ్యమంత్రి ఛాంబర్ లో సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా Radio-Frequency identification ( RFID ) కార్డును తీసుకుంటున్న మాదిగ జాతి ముద్దు బిడ్డ, MWJU రాష్ట్ర కన్వీనర్ సీనియర్ జర్నలిస్ట్ సుంచు అశోక్ అన్న గారికి హృదయ పూర్వక అభినందనలు

హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 30:

## ప్రారంభమయిన తెలంగాణ అసెంబ్లీ

- దివంగత ఎమ్మెల్యే గోపీనాథ్‌కు అసెంబ్లీ సంతాపం
- మాగంటి గోపీనాథ్ మాస్ డర్ అంటూ రేవంత్ నివాళి
- మండలిలో దివంతగత సభ్యులకు సంతాప తీర్మానం
- ఉభయ సభలు సోమవారానికి వాయిదా



హైదరాబాద్,ఆగస్ట్30( వెలుతురు): తెలంగాణ శాసనసభ, మండలి సమావేశాలు ప్రారంభమయ్యాయి. నాలుగైదు రోజుల పాటు ఈ సమావేశాలు నిర్వహించే అవకాశాలున్నాయి. నూతనంగా ఎన్నికై- శాసనమండలి సభ్యులను మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి సభకు పరిచయం చేశారు. అలాగే ఇటీవల మృతిచెందిన మండలి మాజీ సభ్యులు మాగం రంగారెడ్డి, రత్‌ఆకర్‌లకు సభ నివాళి

## పేదల కోసం తపించిన మహానేత సురవరం

- ఆయన ఆశయాలు కొనసాగించేందకు కృషి
- సురవరం సంస్మరణ సభలో సిఎం రేవంత్ రెడ్డి



హైదరాబాద్,ఆగస్ట్30( వెలుతురు): పేదల జీవితాలలో మార్పు రావాలని.. వారి కోసం నిరంతరం శ్రమించిన గొప్ప నాయకుడు సురవరం సుధాకర్‌రెడ్డి అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. తను నమ్మిన సిద్ధాంతాలను చివరి వరకు ఆచరించిన అవిశ్రాంత యోధుడని కొనియాడారు. సమాజంలో అనాగరికాలు రూపుమాపేలా ఆయన ఎన్నో చైతన్య కార్యక్రమాలు చేపట్టారన్నారు. రవీంద్రభారతిలో నిర్వహించిన సురవరం సుధాకర్‌రెడ్డి సంస్మరణ సభకు సీఎం హాజరయి మాట్లాడారు. మొదటితరంలో సురవరం ప్రతాపరెడ్డి, బూర్గుల రామకృష్ణారావు వంటి వారు పాలమూరు జిల్లాకు వన్నెతెచ్చారు. రెండో తరంలో జైపాల్‌రెడ్డి, సురవరం సుధాకర్‌రెడ్డి వంటివారు రాజకీయాల్లో రాణించారు. జైపాల్‌రెడ్డి దక్షిణ భారత్ నుంచి ఉత్తమ పార్లమెంటేరియన్‌గా ఎన్నికైన యువ ఎంపీగా ప్రజల్లో నిలిచిపోయారని అన్నారు. అదే కోవలో సురవరం సుధాకర్‌రెడ్డి కూడా గుర్తింపు తెచ్చుకున్ననేత అన్నారు. సిపిఐ కార్యార్శిగా, ఎంపిగా ఆయన చిరస్మరణీయ సేవలు అందించారని అన్నారు. ఆయన సిద్ధాంతాలు ప్రజలకు అర్థమయ్యేలా చేస్తాం. ప్రజలకు సురవరం సుధాకర్‌రెడ్డి ఎప్పుడూ గుర్తుండేలా మంత్రివర్గంలో చర్చించి నిర్ణయం తీసుకుంటాం అని అన్నారు. రాజకీయం అంటేనే అధికారం అన్నట్టుగా కొందరు వ్యవహరిస్తున్నారు.

## అసెంబ్లీలో ప్రజాసమస్యలను చర్చించే దమ్ము, ధైర్యం లేని పిరికిపంద కాంగ్రెస్ సర్కారు

### బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి



హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 30: అసెంబ్లీ వర్షాకాల సమావేశాలను 30 రోజుల పాటు నిర్వహించాలని ప్రభుత్వాన్ని కోరాము. రోజుకో ప్రజాసమస్య చొప్పున 30 రోజుల పాటు చర్చించాల్సిన 30 అంశాల జాబితాను కూడా ప్రభుత్వానికి ఇచ్చాం. కానీ కాంగ్రెస్ సర్కారుకు ప్రజాసమస్యలపై చర్చించే చిత్తశుద్ధి లేదు. అందుకే సమావేశాలను మూడు రోజుల్లోనే ముగిస్తామంటోంది. ఇది పూర్తిగా బాధ్యతారాహిత్యం. ప్రజాసమస్యలపై పలాయనవాదం. భారీ వర్షాలకు జరిగిన పంటనష్టం, రోడ్లు తెగడం, చెరువులకు గండ్లు పడడం ... రైతులు, విద్యార్థులు, నిరుద్యోగ యువత, మహిళలు, పెన్షనుదారులు, ప్రభుత్వ ఉద్యోగులు, ఆర్టీసీ సిబ్బంది, ఆటో డ్రైవర్లు ఎదుర్కొంటున్న సమస్యలు ... చేనేత, కల్లుగీత వంటి వృత్తిదారుల కష్టాలు ... ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు కాంగ్రెస్ ఇచ్చిన హామీల అమలు ... విద్యా, వైద్య, ఇరిగేషన్, వ్యవసాయం, రెవెన్యూ, ఆర్థిక రంగాల్లోని సమస్యలు ... గత బీఆర్ఎస్ హయాంలో జరిగిన అవినీతి, అక్రమాలు ... కాంగ్రెస్ పాలనలో జరుగుతున్న భూముల అన్యాక్రాంతం, దేవాలయాలపై దాడుల వంటి అంశాలను అసెంబ్లీలో చర్చించాలని.. అందుకే 30 రోజుల పాటు సమావేశాలను నిర్వహించాలని కోరాం.

## సిఎం రేవంత్‌తో సిఎస్ భేటీ



## పవర్ పాయింట్ సంప్రదాయం ఎక్కడుంది?

- గతంలో మేం అడిగితే ఇవ్వలేదే అన్న భట్టి
- సమస్యలపై చర్చకు ఎప్పుడూ సిద్ధమన్న శ్రీధర్ బాబు



హైదరాబాద్,ఆగస్ట్30( వెలుతురు): ప్రతిపక్షాలకు అసెంబ్లీలో పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చే సంప్రదాయం లేదని డిప్యూటీ–

## రెండు రోజులంటే ఎలా

- కాళేశ్వరంతో చర్చకే ప్రాధాన్యం
- వరదలపై చర్చిద్దామంటే బురదరాజకీయం
- అందుకే బిఎసి నుంచి వాకౌట్ చేశాం
- బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు



హైదరాబాద్,ఆగస్ట్30( వెలుతురు): రెండు రోజులే అసెంబ్లీ నడిపిస్తామని ప్రభుత్వం అంటోందని, ప్రజా సమస్యలపై చర్చించకుండా పారిపోతున్నారని మాజీ మంత్రి, భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శించారు. బీఏసీ నుంచి వాకౌట్ చేసిన అనంతరం ఆయన మీడియాతో




## తెలంగాణ కేబినెట్ సంచలన నిర్ణయం

### సెప్టెంబర్‌లోగా స్థానిక ఎన్నికల నిర్వహణకు అంగీకారం

### ఎమ్మెల్సీలుగా కోదండరామ్, అజారుద్దీన్‌ల పేర్లు సిఫార్సు

తెలంగాణ కేబినెట్ సంచలన నిర్ణయం తీసుకుంది. రిజర్వేషన్ల పరిమితిని ఎత్తివేయాలని నిర్ణయించింది. పంచాయతీ రాజ్ చట్టం2018 సవరణకు ఆమోదం తెలిపిన కేబినెట్.. రిజర్వేషన్ల పరిమితిపై గత ప్రభుత్వం తెచ్చిన ఆర్డినెన్స్ స్థానంలో ఈ అసెంబ్లీలో ప్రత్యేక బిల్లు ప్రవేశ పెట్టాలని నిర్ణయించింది. అసెంబ్లీ తర్వాత ప్రత్యేక జీవో తెచ్చి కులగణన ఆధారంగా తెలంగాణలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని చూస్తోంది. మొత్తానికి స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు జరుగుతాయనే దానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెర దింపింది. తాజాగా స్థానిక సంస్థల ఎన్నికలకు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. సెప్టెంబర్‌లో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని నిర్ణయం తీసుకుంది. ఈ క్రమంలో ఎన్నికల కమిషన్‌కు తెలంగాణ ప్రభుత్వం లేఖ రాసింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో శనివారం భేటీ- అయిన తెలంగాణ కేబినెట్ పలు కీలక నిర్ణయాలు చేసింది.







హైదరాబాద్, ఆగస్ట్30( వెలుతురు): స్థానిక ఎన్నికల రిజర్వేషన్లలో పరిమితి ఎత్తివేయాలని కూడా కేబినెట్ నిర్ణయించింది. గవర్నర్ కోటా ఎమ్మెల్సీలుగా అజారుద్దీన్, కోదండరాం పేర్లను గవర్నర్‌కు క్యాబినెట్ సిఫార్సు చేసింది. అసెంబ్లీ కమిటీ- హాలులో జరిగిన ఈ మంత్రివర్గ సమావేశంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అంశంతోపాటు-, ఇటీ-వలి వర్షాలు, వరదలతో నష్టపోయిన రైతులను ఆదుకోవడంపైనా చర్చించారు. పంటలు, రోడ్లు, ఇతర నష్టాలపై కేంద్ర ఆర్థికశాఖ సాయం కోరుతూ తీర్మానం చేశారు. కేబినేట్ వివరాలను మంత్రి పొంగులేటి మీడియాకు వివరించారు. మరోవైపు సెప్టెంబర్ 30లోగా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని ఇప్పటికే హైకోర్టు స్పష్టం చేసిన నేపథ్యంలో ఎన్నికల నిర్వహణకు సంబంధించి కూడా క్యేబినెట్ నిర్ణయం తీసుకుందని అన్నారు. తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలు సెప్టెంబర్‌లోగా జరపాలని కోర్టు ఆదేశించింది. మొత్తం రిజర్వేషన్ల పరిమితి 50 శాతానికి మించకూడదని గత ప్రభుత్వం 2018 ఆర్డినెన్స్ తీసుకొచ్చింది. దీనిపై ప్రస్తుత తెలంగాణ ప్రభుత్వం ఆర్డినెన్స్ చేసి గవర్నర్ కు పంపింది. ప్రస్తుతం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల బిల్లు రాష్ట్రపతి దగ్గర పెండింగ్ లో ఉందన్నారు. ముస్లిం కోటా పేరుతో బీజేపీ బిల్లును అడ్డుకుంటోంది. రాష్ట్రపతి ఆమోదం తెలపకుండా ప్రధాని మోదీ సర్కార్ అడ్డుకుంటోంది. కేంద్ర ప్రభుత్వ తీరుకు నిరసనగా 42 శాతం రిజర్వేషన్లకు ఆమోదం తెలపాలని ఢిల్లీలో నిరసన కూడా తెలిపినట్లు వెల్లడంచారు. గవర్నర్ కోటాలో

## ప్రజల కోసం ప్రాణాలు అర్పిస్తా


- నిత్యం ముళ్ల ప్రయాణం నాది
- ఎన్నో సమ్మెట దెబ్బలు తిన్న రాజకీయం
- హత్య బెదిరింపు వ్యవహారంపై శ్రీధర్ రెడ్డి వ్యాఖ్యలు



నెల్లూరు,ఆగస్ట్30( వెలుతురు): నెల్లూరు రూరల్ ఎమ్మెల్యేని చంపేస్తే డబ్బే డబ్బు అంటూ రౌడీ షీటర్ల సంభాషణకు సంబంధించిన వీడియో వైరల్‌గా మారింది.. దీనిపై సోషల్ మీడియా వేదికగా నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ఆసక్తికరమైన ట్వీట్ చేశారు. ప్రజల కోసం ప్రాణాలు అర్పించే ఉక్కు సంకల్పం నాది.. నా రాజకీయ జీవితం పూల పాన్పు కాదు.. నిత్యం ముళ్ల మీద ప్రయాణం.. ఎన్నో సమ్మెట దెబ్బలు ఓర్చుకున్న ఈ గుండె తాటాకు చప్పుళ్ళకు

## రాయలసీమను రతనాల సీమగా మారుస్తా

- ప్రతి చెరువును నీటితో నింపే ప్రయత్నం చేస్తా
- అభివృద్ధిని అడ్డుకుంటున్న వైకాపాకు అడ్డుకట్ట వేస్తాం
- పరమసముద్రం సభలో చంద్రబాబునాయుడు



కుప్పం,ఆగస్ట్30( వెలుతురు): రాయలసీమను రతనాలసీమగా చేసే బాధ్యత తనదని ముందే చెప్పానని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. ప్రతి చెరువుకు నీళ్లిచ్చే బాధ్యత నాది. పలమనేరు, కుప్పం నియోజకవర్గాల్లో 110 చెరువులకు నీళ్లిచ్చే అవకాశం ఉంది. కుప్పంలో 520 చెరువులు ఉన్నాయి. గొలుసుకట్టు- చెరువులు ఉన్నాయి. చెక్‌డ్యామ్‌ల ద్వారా నీళ్లిచ్చే అవకాశం ఉంది. కృష్ణా జలాలను 730 కిలోమీటర్లు తీసుకొచ్చిన ఘనత తెదేపాది. ముఠా రాజకీయాలు లేకుండా చేసిన పార్టీ తెదేపా. హంద్రీనీవా ఫేజ్-1, ఫేజ్-2 వల్ల 6 లక్షల

(మొదటి పేజీ తరువాయి..)

## ప్రారంభమయిన తెలంగాణ అసెంబ్లీ

అర్పించిన అనంతరం సోమవారానికి వాయిదే పడింది. అసెంబ్లీలో మరోవైపు ఇటీవల మృతి చెందిన జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మృతికి సభ సంతాపం ప్రకటించింది. గోపీనాథ్ మృతిపట్ల సీఎం రేవంత్‌రెడ్డి శాసనసభలో సంతాప తీర్మానం ప్రవేశపెట్టారు. విద్యార్థి రాజకీయాల్లో గోపీనాథ్ చురుగ్గా ఉండేవారని ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి గుర్తు చేసుకున్నారు. 1985 నుంచి 1992 వరకు తెలుగు యువత అధ్యక్షుడిగా పని చేశారని, ఎన్టీఆర్‌కు విశ్వాసపాత్రుడిగా గోపీనాథ్‌కు సత్సంబంధాలు ఉండేవన్నారు. విద్యార్థి నేతగా , ప్రజాప్రతినిధిగా, సినీ నిర్మాతగా రాణించారని చెప్పారు. గోపీనాథ్ తనకు మంచి మిత్రుడని, సన్నిహితుడని గుర్తు చేసుకున్నారు. గోపీనాథ్ తనకు చిన్ననాటి నుంచే మిత్రుడని పేర్కొన్నారు. ఆయన మృతి తనను వ్యక్తిగతంగా తీవ్రంగా కలిచివేసిందని గోపీనాథ్ కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. సంతాప తీర్మానం ప్రవేశపెట్టిన సందర్భంగా సీఎం రేవంత్ మాగంటి గోపీనాథ్ జీవన ప్రయాణాన్ని గుర్తు చేసుకున్నారు. రాజకీయంగా పార్టీలు వేరైనా.. వ్యక్తిగతంగా నాకు మంచి మిత్రుడని తెలిపారు. ఆయన విద్యార్థి దశ నుంచే రాజకీయాల్లో చురుకుగా ఉన్నారని అన్నారు. 1983లో ఎన్టీఆర్ స్థాపించిన తెలుగుదేశం పార్టీలో ఆయన తన రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించారని.. 1985 నుండి 1992 వరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి తెలుగు యువత అధ్యక్షుడిగా సేవలందించారని తెలిపారు. 1987-88 లో హైదరాబాద్ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ- డైరెక్టర్‌గా 1988-93లో జిల్లా వినియోగదారుల ఫోరం సభ్యుడిగా విశేష కృషి చేశారు. గోపీ ఎన్టీఆర్‌కు గొప్ప భక్తుడు. సినీరంగంలోనూ నిర్మాతగా రాణించారు. వరసగా మూడు సార్లు ఎమ్మెల్యేగా ఎన్ని-కై- ఘనత సాధించిన వారిలో మాగంటి గోపీనాథ్ ఒకరని అసెంబ్లీలో సీఎం రేవంత్ తెలియజేశారు. చూడటానికి ఆయన క్లాస్ గా కనిపించినా జూబ్లీహిల్స్ నియోజకవర్గానికి ఆయన మాస్ లీడర్ అని అన్నారు. గోపీనాథ్ అకాల మరణం వారి కుటుంబానికి తీరని శోకాన్ని మిగిల్చిందని.. ఆయన ఆత్మకు శాంతి కలగాలని భగవంతుణ్ని ప్రార్థిస్తున్నట్లు- పేర్కొన్నారు. మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్‌లు మాట్లాడుతూ గోపీనాథ్‌తో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. గోపీనాథ్‌తో తనకు చిరకాల మిత్రుత్వం ఉందని శ్రీధర్ బాబు అన్నారు. తరవాత కెటిఆర్, ఇతర సభ్యులుఉమాట్లాడుతూ గోపీనాథ్ మృతికి సంతాపం ప్రకటించారు. అనంతరం సభ సోమవారానికి వాయిదా పడింది.

## అసెంబ్లీలో ప్రజాసమస్యలను చర్చించే దమ్ము, ధైర్యం లేని
# పిరికిపంద కాంగ్రెస్ సర్కారు

కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్షంలో ఉన్నపుడు అప్పటి బీఆర్ఎస్ సర్కారు అసెంబ్లీ సమావేశాలను తక్కువ రోజులు నిర్వహించడాన్ని తప్పుపట్టింది. తాము అధికారంలోకి వస్తే అసెంబ్లీని ఎక్కువ రోజులు నిర్వహిస్తామని హామీ ఇచ్చింది. కానీ అన్ని హామీల మాదిరే ఈ హామీ కూడా ఎగవేతనే. కాంగ్రెస్ సర్కార్ గత బడ్జెట్ సమావేశాలను కేవలం 11 రోజులే నిర్వహించింది. గత శీతాకాల సమావేశాలు (2024 డిసెంబరులో) జరిగింది ఏడు రోజులే. అసెంబ్లీ సమావేశాలను ఇలా తక్కువ రోజుల పాటు నిర్వహించడమనేది ప్రజాస్వామ్యస్ఫూర్తికి విరుద్ధం.

రాజ్యాంగ సంస్కరణలపై వాజపేయి సర్కార్ ఏర్పాటు చేసిన జస్టిస్ ఎం.ఎన్.వెంకటాచల్లయ్య కమిషన్ అసెంబ్లీలు ఏడాదికి 90 రోజుల పాటు సమావేశమవ్వాలని సిఫారసు చేసింది. 2016లో జరిగిన ఆల్ ఇండియా ప్రిసైడింగ్ ఆఫీసర్స్ (అసెంబ్లీ స్పీకర్స్) కాన్ఫరెన్స్ అసెంబ్లీలు ఏడాదికి 60 రోజుల పాటు నడవాలని సూచించింది. కానీ తెలంగాణ అసెంబ్లీ ఏడాదికి 30 రోజులు కూడా నడవకపోవడం శోచనీయం, దురదృష్ట కరం.

బీఆర్ఎస్ ప్రభుత్వ పదేళ్ల హాయంలో అసెంబ్లీ తక్కువ రోజులే సమావేశమైంది. ఒక్క ఏడాది మాత్రమే 30రోజులకు పైగా నడిచింది. మిగిలిన సంవత్స రాలన్నీ కూడా 30 రోజుల్లోపే అసెంబ్లీ నడిచింది. కేసిఆర్ బాటలోనే రేవంత్ సర్కార్ నడుస్తూ సమావేశాలను తక్కువ రోజులు నిర్వహించడం ద్వారా శాసనసభ ఔన్నత్యాన్ని దెబ్బతీస్తోంది. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం తమ నిర్ణయాన్ని మార్చుకుని వినాయక నిమజ్జనం తర్వాత అసెంబ్లీని తిరిగి సమావేశ పరిచి ప్రజాసమస్యలను చర్చించి, పరిష్కారాలను చూపాలి.

అసెంబ్లీ సమావేశాలను పొలిటికల్ మైలేజి కోసమో, ప్రభుత్వ అజెండాను పూర్తి చేసుకునేందుకో, ఆరు నెలలకోసారి సమావేశాలు నిర్వహించాలనే రాజ్యాంగ నిబంధనల కోసమో నడపడం అనేది సరికాదు. బాధ్యతగల ప్రభుత్వాలు ఇలా వ్యవహరించవు. ప్రజాసమస్యలను చర్చించే పరిష్కరించాలనే చిత్తశుద్ధిలేని సర్కారులే ఇలా వ్యవహరిస్తాయి. కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజాసమస్యలను చర్చించే దమ్ము, ధైర్యం ఉంటే.. వినాయక నిమజ్జనం తర్వాత అసెంబ్లీని 30 రోజుల పాటు నడపాలని డిమాండ్ చేస్తున్నాం.

సభలో ప్రజాసమస్యలను చర్చిస్తే ప్రభుత్వ వైఫల్యాలు, డొల్లతనం బయట పడుతుందని సీఎం రేవంత్ రెడ్డి భయపడుతున్నారు. అందుకే సమావేశాలను మూడు రోజుల్లోనే ముగిస్తున్నారు. సమస్యలను చర్చించే దమ్ము, ధైర్యం లేని చాతకాని చవట, దద్దమ్మ సర్కారు ఇది. అసెంబ్లీని నిర్వహించలేక పారిపోతున్న పిరికిపంద ప్రభుత్వమిది. తమ సమస్యలను అసెంబ్లీలో చర్చించి పరిష్కరించకుండా దాటవేస్తున్న దగాకోరు కాంగ్రెస్ సర్కారుకు ప్రజలు వచ్చే స్థానిక ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పడం ఖాయం. ఓట్లు అడిగేందుకు వచ్చే కాంగ్రెస్ ఎమ్మెల్యేలను తమ సమస్యలను అసెంబ్లీలో ఎందుకు చర్చించలేదని గల్లా పట్టుకుని నిలదీయాలని ప్రజలను కోరుతున్నాం.

## పేదల కోసం తపించిన
# మహానేత సురవరం

అధికారంలో ఉంటాం కానీ, ప్రతిపక్షంగా ఉండలేమన్నట్టుగా వ్యవహరిస్తున్నారు. ఐదేళ్లు కూడా ప్రతిపక్షంగా వ్యవహరించేందుకు కొందరు ఇష్టపడట్లేదని పరోక్షంగా బిఆర్ఎస్‌పై విసుర్లు విసిరారు. కమ్యూనిస్టులు మాత్రం ఎన్నేళ్లు అయినా ప్రతిపక్షంలో ఉండేందుకు ఇష్టపడతారు. ప్రజల తరపున మాట్లాడటం, పోరాడటం పెద్ద బాధ్యత. ప్రస్తుత రాజకీయాల్లో ప్రజల తరపున పోరాడేందుకు నేతలు ముందుకు రావట్లేదు. సమస్యలపై పోరాడి.. ప్రజావ్యతిరేక ప్రభుత్వాలను దించడంలో కమ్యూనిస్టులు ముందున్నారని సీఎం వ్యాఖ్యానించారు. కేంద్రంలో ఏ ప్రభుత్వం దిగిపోయినా కమ్యూనిస్టులే కారణమని తన నమ్మకం తనదని సిఎం అన్నారు . రవీంద్ర భారతిలో సురవరం సుధాకర్ రెడ్డి సంస్మరణ సభకు హాజరయ్యారు రేవంత్. సురవరం చిత్రపటానికి నివాళి అర్పించారు. కమ్యూనిస్టులంటేనే ప్రతిపక్షమని అన్నారు. కమ్యూనిస్టు సిద్ధాంతం,ఆలోచన ఇంకా పెరగాలన్నారు రేవంత్. కమ్యూనిజం అంటే లైబ్రరీలో దొరికే పుస్తకం కాదని.. కమ్యూనిస్టులంటేనే ప్రజల కోసం కొట్లాడే వాళ్లని అన్నారు. కమ్యూనిస్టులంటే ప్రజలకు ఓ భరోసా,నమ్మకం ఉందన్నారు. సురవరం ఉంటే ఓట్ చోరీపై మరింతగా పోరాడే వారరన్నారు. మహారాష్ట్రలో నాలుగు నెలల్లో కొత్తగా కోటి మంది ఓటర్లు పుట్టుకొచ్చారని ఆరోపించారు సీఎం రేవంత్. బీహార్ లో 65 లక్షల కొత్త ఓట్లు- వచ్చాయని చెప్పారు. ఓట్ల తొలగింపుతో ఈ సమస్యకు పరిష్కారం దొరకదన్నారు. సురవరం చివరి శ్వాస వరకు సీపీఐతోనే ఉన్నారని.. 65 సంవత్సరాల పాటు- ఎర్రజెండా నీడనే ఉన్నారని కొనియాడారు రేవంత్. సురవరం సామాజిక చైతన్యం ఉన్నవారన్నారు. సురవరం సుధాకర్ రెడ్డి సూచనతోనే తెలుగు యూనివర్శిటీకి సురవరం ప్రతాప్ రెడ్డి పేరు పెట్టామన్నారు. సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అధ్యక్షతన జరిగిన సభలో సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి.రాజా, నారాయణ, మంత్రి జూపల్లి కృష్ణారావు, సీపీఎం నేత బీవీ రాఘవులు, తమ్మినేని వీరభద్రం, గుమ్మడి నర్సయ్య, ప్రొ.హరగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## సిఎం రేవంత్‌తో సిఎస్ భేటీ

**హైదరాబాద్,ఆగస్ట్30( వెలుతురు):**
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు శాసనసభ చాంబర్‌లో మర్యాద పూర్వకంగా కలిశారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా రామకృష్ణా రావు సర్వీసును 7 నెలలు పొడిగిస్తూ ఇటీవల ఉత్తర్వులు జారీ అయిన నేపథ్యంలో ముఖ్యమంత్రి ని కలిశారు. తన సర్వీసును పొడగించినందుకు ఆయన సిఎంను కలిసి కృతజ్ఞతలు తెలిపారు.

# తెలంగాణ కేబినెట్ సంచలన నిర్ణయం

ఎమ్మెల్సీ లుగా కోదండరాం, అజారుద్దీన్ పేర్లను సిఫారసు చేస్తూ తెలంగాణ కేబినెట్ ఆమోదం తెలిపింది. సుప్రీంకోర్టు తీర్పుతో కేబినెట్ మరోసారి గవర్నర్ కోటా ఎమ్మెల్సీల పేర్లను సిఫారసు చేసింది. అయితే కోదండరాం పేరుతో పాటు- ఈ సారి అమీర్ అలీ ఖాన్ స్థానంలో అజారుద్దీన్ కు స్థానం కల్పించాలని నిర్ణయించారు. ఎమ్మెల్సీలుగా కోదండరాం, ఆమిర్ అలీఖాన్ నియామకాన్ని సవాల్ చేస్తూ బీఆర్ఎస్ నేతలు దాసోజు శ్రవణ్, కుర్ర సత్యనారాయణ 2024 ఆగస్టులో సుప్రీంకోర్టులో సివిల్ అప్లికేషన్ దాఖలు చేసిన సంగతి తెలిసిందే. ఈ పిటిషన్ ను విచారించిన సుప్రీం కోర్టు.. గవర్నర్ కోటా ఎమ్మెల్సీల నియామకంలో ప్రొఫెసర్ కోదండరాం, ఆమిర్ అలీ ఖాన్ కేసు విషయంలో 2025 ఆగస్టు 13 న స్టే విధించింది. 2024 ఆగస్టు 14న తాము ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వుల తర్వాత జరిగిన పరిణామాలు ఆ ఉత్తర్వులకు వ్యతిరేకంగా ఉంటే ఎమ్మెల్సీల నియామకాన్ని రద్దు చేస్తామని వ్యాఖ్యానించింది. అయితే.. ఏదైనా తుది ఉత్తర్వులకు లోబడే ఉంటుందని స్పష్టం చేస్తూ.. తదుపరి విచారణను 2025 సెప్టెంబర్ 17కు వాయిదా వేసింది.

ఈ క్రమంలో మరోసారి గవర్నర్ కోటా ఎమ్మెల్సీ పేర్లను సిఫారసు చేసింది తెలంగాణ కేబినెట్.. ఎమ్మెల్సీలుగా కోదండరాం, అజారుద్దీన్ పేర్లను ఖరారు చేసింది. అయితే ఈ సారి అమీర్ అలీ ఖాన్ ప్లేసులో అజారుద్దీన్ కు అవకాశం కల్పించింది. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల నేపథ్యంలో అజారుద్దీన్ కు ఎమ్మెల్సీ ఇవ్వడం చర్చనీయాంశంగా మారింది. దీంతో జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ తరపున కొత్త అభ్యర్థికి అవకాశం రానుంది. ఇకపోతే బీసీ రిజర్వేషన్లపై కేబినెట్‌లో కీలక చర్చ జరిగిందని, అసెంబ్లీలో రిజర్వేషన్ బిల్లులను ఆమోదిస్తాం అని పొంగులేటి అన్నారు. భారీ వర్షాలతో కామారెడ్డి, మెదక్ జిల్లాల్లో భారీ నష్టం వాటిల్లింది. పంట, ఆస్తి, రహదారుల నష్టం అధికంగా జరిగింది. వరద నష్టాన్ని అంచనా వేయాలని అధికారులకు చెప్పాం. వర్షాల వల్ల జరిగిన నష్టం అంచనాల పై సెప్టెంబర్ 4న ఉన్నతాధికారుల సమావేశం నిర్వహిస్తాం అన్నారు. గోలల పాలసీ విధి విధానాలపై చర్చించాం. 2022 - 23 లో రబీ ధాన్యం సేకరణకు టెండర్లు పిలిచారు. మిల్లర్లకు ఇచ్చిన 7లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం రికవరీ కాలేదు.. వారి పై పీడీ యాక్ట్ పెట్టడాని-కై-నా ప్రభుత్వం వెనకాడదు. మత్స్య సహకార సంఘాలకు పర్సనల్ ఇంచార్జీలను నియమించాలని కేబినెట్ నిర్ణయం తీసుకుంది. నేషనల్ హైడ్రాలజీ ప్రాజెక్ట్ కు కేబినెట్ ఆమోదం తెలిపిందని అన్నారు.

# పవర్ పాయింట్ సంప్రదాయం ఎక్కడుంది?

సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. భారత రాష్ట్ర సమితి హయాంలో తాము పీపీటీకి అవకాశం ఇవ్వాలని లేఖ ఇచ్చినట్లు గుర్తుచేశారు. అప్పుడు తమకు ఎందుకు అవకాశం ఇవ్వలేదని ప్రశ్నించారు. అప్పుడు లేని సంప్రదాయం ఇప్పుడు ఎలా ఉంటుందన్నారు. ప్రభుత్వం రూ.6,500 కోట్ల వడ్డీ కట్టట్లేదనే భారత రాష్ట్ర సమితి వాదన సరికాదని పేర్కొన్నారు. మరి వడ్డీలు ఆ పార్టీ నేతలు కడుతున్నారా అని ప్రశ్నించారు. ప్రజలను ఎంతోకాలం తప్పుదోవ పట్టించలేరని అన్నారు. మరోవైపు శాసనసభలో కాళేశ్వరంపై పీపీటీకి అవకాశం ఇవ్వాలని భారత రాష్ట్ర సమితి నేతలు డిమాండ్ చేస్తున్నారు. తాము పూర్తి ప్రజాస్వామికంగా వ్యవహరిస్తామని మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. అసెంబ్లీ సమావేశాల్లో చర్చకు అందరికీ పూర్తిస్థాయిలో అవకాశం ఇస్తామన్నారు. తప్పులు చేసినవారికి పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఎందుకు అని భారత రాష్ట్ర సమితి నేతలను ప్రశ్నించారు. తెలంగాణలోనే కాదు.. దేశం మొత్తం యూరియా కొరత ఉందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. యూరియా కోసం సీఎం రేవంత్‌రెడ్డి కేంద్రానికి లేఖ రాశారని చెప్పారు. కేంద్ర మంత్రులతో మాట్లాడి ఒత్తిడి తెచ్చారన్నారు. తమ ఒత్తిడితోనే యూరియా కొంత సాధించినట్లు- వివరించారు. తెలంగాణ అభివృద్ధే లక్ష్యమని కాంగ్రెస్ ఎమ్మెల్సీ విజయశాంతి అన్నారు. ఆమె పార్టీ నేతలతో కలిసి గన్ పార్క్ వద్ద నివాళి అర్పించి మాట్లాడారు. పదేళ్ల పాలనలో కేసీఆర్ రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశారని విమర్శించారు. తమ ప్రభుత్వం ఒక్కొక్క సమస్యను పరిష్కరిస్తోందని వివరించారు. వరదలతో నష్టపోయిన వాళ్లను ఆదుకోవాల్సిన అవసరం ఉంది. ఇందుకోసం అన్ని పార్టీలు ముందుకు రావాలి. కేసీఆర్ ఎందుకు అసెంబ్లీకి రావడం లేదు. ఫామ్ హౌస్‌లో ఉండటంలో అర్థం ఏమిటి? అసెంబ్లీకి రాను.. ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని కేసీఆర్‌ను చెప్పమనండని విజయశాంతి అన్నారు.

## రెండు రోజులంటే ఎలా

మాట్లాడారు. వరదల గురించి చర్చిద్దామంటే బురద రాజకీయాలు చేస్తున్నారు. అసెంబ్లీ సమావేశాలు 15 రోజుల పాటు- నిర్వహించాలని బీఏసీలో కోరాం. వరద నష్టాలు, ఎరువుల కొరత, గురుకులాల్లో వందకుపైగా మరణాలు, విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ గురించి అసెంబ్లీలో చర్చించాలని కోరాం అని హరీశ్‌రావు తెలిపారు. వరదల మీద మాట్లాడుదామని అంటే.. వరదలు ప్రాధాన్యత కాదు బురద రాజకీయాలు మాట్లాడుకుందామని కాంగ్రెస్ ప్రభుత్వం అంటున్నదని హరీశ్‌రావు పేర్కొన్నారు. రెండే రోజులు అసెంబ్లీ జరిపి ఈ కాంగ్రెస్ ప్రభుత్వం పారిపోవాలని చూస్తుందని ఆయన ధ్వజమెత్తారు. వరదలు, ఎరువుల మీద చర్చించాలని బీఏసీ సమావేశంలో మేం కోరాం. కానీ ఆ రెండింటి మీద చర్చించరట. అందుకే బీఏసీ నుంచి వాకౌట్ చేశాం. పదేండ్ల బీఆర్ఎస్ హయాంలో లేని సమస్య ఇప్పుడు ఎందుకు వచ్చింది. వరదలు, యూరియా కొరతపై మాట్లాడాలని బీఆర్ఎస్ ప్రతిపాదించింది. ఈ రెండు అంశాలపై మాట్లాడాలని మేం కోరాం. వీటితో పాటు- గ్రామాల్లో పారిశుద్ధ్య నిర్వహణ సరిగా లేక వైరల్ జ్వరాలతో బాధపడుతున్నారు. అంటు- రోగాల మీద, గురుకులాల్లో కనీస సౌకర్యాలపై, ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై, ఫోర్త్ సీటీ పేరు మీద జరుగుతున్న అక్రమాలు.. సీఎం కుటు-ంబ సభ్యుల పాత్రపై, ధాన్యం కుంభకోణంపై.. బాధ్యులపై, ప్రభుత్వ ఉద్యోగుల టీ-ఏ, డీఏలు, పీఆర్సీపై, గోదావరి బనకచర్ల ప్రాజెక్టు వల్ల తెలంగాణకు జరుగుతున్న అన్యాయంపై, హైడ్రా కూల్చివేతలు పేదలు పడుతున్న భాదలు, ప్రభుత్వ ఆస్పత్రుల్లో కనీస సౌకర్యాలపై చర్చించాలని కోరాం. వీటికి ప్రభుత్వం అంగీకరించలేదు. దురదృష్టం ఏంటంటే రెండే రోజులు అసెంబ్లీ జరుపుతామని అంటున్నారు. అంటే ఇవాళ రేపు, ప్రజా సమస్యల మీద చర్చించకుండా సభను వాయిదా వేసుకొని పారిపోతున్నారు అని హరీశ్‌రావు ధ్వజమెత్తారు. ప్రభుత్వ ధోరణి చూస్తే కాళేశ్వరం కమిషన్ రిపోర్టు పెట్టి బురద రాజకీయాలకు పాల్పడే ఆలోచనలో కనబడుతున్నారు. దాని మీద చర్చకు సిద్ధం.. పీపీటీకి అవకాశం ఇవ్వండి.. ఒక్క రోజు కాదు నాలుగు రోజులు మాట్లాడుకుందాం అని చెప్పాం. కానీ కష్టాల్లో ఉన్న రైతులు, వరద బాధితులపై మాట్లాడాలంటే ముందుకు రావడం లేదని కాంగ్రెస్ ప్రభుత్వంపై హరీశ్‌రావు విమర్శలు చేశారు. రేపు ఒక్క రోజే బీసీ బిల్లు, కాళేశ్వరం రిపోర్టుపై చర్చించి.. తర్వాత అసెంబ్లీ వాయిదా వేసుకుని పోతారట. ప్రజా సమస్యలు, రైతు సమస్యలపై ప్రభుత్వానికి చీమకుట్టినట్టు- కూడా లేదు. ఎరువుల మీద చర్చించడానికి, వరద బాధితులను ఆదుకునేందుకు ముందుకు రావడం లేదు. ప్రజాపాలన అంటే ప్రతిపక్షాల గొంతు నొక్కడమేనా..? ఎజెండా నిర్ణయించకపోవడమేనా..? ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారు. అర్థంపర్థం లేకుండా బీఏసీ సమావేశం జరిగింది. కేవలం బురద రాజకీయాలే తమకు ప్రాధాన్యత అన్న ధోరణిలో ప్రభుత్వం ఉందని హరీశ్‌రావు మండిపడ్డారు.

## ప్రజల కోసం ప్రాణాలు అర్పిస్తా

బెదరదు.. ప్రజా సేవలో వెనక్కు తగ్గదు.. అంటూ వ్యాఖ్య చేశారు.. ఇక, ఈ వ్యవహారంపై మీడియాతో మాట్లాడిన ఆయన సంచలన వ్యాఖ్యలు చేశారు.. ప్రశాంతమైన నెల్లూరులో కొంతమంది రౌడీ షీటర్లు అరాచకాలు చేస్తున్నారు అని దుయ్యబట్టారు.. జులై 1న రౌడీ షీటర్లు కూర్చుని నన్ను చంపాలని మాట్లాడుకున్నారు.. మూడు రోజుల ముందు పోలీసులకు వస్తే.. ఎందుకు నాకు సమాచారం ఇవ్వలేదు..? అని నిలదీశారు.. అసలు, నన్ను చంపితే డబ్బు ఎవరు ఇస్తారనేది పోలీసుల విచారణలో తెలియాలన్నారు.. రాజ్యాధికారం కోసం సొంత ఇంట్లో కుటుంబ సభ్యులను చంపే సంప్రదాయం మా ఇంట్లో లేదని వ్యాఖ్యానించారు. రౌడీ షీటర్లు నా తమ్ముడు గిరిధర్ రెడ్డి అనుచరులు అని ఓ మీడియా రాసిందని మండిపడ్డారు.. విద్యార్ది దశలోనే ఎన్నో పోరాటాలు చేశాను. రౌడీలకు, గుండాలకు భయపడనన్న ఆయన.. వైఎస్ జగన్ ని ధిక్కరించి వీధుల్లోకి వచ్చి పోరాటం చేశాను.. 16 నెలలు అధికారాన్ని వదులుకుని టీ-డీపీలో చేరాను. వైస్సార్సీపీకి సవాల్ విసిరుతున్నా.. ఎన్ని దుష్ప్రచారాలు చేసినా.. వెనకడుగు వేసిదేలన్నారు.. అసలు, నన్ను చంపితే కోట్లు- రూపాయల డబ్బులు ఇస్తామని ఎవరు చెప్పారో పోలీసులు తేల్చాలని డిమాండ్ చేశారు. ఇలాంటి బెదిరింపులకు భయపడను.. నన్ను హత్య చేస్తామని మాట్లాడిన గుండాలకు మా ఇంట్లో చిన్న పిల్లలు కూడా భయపడరు.. నా చివరి శ్వాస, ఓపిక, ఊపిరి ఉన్నంత వరకు ప్రజా జీవితంలోనే ఉంటాను అని ప్రకటించారు కోటంరెడ్డి..వైసీపీతో నాకు తీవ్రంగా విబేధాలు ఉన్నాయి.. వాళ్ల సోషల్ మీడియా నా మీద విషం చిమ్ముతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం వచ్చి 14 నెలలు అవుతుంటే.. ఒక్కరికి కూడా నేను నష్టం కల్గించలేదన్న ఆయన.. అసలు, వైస్సార్సీపీ నేతలు నన్ను ఎందుకు గెలుకుతున్నారు..? అని ఫైర్ అయ్యారు.. గత ప్రభుత్వంలో సజ్జల రామకృష్ణారెడ్డి నా గన్‌మెన్‌లను తొలగించారని గుర్తుచేశారు. పోలీసులు ఎక్కడా వైఫల్యం చెందలేదు.. రౌడీయిజంపై ఉక్కుపాదం మోపుతున్నారని పేర్కొన్నారు.. పోలీసులు కఠినంగా వ్యవహరించడం వల్లే నిందితులు జైల్లులో ఉన్నారని తెలిపారు.. ఇక, వీడియోలో మాట్లాడిన ఒకరిద్దరు వ్యక్తులు నాకు తెలుసని పేర్కొన్నారు.. నా హత్యకు ఇచ్చిన సుపారీ ఎంత అనేది పోలీసులే తేల్చాలన్నారు.

# రాయలసీమను రతనాల సీమగా మారుస్తా

ఎకరాలకు సాగునీరు వస్తుంది. 33 లక్షల మందికి తాగునీరు అందుబాటు-లో ఉంటు-ంది. పరిశ్రమలకు కూడా నీళ్లొస్తాయి. ఇప్పుడు కుప్పానికి నీళ్లొచ్చాయి. రాబోయే ఏడాదికి హంద్రీనీవా ద్వారా చిత్తూరుకు కూడా నీళ్లిచ్చే బాధ్యత నాది. రాష్ట్రంలో ప్రతి ఎకరాకు నీళ్లివ్వగలిగితే నా జన్మ సార్థకమవుతుందన్నారు. 2014-2019 మధ్య కాలంలో రాయలసీమ ప్రాజెక్టు కోసం రూ.12,500 కోట్లు- ఖర్చు పెట్టినట్లు చెప్పారు. కానీ, వైకాపా పాలనలో కేవలం రూ.2 వేల కోట్లు- ఖర్చుపెట్టారని విమర్శించారు. కుప్పం నియోజకవర్గంలో పర్యటించిన ఆయన.. పరమసముద్రం వద్ద కృష్ణమ్మకు జలహారతి ఇచ్చారు. అనంతరం ఏర్పాటు-చేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. గేట్లతో సెట్టింగ్‌లు వేసి నీళ్లు కూడా బయటి నుంచి తీసుకొచ్చి నాటకాలాడిన ఘటనలు చూశాం. విమానం ఎక్కేలోపే నీళ్లన్నీ ఇంకిపోయిన పరిస్థితులు చూశాం. అసత్యాలు చెప్పడంలో వైకాపా దిట్ట. అసాధ్యాలను సుసాధ్యం చేయడం ఎన్డీయే లక్ష్యం అన్నారు. నీళ్లు వచ్చేసరికి వైకాపా నేతలు జీర్ణించుకోలేక పోతున్నారు. ప్రతి చెరువుకు నీళ్లిచ్చే బాధ్యత నాది. మల్యాలలో ప్రారంభించి కుప్పం పరమసముద్రానికి నీళ్లు తీసుకొచ్చాం.

27 లిఫ్ట్ ఇరిగేషన్లు పెట్టి ఎక్కడికక్కడ నీళ్లు తరలిస్తున్నాం. కుప్పానికి రెండేళ్ల కంటే ముందే కృష్ణా పుష్కరాలు వచ్చాయి. గతంలో రాయలసీమలో కరవు వస్తే.. పశువుల కోసం రైలులో నీళ్లు తెప్పించి కాపాడుకున్నాం. నేను ఏ పని చేయాలన్నా వెంకన్నపై భారం వేసి బుల్లెట్‌లా దూసుకెళ్తా. పవిత్రమైన సంకల్పం ఉంటే ఏ పనైనా జయప్రదమవుతుందన్నారు. పోలవరం-బనకచర్ల పూర్తయి వంశధార నుంచి పెన్నానది వరకు అనుసంధానం చేయగలిగితే కరవనేదే ఉండదన్నారు. నదుల అనుసంధానం ఉపయోగాన్ని తెలంగాణ నేతలు తెలుసుకోవాలి. నీళ్లు సద్వినియోగం చేసుకోవాలని వారికి సూచిస్తున్నా. నీళ్లు లేనప్పుడే వాటి విలువ తెలుస్తుంది. జలాశయాల్లో నీటి నిల్వ ఎంత ముఖ్యమో, భూమినే జలాశయంగా తయారు చేసుకోవడం అంతకంటే ముఖ్యం. ఒక యజ్ఞం ద్వారా అభివృద్ధి కోసం ముందుకెళ్తున్నాం. దానిని భగ్నం చేసేందుకు వైకాపా అన్ని విధాలా ప్రయత్నిస్తోంది. మీకు చేతనైతే అభివృద్ధి, సంక్షేమంలో పోటీపడండని పిలుపునిస్తున్నట్లు చంద్రబాబు చెప్పారు. వైకాపా ఒక విషవృక్షంగా తయారైంది. మనం ఏ మంచి పని చేస్తున్నా అడ్డుకునేందుకు ప్రయత్నిస్తున్నారని చంద్రబాబు మండిపడ్డారు. కార్యక్రమంలో మంత్రి నిమ్మల రామానాయుడు తదితరులు పాల్గొన్నారు.

## రామాయణపై ఆసక్తికర విషయాలు

**- జటాయువు ప్రవేశంలో మొదటి భాగం ముగింపు**

**ముంబై,ఆగస్ట్30( వెలుతురు):**
రెండు భాగాలుగా, 4వేల కోట్ల భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్న రామయణపై ఆసక్తికర వార్తలు వస్తున్నాయి. రెండు భాగాలుగా రానున్న ఈ చిత్రాన్ని సుమారు రూ.4000 కోట్లతో రూపొందించనున్నారు. ప్రపంచమంతా ఈ ఇతిహాసాన్ని చూడాలన్న లక్ష్యంతోనే భారీ స్థాయిలో రూపొందిస్తున్నాం. హాలీవుడ్ చిత్రాలకు అయ్యే ఖర్చు కంటే ఇది తక్కువే అని నేను భావిస్తున్నాను. తరాలు మారినా, యుగాలు మారినా రామాయణం ఎప్పటికీ గొప్ప ఇతిహాసమే అని నిర్మాత నమిత్ మల్హోత్ర చెబుతున్నారు. ఇకపోతే ఏదైనా సినిమాను, కథను రెండు భాగాలు చెప్పాల్సి వచ్చినప్పుడు మొదటి భాగం ఎక్కడ ముగిస్తారన్నది చాలా ముఖ్యం 'బాహుబలిని కట్టప్ప ఎందుకు చంపాడు' అన్న ప్రశ్న




'బాహుబలి' విజయంలో కీలక పాత్ర పోషించింది. ఇప్పుడు అందరికీ తెలిసిన ఇతిహాస గాథను బాలీవుడ్‌లో 'రామాయణ'గా తీర్చిదిద్దుతున్న సంగతి తెలిసిందే. రెండు భాగాలుగా రానున్న ఈ మూవీ ఫస్ట్ పార్ట్ వచ్చే ఏడాది దీపావళి కానుకగా విడుదల కానుంది. మరి ఈ భాగం ఏ సన్నివేశంతో ముగిస్తారన్న ఆసక్తి అందరిలోనూ నెలకొంది. దానిపైనే చిత్ర బృందం స్పష్టత ఇచ్చింది. రాముడికి సీత జాడ గురించి 'జటాయువు' ఇచ్చే సందేశంతో ఫస్ట్ పార్ట్‌ను ముగిస్తారట. 'రామాయణ మొదటి భాగం జటాయువు మరణంతో ముగుస్తుంది. జటాయువుకు అమితాబ్ బచ్చన్ వాయిస్ ఓవర్ ఇస్తారు. ఈ సన్నివేశంతో సీతాదేవిని ఎవరు అపహరించారో రాముడికి తెలుస్తుంది. అసలు యుద్ధం పార్ట్-2లో ఉంటుందని చిత్ర బృందం తెలిపింది. ఈ చిత్రంలో రావణాసురుడి పాత్రను కన్నడస్టార్ యశ్ పోషిస్తున్న సంగతి తెలిసిందే. రావణుడి క్రూరత్వం, దయ, కనికరంలేని రాక్షస రాజుగా ఈ పాత్రను పూర్తిగా ఆవిష్కరిస్తారట. అందుకోసం ప్రత్యేకంగా కొన్ని సన్నివేశాలను డిజైన్ చేసున్నారు. అసలు రావణబ్రహ్మ నేపథ్యాన్ని ఒళ్లుగగురుపొడిచేలా తెరపై ఆవిష్కరించనున్నారు. ఈ విషయాన్ని రామాయణ టీ-మ్ స్వయంగా పంచుకుంది. దాదాపు రూ.4 వేల కోట్లతో తెరకెక్కుతున్న 'రామాయణ'కు నితీశ్ తివారి దర్శకత్వం వహిస్తున్న సంగతి తెలిసిందే. రాముడి పాత్రలో రణ్‌బీర్ కపూర్ (శశిస ఔశుస), సీతగా సాయి పల్లవి నటిస్తున్నారు. తొలిభాగం 2026 దీపావళికి, రెండోభాగం 2027 దీపావళికి రానున్నాయి.

# ప్రజా సమస్యల కోసం నిరంతర పోరాటం

**- విద్యార్థులతో కలిసి ఎన్నో ఉద్యమాలు**

**- సురవరం కు నివాళి అర్పించిన నేతలు**



**హైదరాబాద్,ఆగస్ట్30( వెలుతురు):**

కార్మికుల సమస్యల పరిష్కారం కోసం సురవరం సుధాకర్‌రెడ్డి పనిచేశారని విశ్రాంత సీజేఐ జస్టిస్ ఎన్వీ రమణ అన్నారు. వారి ఇబ్బందులపై పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ- సభ్యుడిగా నివేదికలు ఇచ్చారని గుర్తుచేశారు. జిల్లా, రాష్ట్ర స్థాయిలో విద్యార్థులతో కలిసి ఉద్యమాలు చేపట్టారని తెలిపారు. తనకు కూడా వామపక్ష భావజాలం పట్ల అభిమానం ఉందని పేర్కొన్నారు. సురవరం ఆదర్శప్రాయమైన జీవితాన్ని గడిపారని కొనియాడారు. రవీంద్రభారతిలో దివంగత సీపీఐ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ ఎంపీ సురవరం సుధాకర్‌రెడ్డి సంస్మరణ సభ నిర్వహించారు. సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అధ్యక్షతన ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు- చేశారు. సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి.రాజా, సీపీఎం పొలిట్‌బ్యూరో సభ్యుడు బీవీ రాఘవులు, తమ్మినేని వీరభద్రం, సీపీఐ ఏపీ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ, ప్రొఫెసర్ హరగోపాల్, గుమ్మడి నర్సయ్య పాల్గొన్నారు. దశాబ్దానికిపైగా సురవరం, తాను కలిసి కమ్యూనిస్టు ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లినట్లు- బీవీ రాఘవులు తెలిపారు. అనేక పోరాటాలు, ఉద్యమాల్లో కలిసి పని చేసినట్లు- వివరించారు. సురవరం గొప్ప ప్రజాస్వామిక వాది అని కొనియాడారు. ఆయన లేని లోటు- పూడ్చలేనిదని పేర్కొన్నారు. సురవరం సుధాకర్ రెడ్డి ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు కమ్యూనిస్టులు ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. తాను ఎన్‌ఎస్‌యూఐ నాయకుడిగా ఉన్నప్పుడు తొలిసారి సురవరం సుధాకర్‌రెడ్డిని కలిసినట్లు- టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్ తెలిపారు. ఇటీవల సీపీఐ రాష్ట్ర కార్యాలయం ప్రారంభోత్సవంలో మళ్లీ కలిసినట్లు- చెప్పారు. కమ్యూనిజం ఎప్పుడూ సజీవంగా ఉంటుందన్నారు. సురవరం నిబద్ధతతో రాజకీయాలు నడిపారన్నారు. ఆయన జీవితం ఎంతో మందికి ఆదర్శమని పేర్కొన్నారు.

# యూరియా కొరతపై బిఆర్ఎస్ డ్రామాలు

**- వీరి రాజకీయాలను ప్రజలు గమనిస్తున్నారు**

**- మండిపడ్డ వ్యవసాయ మంత్రి తుమ్మల**



**హైదరాబాద్,ఆగస్ట్30( వెలుతురు):**

రాష్ట్రంలో యూరియా కొరత ఉందంటూ ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ చేసిన ఆందోళనపై రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు ఫైర్ అయ్యారు. యూరియా కొరతకు కేంద్ర ప్రభుత్వం కారణమని మీకు తెలియదా అంటూ ప్రశ్నించారు. కేంద్రం వల్ల యూరియా కొరత ఉంటే మాపై విమర్శలు చేస్తారా అని బీఆర్ఎస్ నేతలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇదంతా కావాలని చేస్తున్న డ్రామాగా ఆయన అభివర్ణించారు. రేవంత్ సర్కార్‌ను బద్నాం చేసేందుకే బీఆర్ఎస్ దిగజారుడు రాజకీయం చేస్తోందని విమర్శించారు. యూరియా స్లపైలో నిర్లక్ష్యంపై కేంద్ర ప్రభుత్వాన్ని బీఆర్ఎస్ ఎందుకు ప్రశ్నించడం లేదన్నారు. యూరియాపై బీఆర్ఎస్ నేతలది కపట నాటకమని.. బీఆర్ఎస్ నాటకాలను రైతులు నమ్మరని అన్నారు. అనవసరంగా రైతులను రెచ్చగొడుతున్నారని విమర్శించారు. రాష్ట్రంలో యూరియా సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ శనివారంబీఆర్ఎస్ నేతలు ఆందోళనకు దిగారు. ముందుగా వ్యవసాయ శాఖ కమిషనర్ కార్యాలయం ముందు ఆందోళనకు దిగిన బీఆర్ఎస్ నేతలు.. యూరియా సమస్యను పరిష్కరించాలని వ్యవసాయ శాఖ కమిషనర్‌కు వినతిపత్రం ఇచ్చారు. అనంతరం తెలంగాణ సచివాలయం ముందు బైఠాయించి ఆందోళన చేశారు. ఈ ధర్నాలో హరీష్ రావు, కేటీ-ఆర్, తదితరులు పాల్గొన్నారు. బీఆర్ఎస్ నేతలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. బీఆర్ఎస్ ఆందోళనతో సచివాలయం దగ్గర కాసేపు ఉద్రిక్తత నెలకొంది. దీనిపై మంత్రి తుమ్మల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బిజెపికి అనుకూలంగా బిఆర్ఎస్ కావాలనే ఆందోళన చేస్తోందన్నారు. ఎరువులు సరఫరా చేయని కేంద్రాన్ని నిలదీయకుండా గతంలో తాము అంతా గొప్పలు చేశామని చెప్పుకోవడం సిగ్గుచేటని అన్నారు.

# గుత్తా అధ్యక్షతన మండలి బిఏసి సమావేశం

**- చర్చించాల్సిన అంశాలపై ఎజెండా ఖరారు**

**హైదరాబాద్,ఆగస్ట్30( వెలుతురు):**

తెలంగాణ శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అధ్యక్షతన, ఆయన ఛాంబర్ లో బిజినెస్ అడ్వైసరి కమిటీ, సమావేశం జరిగింది. ఈ సమావేశానికి డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క, శాసన సభ వ్యవహారాల మంత్రి శ్రీధర్ బాబు , డిప్యూటీ- చైర్మన్ బండ ప్రకాష్ , శాసన మండలి ప్రతిపక్షనేత మధుసూధనాచారి, చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి , ఎమ్మెల్సీలు మహేష్ కుమార్ గౌడ్, నెల్లికంటి సత్యం , తెలంగాణ లేజిస్లేచర్ సెక్రెటరీ డా. నరసింహా చార్యులు తదితరులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో మండలిలో చర్చించాల్సిన ఎజెండాను ఖరారు చేశారు. మండలికి సంబంధించి ప్రత్యేకంగా బిఏసి సమావేశం నిర్ణయం తీసుకోవడం విశేషం.

## బాలయ్య వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లో చోటు

# మీ సేవలకు దక్కిన గుర్తింపు

**- తెలుగు వాళ్లందరికీ గర్వకారణం**

**- అర్ధ శతాబ్దానికి పైగా హీరోగానే కొనసాగుతుండటం గొప్ప విషయం**

**- బసవతారకం తో క్యాన్సర్ రోగులకు అందిస్తున్న సేవలు మరువలేనివి**

**- వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ సన్మాన కార్యక్రమంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ వ్యాఖ్యలు**




**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 30:**

గ్లామర్ ప్రపంచంలో అర్ధశతాబ్దానికిపైగా హీరోగా కొనసాగడం అరుదైన విషయమని, ఆ ఘనత హీరో బాలక్రిష్ణకు దక్కిందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్




వ్యాఖ్యానించారు. వయసు మీద పడినా వన్నె తగ్గలేదని నిరూపిస్తూ హీరో బాలయ్య చేస్తున్న ప్రయాణం "అన్ స్టాపబుల్"అని వ్యాఖ్యానించారు. సినిమాల్లోనూ కాకుండ నిజజీవితంలోనూ బాలక్రిష్ణ అందిస్తున్న సేవలు మరువలేనివని అన్నారు. బసవ తారకం ఆసుపత్రిని స్థాపించిన ప్రాణాంతక వ్యాధితో బాధపడుతున్న వేలాది మంది క్యాన్సర్ రోగులకు కాపాడుతున్నారని చెప్పారు. ప్రత్యక్ష రాజకీయాల్లోకి ఆలస్యంగా ఎంట్రీ ఇచ్చినా ఎమ్మెల్యేగా అన్ స్టాపబుల్ జర్నీని కొనసాగిస్తున్నారని తెలిపారు. బాలక్రిష్ణ హీరోగా 50 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా శనివారం రోజున సాయంత్రం హైదరాబాద్ హైటెక్ సిటీలోని హోటల్ ట్రైడెంట్ లో జరిగిన "వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్, యూకే" నిర్వాహకులు ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి కేంద్ర మంత్రి బండి సంజయ్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఏమన్నారంటే... వయస్సేమో 65 ఏళ్లు. మనిషిని చూస్తే పాతికేళ్ల ఏళ్ల ప్రాయం. ముఖంలో గాంభీర్యం. మాటల్లో భోళాతనం. అభిమానులకు ఆయనంటే తరగని అభిమానం క్యాన్సర్ రోగుల పాలిట దైవం. ఓటమి ఎరగని రాజకీయ విజయం కూడా మన బాలక్రిష్ణ సొంతం. అందరం ముద్దుగా పిలుచుకునే బాలయ్య 50 ఏళ్లపాటు అప్రతిహతంగా సినీ జర్నీని పురస్కరించుకుని "వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లండన్" బుక్ లో చోటు దక్కడం తెలుగు వాళ్లందరికీ గర్వకారణం. భారతీయ చలన చిత్ర పరిశ్రమలో ఈ పురస్కారానికి ఎంపికైన తొలి నటుడిగా బాలయ్య కావడం గొప్ప విషయం. తండ్రి డాక్టర్ కావాలనుకుంటే నందమూరి నట వారసత్వాన్ని ఒంటబట్టించుకుని యాక్టరైండు. ఆ తండ్రిచాటు బిడ్డ, వారసత్వం ఎన్నాళ్లుంటుందిలే అనుకుంటే తాతమ్మ కల నుండి మంగమ్మగారి మనవడు దాకా, సమరసింహారెడ్డి నుండి అఖండ దాకా తన నటనతో ప్రేక్షకుల మనుసును దోచేసిన హీరో బాలక్రిష్ణ. తన నట, నిజ జీవితంలో అనేక సంక్షోభాలు ఎదురైనా వాటిని సవాళ్లుగా తీసుకుని అధిగమించారు. అందరికీ అనితర సాధ్యంకాని రీతిలో ఏకంగా అర్ధ శతాబ్దానికి పైగా హీరోగానే కొనసాగుతూ సినిమాల్లో నటించడం అరుదైన విషయం. తొలి సినిమా 'తాతమ్మ కల' షూటింగ్ సందర్భంగా అలనాటి హీరోయిన్ భానుమతి రామక్రిష్ణ "ఈ అబ్బాయి చక్కగా నటించాడు. తండ్రి పేరు నిలబెడతాడు"అని ఏ ముహూర్తాన అన్నారో కానీ అద్భుతమైన నటనతో తండ్రికి తగ్గ తనయుడిగా మారి నందమూరి నట వారసత్వాన్ని కొనసాగిస్తూ నంది అవార్డుసహా ఎన్నో అవార్డులను సొంతం చేసుకున్న నందమూరి నటరత్నం కీర్తి కిరీటంలో ఈరోజు 'వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్' పేరిట మరో అరుదైన పురస్కారం చేరడం చాలా సంతోషంగా ఉంది. టాలీవుడ్ లో ఎన్నో ప్రయోగాలు చేసిన నటుడు బాలక్రిష్ణ అనేక పౌరాణిక, జానపద, చారిత్రక, సాంఘిక చిత్రాల్లో నటించి ఆల్ రౌండర్ గా సత్తా చాటిన పరిపూర్ణ నటుడు. 'సమరసింహారెడ్డి'తో ఫ్యాక్షన్ సినిమాలకు పురుడు పోసి కనకవర్షం కురించిన హీరో బాలక్రిష్ణ. సింహ, లెజెండ్, గౌతమిపుత్ర శాతకర్ణి, అఖండ, భగవంత్ కేసరి సినిమాలతో బాక్సాఫీసు బద్దలు కొట్టి వయసు మీద పడినా వన్నె తగ్గలేదని నిరూపించిన నందమూరి యువరత్నం మన బాలయ్య. కళారంగానికి బాలయ్య చేసిన సేవలకు గాను భారతదేశ 3వ అత్యున్నత పౌర పురస్కారం అయిన 'పద్మభూషణ్' అవార్డుతో కేంద్ర ప్రభుత్వం సత్కరిస్తే.... ఎన్టీఆర్ నేషనల్ అవార్డుతో తెలంగాణ ప్రభుత్వం సన్మానించడం మనందరికీ సంతోషం. ఒక్క మాటలో చెప్పాలంటే గాడ్ ఆఫ్ మాసెస్ మన బాలయ్య. తన తండ్రి గొప్పతనాన్ని, కష్టాన్ని, పేదల కోసం పడ్డ తపనను కొందరు తప్పుగా చిత్రీకరిస్తూ ప్రజల్లోకి తప్పుడు సంకేతాలు తీసుకెళుతుంటే.... కథా నాయకుడు, మహా నాయకుడు పేరిట సినిమాలను తెరకెక్కించి దాదాపు 60 గెటప్ లతో నటించి మెప్పించి ఎన్టీఆర్ గొప్పతనాన్ని ప్రజలకు చాటిచెప్పిన నందమూరి వారసుడు మన బాలయ్య. నటుడిగానే కాదు, రాజకీయ జీవితంలోనూ రాణిస్తున్న నాయకుడు బాలక్రిష్ణ గారు. యాక్టింగ్ పై ఉన్న ప్రేమతో డాక్టర్ కాలేక పోయిన బాలక్రిష్ణ గారు తన తల్లి పేరిట 'బసవ తారకం ఇండో అమెరికన్ వయసు మీద పడినా వన్నె తగ్గలేదని నిరూపించిన



నందమూరి యువరత్నం మన బాలయ్య స్థాపించి వేలాది మంది క్యాన్సర్ రోగులకు ప్రాణం పోస్తూ వారిపాలిట దైవం గా మారి సమాజానికి తనవంతు సేవ అందిస్తూ జేజేలు అందుకుంటున్న బాలక్రిష్ణ సినిమాల్లోనే కాదు నిజజీవితంలోనూ రియల్ హీరో అని నిరూపించుకుంటున్నారు. ఆంధ్రప్రదేశ్ లోనూ క్యాన్సర్ ఆసుపత్రిని నిర్మిస్తున్నారని తెలిసి చాలా సంతోషంగా ఉంది. ప్రాణాంతకమైన క్యాన్సర్ వ్యాధి బారిన పడిన ఎంతో మందికి సంజీవిని లా మారిన బసవ తారకం ఆసుపత్రి సేవలు మరింతగా విస్తరించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నా. చివరగా ఒక్కమాట చెప్పి నా ప్రసంగాన్ని ముగిస్తా. తెలుగు రాష్ట్రాల్లో యువతకు ఆనందమొచ్చినా, ఆవేశమొచ్చినా, ఆక్రోశమొచ్చినా వాళ్ల నోటి నుండి వెలువడే మాట "జై బాలయ్య". ఇది చాలదా బాలక్రిష్ణ గారికి ఉన్న క్రేజ్ ఏమిటో చెప్పడానికి. అట్లాంటి నటుడి పేరు వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లో చోటు దక్కడం ఆయనకు దక్కిన గౌరవానికి నిదర్శనం. నిండూ నూరేళ్లు హాయిగా జీవించాలని, చివరిదాకా హీరోగానే నటిస్తూ తెలుగు ప్రజలను రంజింప చేయాలని అమ్మవారిని కోరుకుంటున్నా.

# గన్‌పార్క్ వద్ద బిఆర్ఎస్ నిరసన

**- ఎరవుఉల కొరతపై విమర్శలు**

**- పిసి ఘోష్ కాదు..సిసిసి ఘోష్ అంటూ ఎద్దేవా**

**- కాళేశ్వరం మొదలు అన్ని అంశాలపైచర్చకు సిద్ధం**

**- బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్ వెల్లడి**




**హైదరాబాద్,ఆగస్ట్30( వెలుతురు):**

శనివారం తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమయ్యాయి. ఈ నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా నెలకొన్న ఎరువుల సంక్షోభంపై భారత రాష్ట్ర సమితి వినూత్న నిరసన చేపట్టింది. గన్‌పార్క్ వద్ద అమరులకు నివాళి అర్పించి అసెంబ్లీకి వచ్చారు. అమరుల స్థూపం వద్ద కాసేపునిరసన వ్యక్తం చేశారు. కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఇందులో భాగంగా కనీసం 15 రోజులపాటు- అసెంబ్లీ సమావేశాలు నిర్వహించాలని మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేశారు. ఆయన గన్‌పార్క్ వద్ద మీడియాతో మాట్లాడారు.. అసెంబ్లీ సమావేశాలు కనీసం 15 రోజులు లేదా అంతకు మించి నిర్వహించినా తాము సిద్ధమే అని కేటీఆర్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఏ అంశాన్ని సభలో పెట్టినా.. అన్నింటికీ సరైన సమాధానం ఇస్తామని ధీమా వ్యక్తం చేశారు. వ్యవసాయ రంగం నుంచి మొదలుకొని ఏ అంశం పైననైనా సభలో చర్చకు పెడితే ఎదుర్కొనేందుకు సంసిద్ధంగా ఉన్నట్లు- పేర్కొన్నారు. వ్యవసాయ విస్తీర్ణంతో పాటు- వ్యవసాయ సంక్షేమానికి మాజీ సీఎం కేసీఆర్ చేసిన కార్యక్రమాలు, పథకాల గురించి వివరిస్తామని అన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ అయిన కాళేశ్వరం గురించి కూడా సమాధానం చెబుతామని కేటీఆర్ స్పష్టం చేశారు. అది పీసీ ఘోష్ కమిషన్ కాదు, అది కాంగ్రెస్ పార్టీ వేసుకున్న పీసీసీ ఘోష్ కమిషన్ అని కేటీఆర్ విమర్శించారు. వ్యవసాయ రంగం నుంచి మొదలుకొని ఏ అంశం పైననైనా సభలో చర్చకు పెడితే ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నాము. ప్రపంచంలోనే అతిపెద్ద లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ అయిన కాళేశ్వరం గురించి కూడా సమాధానం చెబుతాం. అసమ్మతి ఎమ్మెల్యేలకు సంబంధించిన అంశంలో స్పీకర్ ఏ నిర్ణయం తీసుకుంటారో చూద్దాం. ఇప్పటికే అసమ్మతి ఎమ్మెల్యేలకు సంబంధించిన ప్రక్రియ కొనసాగుతోంది, ఏ నిర్ణయం తీసుకుంటారో చూద్దాం అని కేటీఆర్ పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈరోజు శాసనసభను తమకు అనుకూలంగా ఉండేలా నడిపించే ప్రయత్నం చేస్తోంది. రైతుల సమస్యల పైన, రాష్ట్రంలో ఉన్న ఎరువుల సంక్షోభం పైన మాట్లాడటం లేదు. 10 సంవత్సరాల పాటు కేసీఆర్ ప్రభుత్వం ఉన్నప్పుడు ఏ రోజు కూడా ఇలాంటి ఎరువుల కొరత రాలేదు. రైతులు లైన్లలో నిలబడాల్సిన దుస్థితి రాలేదు. మరి ఎందుకు ఈరోజు కాంగ్రెస్ అధికారంలోకి రాగానే చెప్పులను లైన్లో పెట్టడం, ఆధార్ కార్డులను లైన్లో పెట్టే పరిస్థితి వచ్చింది? పండుగ రోజు కూడా రైతులు ఎరువుల కోసం లైన్లలో నిలబడి, వర్షంలో తడిసి ఇబ్బందులు పడే పరిస్థితి ఎందుకు వచ్చింది? పంట నష్టపోయిన రైతుల గురించి కానీ, భారీ వర్షాల వల్ల ఇబ్బందుల గురించి గానీ సుదీర్ఘంగా చర్చించే అవకాశం అసెంబ్లీలో ఇవ్వండి. రాష్ట్రంలో ఉన్న వ్యవసాయ సంక్షోభం పైన అసెంబ్లీలో చర్చ పెట్టాలి అని కేటీ-ఆర్ డిమాండ్ చేశారు. 600కు పైగా రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. 75 లక్షల మంది రైతులు ఈరోజు అవస్థల్లో ఉన్నారు. రైతులకు కాంగ్రెస్ చేసిన మోసంపైన అసెంబ్లీలో చర్చ జరగాలి. ఆరు గ్యారెంటీ-ల నుంచి 420 హామీల అమలు వైఫల్యాల దాకా అన్ని అంశాలపైన చర్చిద్దాం. విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల వల్ల వారు ఇబ్బందులు పడుతున్నారు, వాటి పైన చర్చ జరగాలి. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం తమకు అనుకూలంగా ఉండే ఒకటి రెండు అంశాల పైననే మాట్లాడే ప్రయత్నం చేస్తోంది. ప్రజల కష్టాలు, సమస్యల పైన చర్చలకు అసెంబ్లీ వేదిక కావాలి. కనీసం 15 రోజులపాటు- అసెంబ్లీ సమావేశాలు జరగాలి. కాళేశ్వరంతో పాటు- అన్ని అంశాల పైన సమాధానం చెప్పడానికి సిద్ధంగా ఉన్నాము. పీసీ ఘోష్ కమిషన్ పైన కూడా కాంగ్రెస్ పార్టీకి సమాధానం చెప్పడానికి మేము సిద్ధంగా ఉన్నాం అని కేటీఆర్ స్పష్టం చేశారు

# సంపాదకీయం.. ప్రకృతి విధ్వంసానికి పరాకాష్ట !

ప్రకృతి విధ్వంసంపై ప్రజల్లో చైతన్యం కానరావడం లేదు. మన చేజేతులా ప్రకృతిని నాశనం చేస్తున్నాం. ఫలితం అనుభవిస్తున్నాం. మనం జీవించి ఉండగానే ఎన్నో విపత్తులను చూస్తున్నాం. ఎక్కడిక్కడ చెరువుల విధ్వంసం, ఆక్రమణలతో ఇప్పుడు ఇళ్లలోకి వరదనీరు వచ్చి చేరుతోంది.ఎందుకిలా జరిగిందో,జరుగుతుందో ఆలోచించడం లేదు. ఇల్లూవాకిలీ, పొలంగట్రా నీట మునిగాక ప్రభుత్వాలను నిందిస్తూ సాయం కోసం ఆశగా ఎదురుచూస్తున్నాం. ప్రతి గ్రామంలో వందల ఏళ్ల క్రిం ఉన్న చెరువులును గుట్టలను, వాగులను వంకలను మాయం చేస్తున్నాం. మనకు లాభం జరిగిందా లేదా అన్న కోణంలోనే ఆలోచన చేస్తున్నాం. అదుకే ప్రకృతి ప్రకోపించి మన ఇళ్లనే మనముందే ముంచేస్తోంది. అందుకు తాజా వర్షాలే నిదర్శనం. చెరువుఉల, వంకలు, వాగులు అలాగే ఉండివుంటే వచ్చిన నీరు వచ్చినట్లు మళ్లీ పోయేది. దానికి దారిలేకుండా చేసిన పాపానికి మనం ఫలితం అనుభవిం చాల్సిందే. తెలుగు రాష్ట్రాలతో పాటు ఉత్తరాది రాష్ట్రాలు జలప్రళయంతో విలవిల్లాడుతున్నాయి. నిజామాబాద్, మెదక్, కామారెడ్డి, నిర్మల్, ఆదిలాబాద్ జిల్లాల్లో వరదలకు ప్రకృతి విధ్వంసం కారణమని గుర్తించాలి. ఇకపోతే క్లౌడ్ బరస్ట్‌తో కుంభవృష్టి కురుస్తోంది.ఉత్తరాదిలోని ఉత్తరాఖండ్ లోని రుద్రప్రయాగ్, చమోలీ జిల్లాల్లో కుంభవృష్టి అనేక గ్రామాలను ముంచెత్తుతోంది. ఉత్తరాఖండ్‌లో తాజాగా మరోసారి క్లౌడ్‌బర్స్ సభవించింది. అనేక చోట్ల ఇళ్లకూలి అనేకమంది ప్రాణాలు కోల్పోయారు. హిమాచల్‌ప్రదేశ్, జమ్మూకశ్మీర్ రాష్ట్రాల్లో అనేక జిల్లాలకు సంబంధాలు తెగిపోయాయి. జమ్మూకశ్మీర్‌లో ఇప్పటివరకు 40 మంది ప్రాణాలు కోల్పోయారు. శ్రీనగర్, అనంత్‌నాగ్‌ల్లో నదులు ప్రమాదస్థాయిని మించి ఉప్పొంగడంతో, గండ్లుపడి లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. పంజాబ్‌లో గ్రామాలన్నీ జలదిగ్బం ధంలో చిక్కుకున్నాయి. వ్యవసాయ భూములు అదృశ్యమయ్యాయి. దేశ రాజధాని ఢిల్లీలో కూడా భారీ వర్షపాతం నమోదైంది.




యమునా నది ఉప్పొంగి ప్రవహిస్తోంది. నైరుతి పవనాల ప్రభావం తీవ్రంగా ఉంటోంది. ఈ ఆగస్టులో ఎప్పుడూ లేనంతగా క్లౌడ్ బరస్ట్ కారణంగా భారీ వర్షాలు ప్రారంభమయ్యాయి. హిమాలయ పర్వత వాలు ప్రాంతాలు ఒరిగిపోయాయి. మైదానప్రాంతాల్లో గట్లు దెబ్బతిన్నాయి. లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. పంటపొలాలు నీట మునిగాయి. రైతన్నలు పూర్తిగా రోడ్డున పడ్డారు. తక్కువ సమయాల్లో ఎడతెరిపిలేని కుంభవృష్టి స్థానిక నేలకోతను పెంచుతుంది. కొండచరియలు విరిగిపడి సమీప నివాసాలను ధ్వంసం చేస్తున్నాయి. ఊళ్లకు ఊళ్లే కొట్టుకు పోతున్నాయి. పదుల సంఖ్యలో జనం మృత్యువాత పడుతున్నారు. ఒఇలా ఎందుకు జరుగుతుందో ప్రజలు ఆలోచించాలి. ప్రభుత్వాలు చర్చించాలి. కార్యాచరణకు దిగాలి. ప్రకృతి వైపరీత్యాల నుంచి అనుభవాలు నేర్చుకోవడం లేదు. మనం చేస్తున్న విధ్వంసం గురించి మాట్లాడకుండా, వాటిని విస్మరించి ప్రకృతి విపత్తును అసాధారణమైనదిగా చర్చిస్తున్నాం. కొండచరియలు విరిగి పడడానికి కూడా మనం చెట్లను తొలగించడం, బండలను పగుల గొట్టడం అని తెలుసుకోవడం లేదు. దేశంలోని 16 రాష్ట్రాలు, హిమాలయ రీజియన్ లోని రెండు కేంద్ర పాలిత ప్రాంతాలు, ఈశాన్యంలోని హిమాలయ పర్వత దిగువ భాగాలు, పశ్చిమ కనుమలు ఇవన్నీ కొండచరియలు విరిగిపడే ప్రాంతాలుగా జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా అధ్యయనంలో గుర్తించింది. రోడ్లు, రైల్వే ప్రాజెక్టుల నిర్మాణాలు, ఎలాంటి ప్రణాళిక లేకుండా సాగించే కొండ క్వారీ పనుల కారణంగా కొండచరియలు విరిగిపడడానికి కారణమవుతున్నాయని హెచ్చరించింది. హిమాలయ పర్వత ప్రాంతాల్లో ఇష్టం వచ్చినట్లుగా చెట్లను కూల్చివేశారు. దీంతో కొండలపై ఉన్న సారవంతమైన మట్టి వర్షాలకు కొట్టుకుపోయి, కొండచరియలు విరిగిపడుతున్నాయి. దీంతోపాటు- పంట పొలాల్లోకి, ఇళ్లలోకి బురద ప్రవాహంలా వచ్చిచేరుతోంది. ఎన్నో ప్రాణాలు జలసమాధి అవుతున్నాయి. ఇవన్నీ స్వయం కృతాపరాధాలే. పర్యావరణ సున్నితమైన హిమాలయ రాష్ట్రాల్లో కొండవాలు ప్రాంతాలు అత్యంత బలహీనమైనవని, వాటిని తిరిగి పొందలేమని పర్యావరణ శాస్త్రవేత్తలు ఎన్ని హెచ్చరికలు చేసినా పెడచెవిన పెడుతున్నాం. ప్రజలు, ప్రభుత్వం చేస్తున్న విధ్వంసంగా దీనిని గుర్తించాలి. ప్రభుత్వాలు ఈ విధ్వంసాన్ని అడ్డుకోవడం లేదు. అలాగని ప్రజలు కూడా తమ వైఖరి మార్చుకోవడం లేదు. అంతెందుకు మనదగ్గర పోడు వ్యవసాయంతో అడవులను నరికివేస్తున్నాం. దీనిని అడ్డుకుని అడవులను పెంచాల్సిన బాధ్యతలను విస్మరించి, పోడు రైతులను ప్రోత్సహిసతున్నారు. భారీ వర్షాల కారణంగా భూమి కోతకు గురికావడంతో ఆనకట్టల్లో పూడిక పేరుకుపోతోంది. వరదలతో దిగువ ప్రవాహాలు పెరుగుతున్నాయి. ప్రకృతి వైపరీత్యాలు అదే పనిగా సంభవిస్తున్నాయన దానికి ఇదంతా మానవ తప్పిదమని గుర్తించడం లేదు. అవసరాల కోసం అడవులను నరికివేస్తున్నారు. కొండవాలు ప్రాంతాలను తొలగించడం, పరీవాహక ప్రాంతం కుదించుకుపోవడం, జనాభా పెరిగిపోతుండడం వీటన్నిటి ఫలితం ఎంతటి విధ్వంసాన్ని కలిగిస్తుందో ప్రత్యక్షంగా చూస్తున్నాం. ఈ అనుభవాలను దృష్టిలో పెట్టుకుని ఒక ప్రణాళికతో ప్రకృతి విధ్వంసాన్ని ఆపితే..కొంతయినా తగ్గించు కోవడం సాధ్యం కాగలదు. తరచుగా సంభవిస్తున్న ఈ విపత్తుల నివారణకు ముందస్తు ప్రణాళికలు ఆలోచించడం లేదు. ఇప్పటికీ సమయం మించిపోలేదు. దీనికంతటికీ కారణమైన పలు అంశాలను పరిగణనలోకి తీసుకోవాలి. చెట్లను నరకడం, గుట్ంటలను పిండిచేయడం, కొండవాలు ప్రాంతాలను ధ్వంసం చేసయడం, అడవులను నరకడం తక్షణం ఆపాలి. కాలువుల, చెరువులను పునరుద్దరించాలి. అలాగే జనాభా నియంత్రణ కూడా జరగాలి. ఇదంతా పెరుగుతున్న జనాభా వల్ల కూడా జరుగుతోంది. మనిషి తన మనుగడ కోసం ప్రకృతిని విధ్వంసం చేస్తున్నాడని గుర్తించి కఠిన నివారణ చర్యలకు పూనుకోవాలి. అప్పుడే ఈ విధ్వంసం కొంతయినా ఆపగలం.

---

## జస్టిస్ సుదర్శన్ రెడ్డికి

# లెఫ్ట్ మద్దతు

**- ఆయన గెలుపు అవసరముందని వెల్లడి**

**- ఐదు వామపక్షాల విజ్ఞప్తి**



**న్యూఢిల్లీ,ఆగస్ట్30( వెలుతురు):** ప్రతిపక్షాల ఉమ్మడి అభ్యర్థిగా ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో పోటీ చేస్తున్న జస్టిస్ బి. సుదర్శన్‌రెడ్డి అభ్యర్థిత్వాన్ని వామపక్షాలు పూర్తిగా బలపరిచాయి. ఆయనను తాము పూర్తిగా బలపరుస్తున్నామని సిపిఐ(ఎం), సిపిఐ, సిపిఐ(ఎంఎల్) లిబరేషన్, రివల్యూషనరీ సోషలిస్టు పార్టీ (ఆర్ఎస్‌పి), అఖిల భారత ఫార్వర్డ్ బ్లాక్ (ఎఐఎఫ్‌బి) తెలిపాయి. అన్నింటికన్నా జాతీయ ప్రయోజనాలే మిన్నగా భావించి, రాజ్యాంగాన్ని పరిరక్షిస్తామని చేసిన ప్రమాణాన్ని గుర్తు చేసుకుని, జస్టిస్ సుదర్శన్‌రెడ్డికి ఓటు- వేయాల్సిందిగా ఐదు వామపక్షాల నేతలు ఉప రాష్ట్రపతిని ఎన్నుకునే పార్లమెంట్ సభ్యులను కోరారు. ఈ మేరకు సిపిఎం ప్రధాన కార్యదర్శి ఎం.ఎ.బేబీ, సిపిఐ ప్రధాన కార్యదర్శి డి.రాజా, సిపిఐ(ఎంఎల్) లిబరేషన్ ప్రధాన కార్యదర్శి దీపాంకర్ భట్టాచార్య, ఆర్ఎస్‌పి ప్రధాన కార్యదర్శి మనోజ్ భట్టాచార్య, ఎఐఎఫ్‌బి ప్రధాన కార్యదర్శి జి.దేవరాజన్ సంయుక్తంగా విజ్ఞప్తి చేశారు. జస్టిస్ సుదర్శన్‌రెడ్డి ప్రముఖ న్యాయ నిపుణుడు, భారత రాజ్యాంగం కీలక విలువలైన ప్రజాస్వామ్యం, సెక్యులరిజం, సమానత్వం పట్ల ఆయనకు గల అచంచలమైన నిబద్ధతకుగానూ ప్రజల్లో గౌరవాభిమానాలు మెండుగా వున్నాయి. ఉప రాష్ట్రపతి ఎన్నిక అంటే కేవలం గణాంకాలు కాదు, భవిష్యత్ భారతం గురించి ప్రాధమికంగా రెండు భిన్నమైన అభిప్రాయ ధోరణుల మధ్య గల పోటీని ఇది ప్రతిబింబిస్తోంది. సెక్యులరిజాన్ని పరిరక్షిస్తూ రాజ్యాంగ ప్రజాస్వామ్యాన్ని మన దేశం కొనసాగించాలా లేక హిందూత్వ నియంతృత్వ దేశం స్థాయికి దిగజారిపోవాలా అనేది తేల్చుకోవాల్సి వుంది. ఒక పక్క మన సమకాలీన సంస్కృతిని పరిరక్షించేందుకు చేస్తున్న పోరాటం. మరోపక్క ఉప రాష్ట్రపతి, ఎన్నికల కమిషన్, గవర్నర్లు, తదితర రాజ్యాంగ పదవులను దుర్వినియోగం చేయడం ద్వారా నియంతృత్వాన్ని అమలుచేసేందుకు, ప్రజాస్వామ్యాన్ని దెబ్బతీసేందుకు బిజెపి నేతృత్వంలో ఎన్‌డిఎ ప్రభుత్వం సాగిస్తున్న ప్రయత్నాలను ప్రతిఘటించేందుకు చేస్తున్న పోరాటం ఇదని వామపక్షాలు ఆ ప్రకటనలో పేర్కొన్నాయి. అందువల్ల అన్నింటికంటే జాతీయ ప్రయోజనాలే మిన్నగా భావించి ఈ ఎన్నికల్లో జస్టిస్ సుదర్శన్‌రెడ్డిని గెలిపించాలని వామపక్షాల నేతలు ఆ ప్రకటనలో కోరారు. ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో తన అభ్యర్థిత్వాన్ని పరిశీలించాల్సిం దిగా కోరుతూ లోక్‌సభ, రాజ్యసభ ఎంపీలందరికీ లేఖలు రాయనున్నట్లు- జస్టిస్ బి.సుదర్శన్ రెడ్డి శుక్రవారం తెలిపారు. ఉప రాష్ట్రపతిగా పనిచేసే అవకాశం కల్పిస్తే, రాజ్యాంగాన్ని పరిరక్షించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ముంబయిలో జరిగిన పత్రికా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇండియా బ్లాక్ కూటమికి వెలుపల గల వ్యక్తులు కూడా తనకు మద్దతునిచ్చేందుకు ముందుకు రావడం పట్ల కృతజ్ఞుడినని ఆయన చెప్పారు. రాజ్యాంగ పరిరక్షణ, దేశ భవిష్యత్ కోసమే తనకు ఇండియా బ్లాక్ మద్దతిస్తున్నట్లు- తెలిపారు. అంతకుముందు ఆయన శివసేన (యుబిటి) చీఫ్ ఉద్ధవ్ థాకరే, ఎన్‌సిపి (ఎస్‌పి) అధ్యక్షుడు శరద్ పవార్‌లను కలిశారు. సెప్టెంబరు 9న జరగనున్న ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో ఇరు పార్టీలు తనకు మద్దతి వ్వాలని కోరారు. ఈ భేటీ–లో మహారాష్ట్ర పిసిసి అధ్యక్షులు హర్షవర్ధన్, ముంబయి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వర్ష గైక్వాడ్, ఎన్‌సిపి ఎంపి సుప్రియా సూలే, పలువురు ఎంపిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో తనకు అనుకూలంగా శివసేన, ఎన్‌సిపి ఎంపిలు ఓటు- వేసేలా సహకరించాలని సుదర్శన్ రెడ్డి కోరారు.

---

# 79 ఏళ్లలో ఆర్థిక వ్యవస్థ బలపడింది

# కానీ బీసీల భవిష్యత్తు చీకట్లోనే..!

**"భారతదేశం స్వతంత్ర సార్వభౌమ దేశంగా ఆవిర్భవించి 79 ఏళ్లు పూర్తిచేసుకుంది. ఈ కాలం చిన్నది కాదు, ఒక జాతి చరిత్రలో మలుపు తిప్పేంత సమయం. తెల్లదొరల పాలనలో రెండొందల సంవత్సరాలపాటు అనుభవించిన దోపిడీ, అన్యాయం, శోషణల తర్వాత స్వయం పాలన లభించటం ప్రతి భారతీయునికి గర్వకారణమే. కానీ స్వాతంత్ర్యం వచ్చిందంటే సరిపోతుందా? ప్రజల ఆశలు, ఆకాంక్షలు నెరవేరాయా? సమాజంలోని ప్రతి వర్గానికీ సమాన న్యాయం జరిగిందా? అనే ప్రశ్నలు మనసును కుదిపేస్తూనే ఉన్నాయి.స్వాతంత్ర్యం తరువాత తొలితరం నాయకత్వం మహాత్మా గాంధీ, జవహర్‌లాల్ నెహ్రూ, సర్దార్ వల్లభభాయ్ పటేల్, డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్, డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్, రాజేంద్రప్రసాద్, లాల్ బహదూర్ శాస్త్రి వంటి వారితో వెలుగొందింది. వారిలో దూరదృష్టి, నిస్వార్థత, ప్రజలపట్ల బంధం, సమాజ హితం పట్ల నిబద్ధత స్పష్టంగా కనబడేది. కానీ కాలక్రమంలో నాయకత్వం మారింది. ప్రజాసేవ ధ్యేయంగా ఉండే భావజాలాన్ని మరిచి, కులమతాల ప్రాధాన్యం, అవినీతి, అక్రమ సంపాదన, స్వార్థ రాజకీయాలు మరింత బలంగా మూడుకొచ్చాయి.ఈ మార్పు కేవలం రాజకీయాల్లోనే కాదు, ప్రజల మనస్తత్వంలోనూ చోటుచేసుకుంది. ఒకప్పుడు అవినీతిపరులను తిరస్కరించే ప్రజలు, నేడు వేల కోట్లు కాజేసిన వారినే మళ్లీ గెలిపిస్తున్నారు. నిజాయితీగా పని చేసే నాయకులను "అసమర్థులు" అంటూ పక్కనబెడుతున్నారు. చదువుకున్న వర్గమే అవినీతి, అక్రమాలను సహజం అనుకుంటున్న స్థితి ఏర్పడింది. దాంతో ప్రజాస్వామ్యం క్రమంగా ఓటు బ్యాంకు రాజకీయాలకే పరిమితం అయింది.**

ఈ నేపథ్యంలోనే శతాబ్దాలుగా అణచివేతకు గురైన వెనుకబడిన వర్గాలు, ముఖ్యంగా బీసీలు తమ హక్కుల కోసం ఉద్యమించాయి. విద్య, ఉద్యోగాలు, రాజకీయాల్లో సరైన వాటా కోసం పోరాటం ప్రారంభమైంది. ఈ క్రమంలోనే 1978లో రెండో జాతీయ వెనుకబడిన తరగతుల కమిషన్ ఏర్పడి, బిందేశ్వరీప్రసాద్ మండల్ నివేదిక వెలుగులోకి వచ్చింది. 1980లో సమర్పించిన ఈ నివేదికలో 3743 కులాలను వెనుకబడినవిగా గుర్తించి, వారికి విద్య, ఉద్యోగాల్లో అవకాశాలు కల్పించాలంటూ 41 సిఫార్సులు చేసింది. ముఖ్యంగా దేశ జనాభాలో బీసీలు 52 శాతం ఉన్నారని స్పష్టంగా తెలిపింది. కానీ ఆ నివేదికను కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోకుండా దాచేసింది.1990లో విపి సింగ్ ప్రధాని అయినప్పుడు 27 శాతం రిజర్వేషన్లు ఒబిసిలకు అమలు చేశారు. ఆ నిర్ణయం దేశంలో విప్లవాత్మకమైనదే అయినా, అగ్రకులాల నుంచి తీవ్ర వ్యతిరేకతను ఎదుర్కొంది. ఆత్మాహుతులు, అల్లర్లు జరిగాయి. బీజేపీ కూడా దీనికి మద్దతివ్వక ప్రభుత్వాన్ని పడగొట్టింది. తర్వాత కేసులు సుప్రీంకోర్టులోకి వెళ్లి 1992లో చారిత్రాత్మక తీర్పు వెలువడింది. అందులో రిజర్వేషన్లు 50 శాతం మించరాదని, బీసీలకు క్రీమీ లేయర్ విధానం వర్తిస్తుందని పేర్కొంది. అయితే రాజ్యాంగంలో 50 శాతం మించరాదని ఎక్కడా లేదు. అయినప్పటికీ ఆ తీర్పు తర్వాత రిజర్వేషన్ వ్యవస్థ కట్టుబడిపోయింది.ప్రైవేటీకరణ పెరగడం, ప్రభుత్వ నియామకాలు తగ్గిపోవడం బీసీలకు తీవ్ర దెబ్బ కొట్టింది. 2008 నాటికి కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలలో బీసీల శాతం కేవలం 7 శాతం మాత్రమే ఉండటం దీని ఘోరమైన ఉదాహరణ. పార్లమెంటులో బీసీ ప్రాతినిధ్యం 10 శాతం మించకపోవడం మరో చేదు వాస్తవం. విద్యాసంస్థల్లో రిజర్వేషన్లు అమలయినా, ఉన్నత పదవుల్లో బీసీల ప్రాధాన్యం మాత్రం ఇప్పటికీ బలహీనంగానే ఉంది.73, 74వ రాజ్యాంగ సవరణలతో స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు వచ్చినా, బీసీల వాటా మాత్రం అస్పష్టంగానే నిలిచిపోయింది. ఎస్సీలు, ఎస్టీలకు జనాభాకు తగ్గట్లుగా, మహిళలకు రిజర్వేషన్లు కల్పించినప్పటికీ, బీసీలకు ఏకరీతి విధానం లేకపోవడం వల్ల రాష్ట్రాలు తమతమ రీతిలో అమలు చేస్తున్నాయి. తెలంగాణలో అనంతరామన్ కమిషన్ ఆధారంగా 25 శాతం రిజర్వేషన్ అమలవుతున్నా, సుప్రీంకోర్టు 2010 తీర్పు కారణంగా మొత్తం రిజర్వేషన్లు 50 శాతం దాటకూడదనే అడ్డంకి ఉంది. తమిళనాడు మాత్రం చిత్తశుద్ధితో 69 శాతం రిజర్వేషన్లు కొనసాగిస్తోంది. అందులో బీసీలకే 50 శాతం. అది తొమ్మిదవ షెడ్యూల్‌లో చేర్చడం వల్లే సాధ్యమైంది. ఇదంతా చూస్తే, స్వాతంత్ర్యం పొందిన 79 ఏళ్లలో దేశం ఆర్థికపరంగా ఎదిగినా, బీసీల పరిస్థితి మాత్రం పెద్దగా మారలేదనే చేదు నిజం తట్టుకోక తప్పదు. స్వాతంత్ర్య సమరంలో కీలకపాత్ర పోషించినా, తర్వాతి దశలో వారి హక్కులు మాటలకే పరిమితమయ్యాయి. ఉద్యోగాలు తగ్గిపోవడం, రిజర్వేషన్లు తగ్గిపోవడం, రాజకీయాల్లో సరైన ప్రాతినిధ్యం రాకపోవడం,ఈ అంశాలన్నీ బీసీల భవిష్యత్తు చీకట్లోకి నెడుతున్నాయి. రాజ్యాంగంలో 15(4), 16(4), 340 ఆర్టికల్స్ వెనుకబడిన వర్గాల అభివృద్ధి కోసం ఉన్నా, అందులో వాడిన %ద్ఘుఎిఎ్ఘుతీస జశ్రీఖంంవం% అనే పదం సరైనదేమీ కాదు. భారతీయ సమాజంలో వెనుకబాటుతనం కుల ఆధారంగానే ఉండటం వలన %ద్ఘుఎిఎ్ఘుతీస ఝుర్‌వం% అనే పదాన్ని ఉపయోగించాల్సిన అవసరం ఉంది. అలా జరిగితేనే కుల గణనకు రాజ్యాంగబద్ధమైన బలమైన ఆధారం దొరుకుతుంది.కుల గణన చివరిసారి 1931లోనే జరిగింది. అప్పటి నుంచి సమాజంలో ఎన్నో మార్పులు చోటుచేసుకున్నా, వాటిని ప్రతిబింబించే గణాంకాలు లేవు. బీసీలు ఎంత శాతం ఉన్నారు? వారు విద్య, ఉద్యోగాల్లో ఎంతవరకు ఉన్నారు? అనే స్పష్టమైన సమాచారం లేకపోవడం వల్ల సరైన విధానాలు రూపుదిద్దుకోవడంలేదు. కాబట్టి కుల గణన అత్యవసరం. జనాభా ఆధారంగా విద్య, ఉద్యోగాలు, రాజకీయాల్లో రిజర్వేషన్లు ఇవ్వడం కేంద్ర ప్రభుత్వ బాధ్యత.ఇక ఇప్పుడు కాంగ్రెస్ 42 శాతం బీసీ రిజర్వేషన్లు ప్రకటించింది. కానీ అది కాగితాలపై కాకుండా నిజంగా అమలు కావాలి. బీసీలలో వర్గీకరణ చేసి స్థానిక సంస్థల్లోనూ సమాన అవకాశాలు కల్పించాలి. మరోవైపు బీజేపీ ప్రభుత్వం కూడా ఈ ప్రతిపాదనకు అఖిలపక్షాల మద్దతు తీసుకుని చట్టంలో మార్పు చేసి, తొమ్మిదవ షెడ్యూల్‌లో చేర్చాలి. అప్పుడే అది న్యాయపరమైన సవాళ్లను ఎదుర్కొనే స్థాయిలో నిలబడుతుంది. లేనిపక్షంలో రాబోయే ఎన్నికల్లో బీసీలకు న్యాయం చేయని పార్టీలను ప్రజలు తిరస్కరించడం ఖాయం.

భారతదేశం ప్రపంచంలో వేగంగా ఎదుగుతున్న ఆర్థిక శక్తిగా నిలుస్తోంది. కానీ ఆ అభివృద్ధి ప్రతిఒక్కరికి సరిగా చేరడం లేదు. బీసీలు ఇంకా విద్యలో వెనుకబడి ఉన్నారు. ప్రైవేటీకరణ వల్ల ఉద్యోగ అవకాశాలు తగ్గిపోతున్నాయి. రాజకీయాల్లో సరైన ప్రాధాన్యం రావడం లేదు. ఈ మూడూ కలిసిపడి వారి అభివృద్ధికి పెద్ద అడ్డంకులుగా మారుతున్నాయి. అందువల్ల కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ బాధ్యతను తప్పించుకోలేవు. కాగితాలపై మాటలతో కాకుండా, చిత్తశుద్ధితో రిజర్వేషన్లు అమలు చేసి, బీసీలకు సరైన అవకాశాలు కల్పించాలి. ఇక ఓటర్ల బాధ్యత కూడా చిన్నది కాదు. ఎవరు బీసీలకు నిజంగా న్యాయం చేస్తారో వారినే ఎన్నుకోవాలి. మాటలతో మోసం చేసే వారిని తిరస్కరించాలి.బీసీల హక్కులు రాజ్యాంగబద్ధంగా భద్రంగా లభిస్తేనే ప్రజాస్వామ్యం బలపడుతుంది. సమాజంలో సమానత్వం పెరుగుతుంది. దేశం నిజమైన అర్థంలో శక్తివంతమవుతుంది. స్వాతంత్ర్యం 79 ఏళ్లు పూర్తిచేసుకున్న ఈ దశలో, భారతదేశం భవిష్యత్తు బలపడాలంటే బీసీల భవిష్యత్తు వెలుగులోకి రావడం తప్పనిసరి.



మన్నారం నాగరాజు

వ్యావహారిక భాషోద్యమానికి

## మూల పురుషుడు

**- మేరా యువ భారత్ జిల్లా అధికారి ఆకుల మహేంద్ర రెడ్డి**



**వెలుతురు, హైదరాబాద్ ఆగస్టు 30 :**
గ్రాంధిక భాషలో ఉన్న తెలుగు వచనాన్ని ప్రజల వాడుక భాషలోకి తీసుకువచ్చిన గిడుగు రామ్మూర్తి వ్యావహారిక భాషోద్య మానికి మూల పురుషుడని మేరా యువ భారత్ జిల్లా అధికారి ఆకుల మహేంద్ర రె డ్డి పేర్కొన్నారు. పినాకిని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం నెల్లూరు జాకీర్ హుస్సేన్ నగర్ లోని ఎస్. వి.ఆర్.స్కూలునందు తెలుగు భాషా దినోత్సవం "తెలుగు- వెలుగు" అనే అంశంపై కవిసమ్మే ళనం ఘనంగా జరిగింది. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ తెలు గు వ్యావహారికానికి ఎంతో కృషి చేసిన గిడుగు రామ్మూర్తి సవర భాష నేర్చుకోవడమే కాదు, ఆ భాషలో పుస్తకాలు రాసి, సొంత డబ్బుతో స్కూల్లు పెట్టి 'సవరల' కు వాళ్ళ భాషలోనే చదువు చెప్పే ఏర్పాట్లు చేసిన భాషా కృషీ వలుడని ఆయన సేవల్ని కొనియాడారు. పినాకిని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు కె.మురళీమోహన్ రాజు మాట్లాడుతూ గిడుగు రామ్మూర్తి కృషికి మెచ్చిన నాటి మద్రాసు ప్రభుత్వం 1913లో 'రావు బహద్దూర్ ' బిరుదుతో సత్కరించింది. ముప్పై ఐదేళ్ల కృషితో 1931లో ఇంగ్లీషులో సవర భాషా వ్యాకరణం రచించిన రామ్మూర్తి 1936లో నాటికి సవర - ఇంగ్లీషు దీక్షనరీ రూపొందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూలు కరెస్పాండెంట్ అందే శ్రీనివాసులు, ప్రిన్సిపాల్ బి.రమేష్ బాబు, ఉపాధ్యాయులు అంకబాబు, బాలకవులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## గణనాథుడి ఆశీస్సులు అందరిపై ఉండాలి..

### - జిల్లా గణేష్ నేత...



**కూకట్ పల్లి ఆగస్టు 30 వెలుతురు:**
వినాయకుడి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, భక్తి శ్రద్ధలతో నవరాత్రి వేడుకలు జరుపుకోవాలంటూ జిల్లా గణేష్ నేత అన్నారు. గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఆల్విన్ కాలనీ 2వ,పేస్, పీజేఆర్ నగర్, జయశంకర్ కాలనీ, మహంకాళి నగర్, రాజీవ్ గాంధీ నగర్ లో ఏర్పాటుచేసిన వినాయక మండపాల వద్ద కొలువుదీరిన గణపతిని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మారేళ్ల శ్రీనివాస్ పట్వారీ శశిధర్ తోపాటు ఆయన విఘ్నేశ్వరుని దర్శించుకొని అన్నదానం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గణేష్ నేత మాట్లాడుతూ విఘ్నేశ్వరుని ఆశీస్సులతో ఎలాంటి విఘ్నాలు లేకుండా సమాజం ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో యాదగిరి, శ్రీనివాస్, రాజు, అనిత, కృష్ణరెడ్డి, గుడ్ల శ్రీనివాస్, రవి, మజర్, మురళి, బాబ్జి, సూరిబాబు, దుర్గ, లాలన్, సాయి, కార్తీక్, వెంకటకృష్ణ, రెహమాన్, షఫీ హహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## మహాగణపతి ఆశీస్సులు అందరిపై ఉండాలి...

**- కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు..**



**కూకట్ పల్లి ఆగస్టు 30 వెలుతురు :**
విఘ్నాలు తొలగించే మహాగణపతి ఆశీస్సులు అందరిపై ఉండాలని కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు అన్నారు. వినాయక చవితి నవరాత్రుల్లో భాగంగా శనివారం వివేకానంద నగర్ డివిజన్ లోని మాధవరం కాలనీ సంపద ఎంక్లేవ్ అపార్ట్మెంట్, కమల ప్రసన్న నగర్ లోని మండపాలలో కొలువుదీరిన ఆదిదేవుడు మహాగణపతిని వారు దర్శించుకున్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు, యువకులు, మహిళలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## గణనాథుని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి..

**- కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్**



**కూకట్ పల్లి ఆగస్టు 30 వెలుతురు:**
గణనాథుని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ అన్నారు. వినాయక చవితి సంధర్భంగా ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని వెస్ట్ సాయి నగర్ కాలనీ లో సీనియర్ నాయకులు శివరాజ్ గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక మండపంలో కొలువుదిరిన విఘ్నేశ్వరుని వద్ద కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్, జగద్గిరిగుట్ట సి.ఐ కె.నరసింహ, డి.ఐ పి.నరేందర్ రెడ్డి లు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం వినాయక కమిటీ సభ్యులు ఏర్పాటుచేసిన అన్న సమారాధన కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్, రమేష్, సంతోష్ బిరాదర్, ఉమేష్, ప్రవీణ్, వెంకటేష్, భక్తులు, వినాయక కమిటీ సభ్యులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఏబీ న్యూ లైఫ్ హాస్పిటల్లో అన్నాదానం

**మేడిపల్లి ఆగస్టు వెలుతురు 30:**
ఉప్పల్ డిపో వద్ద గల ఏబీ న్యూ లైఫ్ హాస్పిటల్ ఆధ్వర్యంలో గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా సుమారు 2000 అన్నదానం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ప్రత్యేక అతిథులుగా ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న,బోడుప్పల్ మాజీ మేయర్ అజయ్ యాదవ్,సీఐ మక్బూల్ జానీ,బండి యాదగిరి గౌడ్,బండి శ్రీరాములు,దర్గా దయాకర్ రెడ్డి,బొడిగె స్వాతి కృష్ణ గౌడ్,కోత సాయి తేజ్ గౌడ్,పైళ్ళ సుధీప్ రెడ్డి లు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నప్రసాదాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఏబీ న్యూ లైఫ్ హాస్పిటల్ మ్యానేజింగ్ డైరెక్టర్ డా.కె.అనిల్ కుమార్,చైర్మన్ డా.బాలకృష్ణ మాట్లాడుతూ వినాయక నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నామని,సమాజ సేవలో భాగంగా ఏబి న్యూ లైఫ్ హాస్పిటల్ వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుందని,వినాయక నవరాత్రి ఉత్సవాలలో



భాగంగా సుమారు 2000 మందికి అన్నదానం నిర్వహించమని అన్నారు.ఈ కార్యక్రమంలో అంజన్ కుమార్,శరత్ గౌడ్,దినేష్,మాచగిరి గౌడ్, శేషు, శ్రీనివాస్, శ్రీధర్, ప్రవీణ్, శ్రీహరి, భరత్, హేష్, శ్రీకాంత్ రెడ్డి, అన్వేష్ తదితరులు పాల్గొన్నారు.

## గీతాంజలి ఇంజనీరింగ్ కాలేజీ ఏవో నవీన్ ఆకాల మరణం తీరని లోటు

**- వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాం.**
**- బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్**

**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 30:**
మంచితనానికి మారు పేరు గీతాంజలి ఇంజనీరింగ్ కాలేజీ ఏవో నవీన్ రామ్ గారు గుండె పోటుతో ఆకాల మరణం చాలా బాధాకరమైన విశయమని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ అన్నారు.ఆయన పార్థీవ దేహానికి పూల మాలలు వేసి నివాళులర్పించి వారి యొక్క కుటుంబ సభ్యులను పరమార్శించారు.ఆయన ఆకాల మరణం వారి కుటుంబానికి తీరని శోకం మిగిల్చిందినీ వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతినీ తెలియజేస్తూ నవీన్ ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటున్నట్లు పేర్కొన్నారు. కుటుంబ సభ్యులను పరమార్శించిన వారిలో దేశగోని సాంబశివ గౌడ్, రవి కిరణ్, వేల్పుకొండ వెంకట్ శ్రీనివాస్



## ప్రతి విద్యార్థికి ఒక లక్ష్యం ఉండాలి

### - కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్

**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 30:**
కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ శనివారం రెజిమెంటల్ బజార్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థినీ, విద్యార్థులకు స్కూల్ బ్యాగులు, బూట్లు అందజేసారు.అనంతరం ఎమ్మెల్యే శ్రీగణేష్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు మట్టిలో మాణిక్యాల వంటివారని,ప్రతి విద్యార్థి ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకుని జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని చెప్పారు.డబ్బులు లేక విద్య ఆపవద్దని,నేను కూడా పేదరికం నుంచి వచ్చి ఈ స్థాయికి చేరుకున్నాని, లక్ష్యం బలంగా ఉంటే ఎవరైనా ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చని, అందుకు నేనే ప్రత్యక్ష ఉదాహరణ అని, ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులు ఉన్నత చదువులు చదువుకొని మనకు పాఠాలు బోధిస్తారని,వారి మార్గదర్శకత్వంలో చక్కగా



విద్యాబుద్ధులు నేర్చుకుని జీవితంలో మంచి స్థితికి చేరుకోవాలని, చదువు కోసం,పాఠశాలలో మౌలిక వసతుల కోసం ఎప్పుడైనా నన్ను కలవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గౌరీ శంకర్, బద్రీనాథ్ యాదవ్, నాగేష్ యాదవ్, సంతోష్ యాదవ్, అరవింద్ యాదవ్,వెంకట్రాజు, శేఖర్ ముదిరాజ్,శ్రీనాథ్,నందికంటి రవి, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## సెప్టెంబర్ ఒకటో తారీఖు నాడు సిపిఎస్ రద్దు ఓపిఎస్ కావాలి అని కరపత్రాన్ని పంచిన టీజీవో నాయకులు

**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 30:**
ఆర్టిఏ డిపార్ట్మెంట్లో శనివారం రోజున ఖైరతాబాద్ ఆఫీసుల్లో TGEJAC ఆదేశాల మేరకు సెప్టెంబర్ ఒకటో తారీఖు నాడు సిపిఎస్ రద్దు ఓ పి ఎస్ కావాలని హైదరాబాద్ ఆర్టీసీ కళ్యాణ మండపంలో మూడు గంటల సమయమున మీటింగ్ నిర్వహించబడును కరపత్రాన్ని టీజీవో



హైదరాబాద్ జిల్లా మహిళా అధ్యక్షురాలు మరియు వైస్ ప్రెసిడెంట్ సురగంటి ఏంజులా రెడ్డి ఆధ్వర్యంలో డిపార్ట్మెంట్లో ఉన్న ఉద్యోగులకు అందరికి కూడా పంచడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టీజీవో హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు ఎంబి కృష్ణ యాదవ్. మరియు బి శ్రావణ్ కుమార్ గౌడ్ .ఎం పురుషోత్తం రెడ్డి. ఇక్బాల్. వై రాజు. నవీన్ హనుమంతు. శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు

## తెలంగాణలో విపత్కర పరిస్థితులు సినీ పరిశ్రమకు కనిపించడం లేదా ??

**- వరదల్లో నష్టపోయిన వారికి సినీ పరిశ్రమ 100 కోట్లు సహాయం చేయాలి**
**- బీసీ నేత జాజుల లింగంగౌడ్ సూచన**

**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 30:**



తెలంగాణ రాష్ట్రంలో భారీ వర్షాలు వరదల వల్ల ప్రజా జీవితం అతలాకుతలమై మెదక్,కామారెడ్డి జిల్లాల్లో వందల కోట్ల ఆస్తి నష్టం సంబంధించినదని దీనితో ఎంతోమంది నిరాశ్రు లయ్యారని ఈ కష్టకాలంలో ప్రభుత్వం సహాయక చర్యలు చేపడుతున్నప్పటికీ ఈ యొక్క వరదల వల్ల నష్ట తీవ్రత అధికంగా ఉండడం వల్ల ఈ విపత్కర పరిస్థితుల్లో సినీ పరిశ్రమ 100 కోట్ల సాయం చేయాల్సిన అవసరం ఉందని బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ సినీ పరిశ్రమకు సినీ పరిశ్రమ పెద్దలకు నిర్మాతలకు సూచించారు. గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఏదైనా విపత్కర పరిస్థితులు సంభవిస్తే వెంటనే స్పందించే సినీ పరిశ్రమ ప్రస్తుతం ఎందుకు స్పందించడం లేదన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ కు 100 కోట్ల సహాయం చేసి ఆదుకోవాలని అన్నారు.

## జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్ వి కన్నన్ ని కలిసిన కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్

**- హిమాయత్ నగర్ డివిజన్ లో పెండింగ్లో ఉన్న పనులను వెంటనే పూర్తి చేయాలి**



**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 30:**
శనివారం రోజున హిమాయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్ జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్ వి కన్నన్ ని కలిసి హిమాయత్ నగర్ డివిజన్ లో పెండింగ్లో ఉన్న పనులను వెంటనే పూర్తి చేయాలని కోరుతూ వినతి పత్రాన్ని అందించడం జరిగింది.

## కొన్ని గ్రామాలలో లేని కులాల వారి ఓట్లు ఉన్నాయని వాటిని వెంటనే తొలగించాలని ఎంపీడీఓ కి, తహసీల్దార్ కి వినతిపత్రం ఇచ్చిన బిజెపి మండల అధ్యక్షులు జరుపుల విజయ్ నాయక్,



**యాచారం వెలుతురు ఆగస్టు 30:**
యాచారం మండలం లో ఉన్న 24 గ్రామ పంచాయతీ లలో చాలా గ్రామాలలో ఓట్లు ఒక వార్డ్ నుండి మరొక వార్డ్ కు జంప్ అయినాయని చాలా మంది ఇతర రాష్టాల వారి ఓట్లు కూడ ఉన్నాయని కొన్ని గ్రామాలలో లేని కులాల వారి ఓట్లు ఉన్నాయని వాటిని వెంటనే తొలగించాలని ఎంపీడీఓ గారికి తహసీల్దార్ గారికి వినతిపత్రం ఇచ్చిన బిజెపి మండల అధ్యక్షులు జరుపుల విజయ్ నాయక్, మాజి మండల అధ్యక్షులు తాంద్ర రవీందర్, గోగికర్ రమేష్, నడుకుడి కృష్ణ తదితరులు ఉన్నారు

## యూరియా కొరతపై బీజేపీ, బీఆర్ఎస్ కొత్త నాటకం

**- కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బద్నామ్ చేయాలని చూస్తున్నారు**
**- కేటీఆర్, హరీష్ లకు రైతుల గురించి మాట్లాడే నైతిక హక్కు లేదు**
**- కాంగ్రెస్ సీనియర్ నేత ఇందిరాశోభన్**

**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 30:**
యూరియా కొరతపై బీజేపీతో కలిసి బీఆర్ఎస్ కొత్త నాటకానికి తెరలేపిందని ఆరోపించారు కాంగ్రెస్ సీనియర్ నేత ఇందిరాశోభన్. తెలంగాణలో యూరియా కొరత సృష్టించి, కాంగ్రెస్ ప్రభుత్వానికి చెడ్డ పేరు తీసుకురావాలని చూస్తున్నారని మండిపడ్డారు. యూరియా కొరతకు కారణమైన కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీయడం మానేసి.. రాష్ట్రంలోని కాంగ్రెస్ సర్కార్ ను ఎందుకు బద్నామ్ చేస్తున్నారో కేటీఆర్, హరీష్ రావులే సమాధానం చెప్పాలన్నారు. రైతుల గురించి మాట్లాడే హక్కు వారికి



లేదన్నారు.
తెలంగాణలో యూరియా కొరత.. గత బీఆర్ఎస్ పాలనలోనూ అనేకమార్లు ఏర్పడిందని ఆమె గుర్తు చేశారు. 2018, 19, 20, 21, 2023లలో యూరియా కోసం రైతులు రాత్రింబవళ్లు పడిగాపులు కాసిన విషయాన్ని కేటీఆర్, హరీష్ రావులు జర గుర్తు తెచ్చుకోవాలన్నారు. 2019 సెప్టెంబర్ 5న మీ సొంత ఇలాక సిద్ధిపేట జిల్లా దుబ్బాకలో ఎల్లయ్య అనే రైతు.. యూరియా కోసం క్యూలైన్లో నిలబడి గుండెపోటుతో మరణించిన విషయాన్ని అప్పుడే మర్చిపోయారా అని ఇందిరా శోభన్ ప్రశ్నించారు. తమ హయాంలో అసలు యూరియా కొరతనే ఏర్పడలేదని బీఆర్ఎస్ నేతలు మాట్లాడడం నిజంగా సిగ్గుచేటన్నారు. తెలంగాణ ప్రభుత్వం 9.8 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా కోరగా.. ప్రణాళికా ప్రకారం 8.30 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా చేయాల్సి ఉండగా, కేవలం 5.62 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా మాత్రమే కేంద్ర ప్రభుత్వం సరఫరా చేసిందన్నారు ఇందిరాశోభన్. దీనివల్ల 2.69 (32%) లక్షల మెట్రిక్ టన్నుల యూరియా కొరత ఏర్పడిందన్నారు. ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా యూరియా నిల్వలు 0.40 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే ఉన్నాయని, ఈ దశలో 4.2 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అవసరం ఏర్పడిందన్నారు. రామగుండం ఫర్టిలైజర్స్ కార్పొరేషన్ లిమిటెడ్ 65 వేల మెట్రిక్ టన్నుల యూరియా కేటాయిస్తే, ఇందులో 24 వేల మెట్రిక్ టన్నులు మాత్రమే సరఫరా చేసి.. ఆగస్టు 14 నుంచి సెప్టెంబర్ ఒకటి వరకు షెడ్ డౌన్ కి వెళ్లిందన్నారు. దీనివల్ల 41వేల మెట్రిక్ టన్నుల యూరియా కొరత ఏర్పడిందన్నారు. ఇదే అదునుగా బీఆర్ఎస్ నేతలు.. రైతులను రెచ్చగొట్టడం సరికాదని ఆమె హితవు పలికారు. బీజేపీతో కలిసి బీఆర్ఎస్ చేస్తున్న డ్రామాలను యావత్ తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారని.. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆ పార్టీకి తగిన గుణపాఠం తప్పదని ఇందిరా శోభన్ జోస్యం చెప్పారు.

## పలు గ్రామాల ఓటర్ జాబితాలో అవకతవకలు



**రామన్నపేట వెలుతురు న్యూస్ ఆగస్టు 30**

మండలంలోని పలు గ్రామాల ఓటర్ జాబితాలో అవకతవకలు జరిగాయని, బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మార్వో లాల్ బహుదూర్ శాస్త్రి కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. పలు గ్రామాల్లో 20 సంవత్సరాల నుండి ఓటు హక్కు లేని వారికి బయట నివాసం ఉంటున్న వారికి గ్రామాలలో ఓటు హక్కు కల్పించడం జరిగింది. అలాగే ఒక వార్డులో ఉన్నటువంటి ఓటర్లను మరో వార్డుకు బదిలీ చేయడం ఒక కుటుంబంలోని ఓటర్లు పలు వార్డులలో ఉండడం. ఆరేడు సంవత్సరాల నుండి వివాహం అయినవారికి గ్రామాలలో ఓటు హక్కు ఉండడం, మరియు వారి అత్తగారింటి వద్ద కూడా ఓటు హక్కు ఉండడం, ఒక్కొక్క ఓటర్కు రెండు, మూడు ఓట్లు ఉండడం అర్హులైన వారికి ఓటు హక్కు లేకపోవడం, ఇలా చాలా గ్రామాలలో ఓటర్ జాబితా సక్రమంగా లేదని, కావున ఓటర్ జాబితాను సవరించి అనర్హులను ఓటర్ జాబితా నుండి తొలగించి, అర్హులందరికీ ఓటు హక్కు కల్పించాల్సిందిగా కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పోషబోయిన మల్లేశం, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కంభంపాటి శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ పున్న వెంకటేశం, సిరిపురం గ్రామ శాఖ అధ్యక్షుడు బండ శ్రీనివాస్ రెడ్డి, మండల అనుబంధ సంఘాల అధ్యక్షులు కోనూరు ముత్తయ్య, ఆవుల శ్రీధర్, నాయకులు పులిపలుపుల వీరస్వామి, ఎడ్ల రామచంద్రారెడ్డి, గడ్డం యాదగిరి, రమేష్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడంలో ప్రతీ ఒక్కరి సహకారం అవసరం.

- ఎంపీడీవో రాములు, ఏ ఎం ఓ జానీ ఆఫ్జన్



**రామన్నపేట వెలుతురు న్యూస్ ఆగస్టు 30**

శనివారం శ్రీహిందూ డిగ్రీ కళాశాల, రామన్నపేట లో మండల స్థాయి టీ ఎల్ ఎం మేళా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని సింగిల్ విండో చైర్మెన్ నంద్యాల బిక్షం రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ సిరిగిరెడ్డి మల్లారెడ్డి ప్రారంభించి ప్రదర్శన తిలకించారు..అనంతరం ముగింపు సమావేశానికి ఎంపీడీవో రాములు, ఏ ఎం ఓ జానీ ఆఫ్జన్, ముఖ్య అతిధులుగా హాజరయ్యి గెలుపొందిన విజేతలకు బహుమతులందించి మాట్లాడారు. ప్రభుత్వ ఉపాధ్యాయులు కృత్యాధార భోధనతో చక్కని బోధననందిస్తున్నారని, ప్రభుత్వ విద్య బలోపేతానికి ప్రతీ ఒక్కరు కృషిచేయాలని కోరారు. ఉపాధ్యాయులు కూడా తమ తమ పాఠశాలలలో విద్యార్థుల సంఖ్య పెరిగేలా ప్రయత్నించాలని కోరారు. మండల విద్యాధికారి గవ్వ జ్యోతి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో శ్రీ హిందూ కాలేజ్ ప్రిన్సిపాల్ భాస్కర్ రావు, కాంప్లెక్స్ హెచ్ఎం లు స్వామి, శేఖర్, శేషాచారి, రిసోర్స్ పర్సన్ లు యు. భిక్షమయ్య, బి .రాములు, పాల్వంచ హరికిషన్, ఎస్ ఏ రహీం, కోటేశ్వర్, అనిల్ కుమార్, కృష్ణ, శ్రీనివాస్ రావు, తదితరులు పాల్గొన్నారు. మండల విద్యాధికారి మండల ప్రజా పరిషత్ రామన్నపేట.

## అవినీతికి పాల్పడుతున్న హాస్టల్ వార్డెన్ల పై చర్యలు తీసుకోవాలి.

- **ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఉప్పల శాంతికుమార్. .**



**రామన్నపేట వెలుతురు న్యూస్ ఆగస్టు 30**

మండల కేంద్రంలోని ప్రభుత్వ ఎస్సి బాలికల వసతి గృహంలో అవినీతికి పాల్పడుతున్న వార్డెన్ పైన చర్యలు తీసుకోవాలని గతంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో కలెక్టర్ కి వినతిపత్రం అందజేశామని, ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పల శాంతి కుమార్ అన్నారు .గతంలో ప్రింటర్ ,కంప్యూటర్ పోయిందన్న ఆరోపణలతో ఏ ఎస్ డబ్ల్యు ఓ స్థాయిలో విచారణ కమిటీ వేసి దర్యాప్తు చేసిన విషయం తెలిసిందేనని ఉన్నట్టుండి నిన్న ఉదయం 6 గంటల నుండి హాస్టల్లో ఏసీబీ అధికారులు సోదాలు చేయడం చూస్తుంటే హాస్టల్ వార్డెన్ ఎంత అవినీతి చేసిందోనని అనుమానాలు వ్యక్తం అవుతున్నాయని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ ,బీసీ బాలుర మరియు బాలికల వసతి గృహాల్లో హాస్టల్ వార్డెన్లు అనేక అవకతవకలు చేస్తూ అవినీతికి పాల్పడుతున్నారని వారి అవినీతిపైన ఏఐఎస్ఎఫ్ జిల్లా కౌన్సిల్ ఆధ్వర్యంలో ఎస్సీ, ఎస్టి వెల్ఫేర్ డిపార్ట్మెంట్ ఆఫీసర్ కి, మరియు బీసీ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ ఆఫీసర్ కి, అనేకసార్లు ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో వారి అవినీతిపైన వ్రాతపూర్వకంగా ఫిర్యాదులు చేశామని, అయినా కూడా యెదేచ్ఛగా సమయపాలన పాటించకుండా రిజిస్టర్లు మెయింటెన్ చేయకుండా అవినీతికి పాల్పడుతున్న హాస్టల్ వార్డెన్లపైన చర్యలు తీసుకోవాలని,నిరంతరం ఉన్నతాధికారుల పర్యవేక్షణ జరగాలని జిల్లాలో అవినీతికి పాల్పడుతున్న,అధికారులను బయటికి తీసి, వారిని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు చిప్పలపల్లి వంశీ కుమార్ సిపిఐ జిల్లా నాయకులు ఎర్ర రమేష్ గౌడ్, నాయకులు దుబ్బాక గణేష్, కళ్లెం రామచందర్ తదితరులు పాల్గొన్నారు.

## మరో ఏడుగురు మావోల లొంగుబాటు

**ములుగు,ఆగస్ట్30( వెలుతురు):**

ములుగు జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్ సమక్షంలో శనివారం నిషేధిత సీపీఐ మావోయిస్టు పార్టీకి చెందిన ఏడుగురు సభ్యులు లొంగిపోయారు. జిల్లా పోలీసులు, సీఆర్పీఎఫ్ బెటాలియన్ అధికారులు ఆదివాసీ ప్రజల అభివృద్ధి, సంక్షేమం కోసం సంయుక్తంగా పోరు కన్నా ఊరు మిన్న - మన ఊరికి తిరిగి రండి' పేరిట అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, పోలీసు శాఖ కల్పిస్తున్న పునరావాస సదుపాయాల గురించి వివరిస్తున్నారు. వీటి గురించి తెలుసుకున్న నిషేధిత మావోయిస్టు పార్టీలో వివిధ హోదాలలో పనిచేస్తోన్న నలుగురు మహిళలు సహా ఏడుగురు సభ్యులు నక్సలిజాన్ని విడిచిపెట్టి ప్రశాంతమైన జీవితం గడపాలనే ఉద్దేశంతో ఎస్పీ ఎదుట లొంగిపోయారు. వీరిలో ఏరియా కమిటీ- సభ్యుడు(ఆఈః) తాటి ఉంగి, ముగ్గురు పార్టీ సభ్యులు కొడ్మే సుక్కు, పోడి భీమ్, కుంజం వరలక్ష్మి, పద్మం మరో ఇద్దరు ఉన్నారు.

# రామన్నపేట మండల వ్యాప్త ప్రజా సమస్యలపై అధికార యంత్రాంగం దృష్టి కేంద్రీకరించాలి

- **సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్.**
- **మండల వ్యాప్త ప్రజా సమస్యలపై సిపిఎం ఆధ్వర్యంలో తహసిల్దార్ కార్యాలయం ముందు మహాధర్నా.**



**రామన్నపేట వెలుతురు న్యూస్ ఆగస్టు 30**

మండల వ్యాప్తంగా అపరిష్కృతంగా పేరుకుపోయిన ప్రజా సమస్యల్ని వెంటనే పరిష్కరించి ప్రభుత్వ యంత్రాంగం ప్రత్యేక చొరవ చూపాలని, సిపిఎం జిల్లా కార్యదర్శి ఎం డి జహంగీర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిపిఎం ఆధ్వర్యంలో ఇటీవల పోరు యాత్ర పేరుతో గ్రామాల్లో సర్వే నిర్వహించి గ్రామపంచాయతీ కార్యాలయాల ముందు ఆందోళన



నిర్వహించి అనంతరం ఈరోజు స్థానిక తహసిల్దార్ కార్యాలయం ముందు మండల వ్యాప్తంగా ప్రజలతో సమీకరణ చేసి మహా ధర్నా నిర్వహించడం జరిగింది. అనంతరం తహసీల్దార్ లాల్ బహదూర్ కు వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ ధర్నా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జహంగీర్ మాట్లాడుతూ పాలకుల చిన్న చూపుకు, ప్రభుత్వ అధికార యంత్రాంగం నిర్లక్ష్యానికి రామన్నపేట నిలువెత్తు నిదర్శనం అని అన్నారు. గత కాలం నుండి దీర్ఘకాలికంగా అనేక సమస్యలు పేరుకుపోయినా ఏ ఒక్కటి పరిష్కారం చేయడం లేదని గ్రామాల్లో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్న పాలకులు పెడ చెవిన పెట్టడం సరికాదని అన్నారు. మండలంలో అన్ని గ్రామాల్లో ప్రధాన రోడ్లు ధ్వంసమై అస్తవ్యస్తంగా మారి ప్రయాణాలు నరక కూపంగా మారుతున్నాయని అన్నారు. ప్రభుత్వాసుపత్రిని వంద పడకలుగా మారుస్తామని హామీ తప్ప అమలయింది, లేదన్నారు. జిల్లా కలెక్టర్ పర్యవేక్షణ ప్రచార ఆర్భాటంగా మిగిలిపోయింది. తప్ప పరిష్కారం చూపలేదని అన్నారు. మండలంలో ఏ ఒక్క గ్రామానికి బస్సు సౌకర్యం లేదని బస్సులో రాక విద్యార్థులు విద్యకు దూరమవుతున్నారని వాపోయారు. గత ఐదు సంవత్సరాల నుండి ఏ ఒక్కరికి నూతన పెన్షన్ అందలేదని అనేకమంది పెన్షన్ అందక ఎదురుచూస్తున్నారని, అర్హులైన పేదలకు రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని అన్నారు. ధర్మారెడ్డి పల్లి, పిలాయిపల్లి కాలువలో భూములు కోల్పోయిన రైతులకు ఇప్పటికీ నష్టపరిహారం అందలేదని వెంటనే వారిని గుర్తించి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ అధికారులు రైతులకు అందుబాటులో ఉండి పంట సంరక్షణ పై అవగాహన కల్పించాలని అన్నారు. రామన్నపేట ను నియోజకవర్గంగా పునర్నిర్మించాలని, డివిజనల్ స్థాయి ప్రభుత్వ ఆఫీసులో తరలిపోకుండా చూడాలని అన్నారు. మండలంలో అనేక గ్రామాల్లో ఉన్న సమస్యలను ఎప్పటికప్పుడు అధికారుల దృష్టికి తీసుకెళ్లిన దరఖాస్తులు తీసుకోవడం పక్కకు పెట్టడమే అవుతుంది. తప్ప పరిష్కారానికి అధికార యంత్రాంగం చొరవ చూపడం లేదని, ప్రజా సమస్యల పట్ల నిర్లక్ష్యంగా వివరిస్తున్న అధికారుల తీరు సరైన కాదని వెంటనే ప్రజా సమస్యలు పరిష్కరించకపోతే సిపిఎం ఆధ్వర్యంలో గ్రామాల్లో ప్రజల్ని సమీకరించి మండల కేంద్రంలో మరో మహా పోరాటం నిర్వహిస్తామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు జల్లెల పెంటయ్య, మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, జిల్లా కమిటీ సభ్యులు బల్గురి అంజయ్య,వనం ఉపేందర్, మండల కార్యదర్శి వర్గ సభ్యులు కూరెళ్ళ నరసింహ చారి, బోయిని ఆనంద్, కందుల హనుమంతు, జంపాల అండాలు, మండల కమిటీ సభ్యులు మీర్ ఖాజా అలీ, గన్నెబోయిన విజయభాస్కర్, భావండ్లపల్లి బాలరాజు, నాగటి ఉపేందర్, గొరిగే సోములు, ఎండి రషీద్, వేముల సైదులు, బొడిగె రజిత, తొలుపునూరి శ్రీనివాస్, ఆవనగంటి నగేష్, మేడి గణేష్, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు గంటపాక శివకుమార్, శాఖ కార్యదర్శులు మునికుంట్ల లెనిన్,తాళ్లపల్లి జితేందర్,గోగు లింగస్వామి, కూనూరు మల్లేశం, గంగాదేవి మల్లేశం, పావిరాల మత్స్యగిరి, కొమ్ము అంజమ్మ, జోగుల ధనలక్ష్మి, గంటపాక శ్రీకృష్ణ, పాశం రాంరెడ్డి, ఆముద ఆంజనేయులు, గుండాల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## మునుగోడు జిల్లా సహకార బ్యాంకు (డిసిసిబి) ఆధ్వర్యంలో రైతులకు అక్షరాస్యత మరియు నగదు రహిత లావా దేవిలపై అవగాహణ సదస్సు

- **నగదు రహిత లావాదేవీలపై అవగాహణ**
- **సైబర్ నేరాలపై రైతులకు జరిగే నష్టం**
- **క్రాప్ లోన్స్ మరియు మార్టిగేజ్ లోన్స్ మంజూరీ**
- **గోల్డ్ లోన్ పై అవగాహణ**
- **సహకార బ్యాంకు ద్వారా మహిళా సంఘాలకు లోన్స్ , ఇంటిపై లోన్స్**
- **ఇతరత్రా వాటిపై అవగాహన సదస్సు పై నిర్వహణ**





**మునుగోడు వెలుతురు ఆగస్టు 30:**

మండల కేంద్రములోని సహకార బ్యాంకు వారి ఆద్వర్యంలో రైతు అవగాహణ సదస్సు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయ ఆవరణం మునుగోడులో ఏర్పాటు చేసి రైతులకు అక్షరాస్యత మరియు నగదు రహిత లావా దేవిలపై అవగాహన సదస్సు నిర్వహించారు ఈ సందర్భంగా బ్యాంకు మేనేజర్ దీప్తి మాట్లాడుతూ రైతులకు నగదు రహిత లావాదేవీలపై అవగాహన కల్పించారు. అలాగే రైతులకు బ్యాంకు ద్వారా సంఘం ద్వారా రైతులకు అందించే స్వల్పకాలిక రుణాల పై కేంద్ర ప్రభుత్వం అందిచే ఇన్సూరెన్స్ పై అవగాహణ కల్పించారు.అదేవిధంగా స్వల్పకాలిక అప్పుపై వర్తించే 3% ఇంట్రెస్ట్ మాఫీ గురించి సక్రమముగా వడ్డీలు కట్టిన రైతులకు వర్తిస్తుందని అదేవిధంగా 10 నిమిషలలో గోల్డ్ లోన్ మంజూరీ చేయుట గురించి మరియు కొత్తగా ఇల్లు నిర్మాణమునకు మరియు ఇల్లు కట్టిన వారికి కూడా భూమి తనఖా పెట్టుకొని తక్కువ వడ్డీకే సులభ తరముగా మరియు తక్కువ డాక్యుమెంటేషన్ తో ఋణ సౌకర్యం కల్పిస్తున్నామని అన్నారు.అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం అందిచే ప్రమాద బీమా పథకం అమలు విధానం ఖాతాదారులకు మరణించిన యెడల వారి కుటుంబమునకు 2 లక్షల వరకు ప్రమాద బీమా వర్తింపు చేస్తుందని ప్రతి ఒక్కరూ ఈ అవకాశమును వినియెగించుకోవాలని అన్నారు. మునుగోడు మండల రైతులు ఇట్టి అవకాశాలనూ వినియెగించుకొని లబ్ధిపొందాలని కోరారు. సైబర్ నేరాలపై జరిగే మోసలపై త్లియాలి వ్యక్తులు మోసపూరిత వాగ్దానలపై తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు వస్తాయని మరియు బ్యాంకు వారమని ఓటిపి కావాలని అడిగితే చెప్పవద్దని వారు తెలిపారు. ఇతర ఏమైన సలహాలు సూచనల కొరకు బ్యాంకు బ్రాంచ్ మునుగోడు నందు సప్రదిందించగలరని అన్నారు.ఈ కార్యక్రమంలో బ్యాంకు సుపర్వేజర్ నరేశ్ సంఘ కార్యదర్శి పాలకురి సుఖేందర్ సంఘ సిబ్బంది అశోక్ రెడ్డి, పురుషోత్తం, స్వామినాధ్, లింగస్వామి, శేఖర్, రాకేశ్, మండల రైతులు తదితరులు పాల్గొన్నారు.

## వాగులో నుంచి వ్యక్తిని కాపాడిన ఎస్ డి ఆర్ ఎఫ్, పోలీస్ సిబ్బంది.

- ధన్యవాదాలు తెలిపిన లక్ష్మాపురం గ్రామస్తులు





**రామన్నపేట వెలుతురు న్యూస్ ఆగస్టు 30**

లక్ష్మాపురం గ్రామం రామన్నపేట మండలనికి చెందిన కానుకుంట్ల మత్యగిరి S/o యాదయ్య , వయస్సు: 24సం, కులం: మాదిగ, వృత్తి: ట్రాక్టర్ డ్రైవర్ అను అతను నిన్న సాయంత్రం అందాజా 07.00 గంటల సమయం లో లక్ష్మాపురం గ్రామ శివారు లో ఉన్న మూసి బ్రిడ్జి మీద నుండి త్రాగిన మైకంలో తనంతట తానుగా దూకగా విషయం తెలుసుకున్న రామన్నపేట పోలీసు వారు వెంటనే మూసి బ్రిడ్జి దగ్గరికి వెళ్ళి రెస్క్యూ ఆపరేషన్ ఎస్ డి ఆర్ ఎఫ్ సిబ్బంది తో కలిసి రెస్క్యూ ఆపరేషన్ చేసి అతనిని జాగ్రతగా బయటకు తీయడం జరిగింది. ఇట్లు డి. నాగరాజు రామన్నపేట పోలీస్ స్టేషన్.

## గణేష్ ఘనంగా పూజ కార్యక్రమం



**మునుగోడు వెలుతురు ఆగస్టు 30:**

మునుగోడు మండల కేంద్రంలోని చండూర్ రోడ్డు లో ఉన్న వినాయక పూజ కార్యక్రమం చేసిన మోక్షశ్రీ టీఫీన్ సెంటర్ యజమాని భాస్కర్ దంపతులు హర్షవర్ధన్. మోక్ష శ్రీ. లచ్చయ్య కుటుంబ సభ్యులు మరియు కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ట్ అండ్ స్మార్ట్ ప్లే స్కూల్ లో ఘనంగా గణపతి నవరాత్రి ఉత్సవాలు


- **భక్తి ప్రపత్తులతో సాంస్కృతిక కార్యక్రమాలు**

**తూప్రాన్, వెలుతురు ఆగస్టు, 30:**

తూప్రాన్ పట్టణంలోని ఆర్ట్ అండ్ స్మార్ట్ ప్లే స్కూల్ లో గణపతి నవరాత్రి ఉత్సవాలు భక్తి ప్రపత్తులతో ఘనంగా నిర్వహిస్తున్నారు. చిన్నారి విద్యార్థి – విద్యార్థినులు కోలాహలంగా పాల్గొని పాఠశాల ప్రాంగణాన్ని పండుగ వాతావరణంతో నింపేశారు. "గణపతి బప్పా మోరియా.. అగా లడ్డు కాలియా.." అంటూ చేసిన జైకారాలతో వేదిక మారుమోగింది. విద్యార్థులు సంప్రదాయ వేషధారణలో నృత్యాలు, గణపతి పాటలు, శ్లోకాలు, భక్తి గీతాలతో అందరినీ అలరించారు. భక్తి ప్రపత్తులతో కూడిన ఈ సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించిన తల్లిదండ్రులు ఎంతో ఆనందం వ్యక్తం చేశారు. చిన్నారుల ప్రతిభ చూసి గర్వంగా ఉందని, ఇలాంటి ఉత్సవాలు పిల్లల్లో భక్తి భావనతో పాటు సంస్కృతిపట్ల ఆసక్తిని పెంపొందిస్తాయని వారు అభిప్రాయపడ్డారు. పాఠశాల నిర్వాహకులు సైనతు హూసేన్ మాట్లాడుతూ, సంప్రదాయ ఉత్సవాల ద్వారా చిన్నారులకు మానవ విలువలు, సాంస్కృతిక వారసత్వం స్ఫూర్తి కలుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సైనతు హుస్సేన్, శిరీష, రమాదేవి మౌనిక షకీలా తదితరులు పాల్గొన్నారు.




## వినాయక పూజ చేసిన మాదగోని నరేందర్ గౌడ్ లక్ష్మీ దంపతులు



**మునుగోడు వెలుతురు ఆగస్టు 30:**

మునుగోడు మండల కేంద్రంలోని హనుమాన్ నగర్ కాలనీ మూడు రోజు పూజ కార్యక్రమం చేసిన బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మాదగోని నరేందర్ గౌడ్ లక్ష్మీ దంపతులు కమిటీ సభ్యులు కదారి రమేష్ .ఏరుకొంద నాగరాజు. చింతకాయల శివరాజు. పండు. శివ.ధన్ సాగర్.ప్రసాద్.బిల్ల.పూజరి మునుగాల శ్రీనివాస్ చారి. మహిళాలు.తదితరులు పాల్గొన్నారు

## ప్రతి పేదోడికి సన్నబియ్యం పంపిణి చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం.....!

**- కాంగ్రెస్ ఇంచార్జ్ డాక్టర్ ఏ. చంద్రశేఖర్ ఆదేశాల మేరకు కార్డులు పంపిణి**

**- లబ్ధిదారులకు రేషన్ కార్డులు పంపిణి చేసిన కాంగ్రెస్ పార్టీ వార్డు ఇంచార్జి మొహమ్మద్ గౌస్**



**జహీరాబాద్ వెలుతురు ఆగష్టు 30:**
అర్హులైన ప్రతి ఒక లబ్దిదారులకు రేషన్ కార్డు మంజూరు చేసి వారిని అదుకోవడమే రాష్ట్రంలోని అధికార కాంగ్రెస్ పార్టీ ధ్యేయం అని, దేశంలో పాలిస్తున్న బీజేపీ రాష్ట్రల పాలనలో ఎక్కడలేని సన్నబియ్యం తెలంగాణ రాష్ట్రంలో ఇస్తున్నారని మొహమ్మద్ గౌస్ అన్నారు. శుక్రవారం నాడు పట్టణంలోని ఫయాజ్ నగర్ కాలనిలో నూతనంగా మంజూరు అయిన రేషన్ కార్డులను మాజీ మంత్రి డా చంద్రశేఖర్ ఆదేశాల మేరకు నాయకులతో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్యక్రమం అర్హులందరికీ రేషన్ కార్డులు పంపిణీ ఎన్నికల సమయంలో ఇచ్చిన వాగ్దానానికి లోబడి నిలబెట్టుకున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్నారు.బలహీన వర్గాలకు ఏ స్కీమ్ వచ్చిన దానికి బేస్ రేషన్ కార్డు అవసరం ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మాయకులు రామచందర్ గౌడ్,జావిద్,ఆరిఫ్ తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ నిమజ్జన ఏర్పాట్లను ప్రత్యేక్షంగా పర్యవేక్షించిన ఎంపీ సురేష్ కుమార్ శెట్కార్

**- డా..ఏ.చంద్రశేఖర్, మాజీ మంత్రి, జహీరాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్..**



**జహీరాబాద్ వెలుతురు ఆగష్టు 30:**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మండలం మరియు పట్టణంల గణేష్ నిమజ్జనానికి సంభందించిన కార్యక్రమాల ఏర్పాట్లను జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ శెట్కార్, మాజీ మంత్రి, జహీరాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ డాక్టర్ ఏ. చంద్రశేఖర్ లతో కలిసి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా వారు ఉత్సవానికి ప్రధాన రహదారులు, మండలంలోని కొత్తూరు నారింజ ప్రాజెక్ట్, దాని సమీపంలో ఉన్న విద్యుత్ స్తంభాలకు విద్యుత్ దీపాలను వెంటనే జతచేసి, నారింజ ప్రాజెక్ట్ సమీపంలో నిమజ్జన కార్యక్రమం కోసం సి.సి.టీవీ కెమెరాలను ఏర్పాటు చేసి,నిమజ్జన కార్యక్రమానికి ఎలాంటి ఇబ్బందులు రాకుండా అన్ని శాఖల అధికారులకు వెనువెంటనే పనులను పూర్తిచేయాలని ఆదేశించారు. అనంతరం అల్గోల్ బైపాస్ నుండి ఆలనా ప్రధాన రోడ్డు మార్గము వరకు జరుగుతున్న మరమ్మత్తుల పనులను తొందరగా పూర్తి చేయాలని అధికారులను సూచించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు హన్మంత్ రావ్ పాటిల్, శ్రీనివాస్ రెడ్డి, మాక్సూద్ అహ్మద్, నరసింహా రెడ్డి, పట్టణ అధ్యక్షులు కండేం.నర్సింలు, కాంగ్రెస్ నాయకులు ఖాజా, శుక్లవర్ధన్ రెడ్డి, షాకిర్ అలీ, మొయిజ్, గౌస్, ఏ.యం.సి డైరెక్టర్ వంశీ రాజ్, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు నరేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో విద్యావంతులకు అధిక స్థానాలు కేటాయించాలి

**- పార్టీ కోసం కష్టపడిన యువతకు పెద్దపీట వెయ్యాలి...**

**- న్యాల్కల్ మండల యువజన కాంగ్రెస్ నాయకులు మొహమ్మద్ జహీర్...**



**జహీరాబాద్ వెలుతురు ఆగష్టు 30:**
స్థానిక సంస్థల ఎన్నికల్లో విద్యావంతులకు అధిక స్థానాలు కేటాయించి, కాంగ్రెస్ పార్టీ కోసం గట్టిగా పనిచేసిన యువతకు పెద్దపీట వేయాలని న్యాల్కల్ మండల యువజన కాంగ్రెస్ నాయకులు మొహమ్మద్ జహీర్ కాంగ్రెస్ అధిష్టానంతో విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా మొహమ్మద్ జహీర్ మాట్లాడుతూ రాబోయే రోజుల్లో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో యువతకు అధిక ప్రాధాన్యత ఇచ్చి ఎంపిటిసి, జడ్పిటిసి, ఎంపిపి, వైస్ ఎంపిపిలుగా యువత, ఉన్నత విద్యావంతులకు ఎక్కువ మందికి అవకాశం ఇవ్వాలని, గతంలో పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు పార్టీని నమ్మికొని పనిచేసే వారికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని, దేశ ప్రతిపక్ష నాయకులు, మాజీ పార్టీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ గారి అడుగుజాడల్లో నడిచి యువత, పార్టీ కోసం అంకితభావంతో పనిచేసే వారిని గుర్తించి అందలం ఎక్కించాలని కాంగ్రెస్ పార్టీ అధిష్టానంతో విజ్ఞప్తి చేశారు.

## అల్గోల్ రోడ్డు మరమ్మత్తు పనులు ప్రారంభం

**- మరమ్మత్తుల కొరకు కృషి చేసిన తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేట్ చైర్మన్ యన్.గిరిధర్‌రెడ్డి...**

**జహీరాబాద్ వెలుతురు ఆగష్టు 30 :**



సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ బై పాస్ అల్గోల్ చౌరస్తా నుండి అల్లానా కర్మాగారం మీదుగా పాడై ఉన్న ప్రధాన రహదారిని శుక్రవారం రోజున తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్.గిరిధర్ రెడ్డి పరిశీలించారు. గుంతలతో ఉన్న రహదారిని చూసి వెంటనే ఆర్ అండ్ బి ఎస్ సి తో మాట్లాడి వెంటనే మరమ్మత్తుల పనులు చేపట్టాలని ఆదేశించడంతో మరమ్మత్తుల పనులు శనివారం ప్రారంభమయ్యాయి. తక్షణమే రోడ్డు మరమ్మత్తు పనులు ప్రారంభం కావడం పట్ల స్థానికులు, ప్రయాణికులు సంతోష వ్యక్తం చేస్తున్నారు. ఇట్టి మరమ్మత్తుల కోరకు కృషి చేసిన తెలంగాణ సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్.గిరిధర్‌రెడ్డికి స్థానికలు కృతజ్ఞతలు తెలయజేశారు.



## చదువుతోపాటు సాధారణ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి...!

**- దిగ్వాల్ జెడ్పిహెచెస్ పాఠశాలలో విద్యార్థులకు చట్టాలపై అవగాహన సదస్సు...**

**- సీనియర్ సివిల్ జడ్జి, మండల లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్ జి. కవిత దేవి**



**జహీరాబాద్ వెలుతురు ఆగష్టు 30:**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మండల లీగల్ సర్వీసెస్ కమిటీవారి ఆధ్వర్యంలో దిగ్వాల్ జెడ్పిహెచెస్ పాఠశాలలో విద్యార్థులకు చట్టాలపై అవగాహన సదస్సును సీనియర్ సివిల్ జడ్జి, మండల లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్ జి. కవిత దేవి నిర్వహించి విద్యార్థులకు ముఖ్యమైన అంశాలపై అవగాహన కల్పించారు. మొదట న్యాయమూర్తి ఎన్ సి సి క్యాడేట్ గౌరవ వందనం స్వీకరించారు. తరువాత సమావేశంలో మాట్లాడుతూ ప్రతీ విద్యార్థినులు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, పెద్దలను గౌరవించాలని, చక్కగా చదువుకోవాలని, చదువుతోపాటు సాధారణ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. విద్యార్థి దశ చాలా కీలకమైనదని, విద్యార్థులందరు కస్టపడి కాకుండా ఇష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు. విద్యార్థులు నిత్యజీవితంలో చిన్న చిన్న సమస్యలు ఎదుర్కోకుండ ఉండడానికి, ఒకవేళ సమస్యలు ఎదురైతే వాటిని అధిగమించడానికి చట్టాలు తొడ్పాడుతాయని సూచించారు. బాలికల పట్ల, మహిళల పట్ల ఎవరైనా దురుసుగా ప్రవర్తించిన, వారు కఠిన శిక్షలకు లోనవుతారనితెలియ జేశారు. కార్యక్రమంలో బాలల హక్కులు, మోటార్ వాహనాల చట్టం, బాలకార్మిక నిర్మూలన చట్టం, బాల్య వివాహ నిరోధక చట్టం, జువైనెల్ జస్టిస్ యాక్ట్, సైబర్ క్రైమ్స్, ఉచిత న్యాయసేవా సహాయంపై విద్యార్థులకు తెలియజేసారు. విద్యార్థులందరూ చట్టాలను గౌరవిస్తూ, అవసరమైతే తోటివారికి తెలియజెప్పాలని సూచించారు. మీ చుట్టు బాల్య వివాహ బాధితులు, బాల కార్మికులు ఎక్కడైనా ఉన్నట్లు గుర్తిస్తే 1098 కి ఫోన్ ద్వారా తెలుపవచ్చని సూచించారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలియజేసారు. ఏ సమాచారం గురించి తెలుసుకోవాలనుకున్న మండల లీగల్ సర్వీసెస్ కమిటీ కార్యాలయంను సంప్రదించవచ్చని తెలిపారు. కార్యక్రమంలో న్యాయవాది విద్యాసాగర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఇంచార్జి ఎం.ఈ.వో జాకిర్ హుస్సేన్, లీగల్ సర్వీసెస్ సిబ్బంది, పారాలీగల్ వాలంటీర్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మన పాఠశాల -మన ఆత్మగౌరవం పోస్టర్ ఆవిష్కరణ

**మెదక్ టౌన్ వెలుతురు ఆగష్టు 30:**
మెదక్ జిల్లా విద్యాశాఖ అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్( ఏ ఎం ఓ) సుదర్శనమూర్తి చేతుల మీదుగా "మన పాఠశాల -మన ఆత్మగౌరవం" పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా తపస్ మెదక్ జిల్లా అధ్యక్ష ,ప్రధాన కార్యదర్శులు జిడ్డి ఎల్లం, చల్లా లక్ష్మణ్ లు మాట్లాడుతూ విద్యార్థులలో ఉన్నతమైన విలువలని పెంపొందించడానికి, మరియు దేశం పట్ల భక్తిని,పాఠశాల ఆస్తులను విద్యార్థులు తమ సొంత ఆస్తులుగా భావించాలని, వారిలో విలువలతో కూడిన వ్యక్తిత్వాన్ని పెంపొందించడానికి సెప్టెంబర్ 1న దేశవ్యాప్తంగా 15 లక్షల పాఠశాలల్లో "మన పాఠశాల - మన ఆత్మగౌరవం" విద్యార్థుల చేత ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని వారన్నారు. తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం మెదక్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని అన్ని పాఠశాలల్లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడానికి జిల్లా శాఖ సన్నాహాలు చేస్తుందని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో తపస్ నాయకులు మాధవరెడ్డి, నాగిరెడ్డి, సంతోష్ కుమార్, సతీష్, దుర్గ ప్రసాద్, శ్రీలత తదితరులు పాల్గొన్నారు



## మల్కాజిగిరి డివిజన్ డిప్యూటీ డిస్ట్రిక్ట్ మెడికల్ , హెల్త్ ఆఫీసర్ డాక్టర్ గోపిరెడ్డి శోభా రాణి రిటైర్మెంట్ సందర్భంగా ఘనంగా వీడ్కోలు




**మల్కాజిగిరి వెలుతురు ఆగష్టు 30:**
మల్కాజిగిరి డివిజన్ డిప్యూటీ డిస్ట్రిక్ట్ మెడికల్ , హెల్త్ ఆఫీసర్‌గా పనిచేసిన డాక్టర్ గోపిరెడ్డి శోభా రాణి, శనివారం ప్రభుత్వ సేవ నుండి రిటైర్ అయ్యారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సి. ఉమా గౌరి ఆధ్వర్యంలో ఆరోగ్య, వైద్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ అధికారులు ఘనంగా వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం అంతయ్యపల్లి సమగ్ర జిల్లా కార్యాలయ సముదాయంలోని జిల్లా వైద్య ఆరోగ్య కార్యాలయం సమావేశ




మందిరంలో జరిగింది. వీడ్కోలు సభలో మాట్లాడిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సి. ఉమా గౌరి, డాక్టర్ గోపిరెడ్డి శోభా రాణి మరియు ఆమె భర్తను పూలమాల మరియు శాలువాతో సన్మానించారు. మల్కాజిగిరి డివిజన్‌లో తెలంగాణ ప్రభుత్వ ప్రతిష్ఠాత్మక ఆరోగ్య సంక్షేమ కార్యక్రమాలను విజయవంతంగా అమలు మరియు పరివేక్షణ చేయడంలో డా శోభా రాణి గారికి విశేష కీర్తి దక్కిందని పేర్కొన్నారు. దాదాపు 25 సంవత్సరాలపాటు వైద్య మరియు ఆరోగ్యశాఖలో వివిధ హోదాలలో సేవలందించి, సివిల్ అసిస్టెంట్ సర్జన్‌గా ప్రారంభించి చివరకు డిప్యూటీ డిస్ట్రిక్ట్ మెడికల్ , హెల్త్ ఆఫీసర్ హోదా వరకు ఎదిగారని గుర్తు చేశారు. దక్షతా శిక్షణలో నైపుణ్యం, అధికారుల – సిబ్బంది మార్గదర్శకత్వం వలన, దాదాపు ప్రతి వైద్యాధికారి మరియు నర్సింగ్ సిబ్బంది ఆమె శిక్షణలో భాగం అయ్యారని, వైద్య రంగంలో శిక్షణ మరియు సేవా ప్రామాణికతకు ఒక గొప్ప వారసత్వాన్ని విడిచిపెట్టి వెళ్తున్నారని ప్రసంగించారు. ఆమె విశేష సేవలకు గుర్తింపుగా, హైదరాబాద్‌లో జరిగిన తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలలో ఉత్తమ వైద్య అధికారి అవార్డు మరియు రూ. 50,000/- నగదు బహుమతి అందుకున్నారు. అంతేకాకుండా, ఉత్తమ డిప్యూటీ డిస్ట్రిక్ట్ మెడికల్ , హెల్త్ ఆఫీసర్ అవార్డును రెండుసార్లు అందుకున్నారు అని గుర్తు చేశారు. అధికారులు, సిబ్బంది ఆమెను సన్మానించి, రిటైర్మెంట్ అనంతర జీవితానికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిస్ట్రిక్ట్ మెడికల్ , హెల్త్ ఆఫీసర్ కీసరా డివిజన్ డాక్టర్ సత్యవతి, ప్రోగ్రాం ఆఫీసర్లు – డాక్టర్ మల్లేశ్వరి, డాక్టర్ గీత, డాక్టర్ చంద్రకళ, డాక్టర్ వినోద్, డాక్టర్ కౌశిక్, ఆఫీస్ సూపరింటెండెంట్ మొహమ్మద్ సలీమ్, శ్రీమతి మంజులా రెడ్డి (ఎన్‌హెచ్ఎం) తదితర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.




## రోడ్డు ప్రమాదాల నివారణ అందరి బాధ్యత

### - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 30**
రోడ్డు ప్రమాదాల నివారణ అందరి బాధ్యత అని, ప్రతి ఒక్కరు రోడ్డు భద్రతా నియమాలు ఖచ్చితంగా పాటించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో డి.సి.పి. ఎ.భాస్కర్, బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్ లతో కలిసి రెవెన్యూ, పోలీసు, రవాణా, రోడ్లు-భవనాలు శాఖ, జాతీయ రహదారుల సంస్థ అధికారులు, ఆర్.టి.సి. అధికారులు, మున్సిపల్ కమీషనర్లు, వైద్య ఆరోగ్యశాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రహదారులపై ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని, ప్రమాదాలు జరిగే ప్రాంతాలు (బ్లాక్ స్పాట్) లను గుర్తించి వాహనదారులకు తెలిసే విధంగా సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని తెలిపారు. రహదారులపై పశువుల వల్ల జరిగే ప్రమాదాలను నివారించేందుకు పశువులను తరలించేందుకు జిల్లా కేంద్రంలో గోశాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడపడం, రోడ్డు భద్రతా నిబంధనలు ఉల్లంఘించడంపై కఠిన చర్యలు తీసుకోవాలని, మద్యం సేవించి వాహనం నడుపుతూ 2వ సారి పట్టుబడితే లైసెన్స్ రద్దు చేయాలని తెలిపారు. భవనాలలో సెల్లార్ ను పార్కింగ్ కోసం మాత్రమే వినియోగించాలని, అద్దెకు ఇవ్వకూడదని తెలిపారు. జాతీయ రహదారి 63కి ఇరువైపులా షోల్డర్లు, వంతెనలు, కల్వర్టులకు పెయింటింగ్, క్రాస్-డ్రైనేజ్ వ్యవస్థ, నాలుగు వరుసల కాన్ఫిగరేషన్ నవీకరణ అంశాలపై పర్యవేక్షించాలని



తెలిపారు. మూలమలుపులు, వేగనిరోధకాలు, వేగ పరిమితి, యు - టర్న్, ఇతర సూచికలను ఏర్పాటు చేసి వాహనదారుల రక్షణకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. రహదారుల మరమ్మత్తులు జరిగే ప్రాంతాలలో సూచిక బోర్డుల ఏర్పాటు, ప్రమాదాల నియంత్రణలో భాగంగా విస్తృతస్థాయి తనిఖీలు చేపట్టాలని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, కారు, ఇతర వాహనచోదకులు సీట్ బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లాలో అవసరం ఉన్న ప్రాంతాలను గుర్తించి వాహనాల వేగ నియంత్రణ, సూచిక బోర్డులు, రేడియమ్స్, లైటింగ్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని, ఈ క్రమంలో అవసరమైన అటవీ అనుమతులు పొందాలని తెలిపారు. జిల్లాలోని జన్నారం మండలం పొనకల్, శ్రీరాంపూర్ ఆర్.టి.సి. బస్టాండ్ లో బస్సులు రోడ్డుపై నిలుపడంతో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని, బస్టాండ్ లోపలికి వెళ్ళి వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. మంచిర్యాల పట్టణం, మందమర్రి మండల కేంద్రం లోని రైల్వే ఫ్లై ఓవర్ బ్రిడ్జిల వద్ద రోడ్లపై కూరగాయల విక్రయం ద్వారా వాహన రాకపోకలకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు, మంచిర్యాల, బెల్లంపల్లి ఎ.సి.పి.లు ప్రకాష్, రవికుమార్, జిల్లా రవాణా అధికారి సంతోష్ కుమార్, రోడ్లు-భవనాలు, జాతీయ రహదారుల సంస్థ అధికారులు, మున్సిపల్ కమీషనర్లు, పోలీసు శాఖల అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# భక్తి మార్గం తోనే శాంతి

- మంచిర్యాల ఆర్డీఓ శ్రీనివాసరావు



**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 30**

మంచిర్యాల జిల్లా కేంద్రంలోనీ అంజనీ పుత్ర చైర్మన్ గుర్రాల శ్రీధర్ ఆధ్వర్యంలో గణనాథుని దర్శించుకున్న మంచిర్యాల ఆర్డీఓ శ్రీనివాసరావు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....భక్తి మార్గం తోనే సమాజం లో శాంతి, సౌభ్రాతృత్వం నెలకొంటుందని మంచిర్యాల ఆర్డీఓ శ్రీనివాసరావు అన్నారు. శనివారం జిల్లా కేంద్రం లో నీ వంద ఫీట్ల రోడ్డు లో గల అంజనీ పుత్ర సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన గణ నాథునికి మంచిర్యాల ఆర్డీఓ శ్రీనివాసరావు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం 3000మందికి పైగా అన్నదాన కార్యక్రమం స్వయంగా వడ్డించి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ సమాజం లో ప్రతీ ఒక్కరూ భక్తి మార్గం లో పయనించి సమాజంలో మార్పు తీసుకు రావాలన్నారు అంజనీ పుత్ర సంస్థ చైర్మెన్ గుర్రాల శ్రీధర్, మేనేజింగ్ డైరెక్టర్ పిల్లి రవి నీ అభినందించారు. మార్పు తీసుకు రావాలన్నారు అంజనీ పుత్ర సంస్థ చైర్మెన్ గుర్రాల శ్రీధర్, మేనేజింగ్ డైరెక్టర్ పిల్లి రవి మాట్లాడుతూ సమాజ సేవ కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో అంజనీ పుత్ర సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ లు సూరినేని కిషన్, కాసర్ల సదానందం, డైరెక్టర్ లు, సంస్థ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు

# అశోక్ నగర్ లో అంగరంగ వైభవంగా గణనాధుని పూజా కార్యక్రమాలు..






**కరీంనగర్ వెలుతురు ఆగస్టు 30:**

కరీంనగర్ పట్టణం అశోక్ నగర్ లో గణేష్ నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా , కన్నుల పండుగ గా కొనసాగుతున్నాయి. అశోక్ నగర్ లోని జెండా చౌరస్తా , అశోక్ నగర్ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణనాధుల వద్ద కుంకుమ పూజలు ఘనంగా నిర్వహించారు . కుంకుమ పూజా కార్యక్రమంలో మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఇట్టికార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ గొట్టిముక్కుల ఉమారాణి ,రమణ , విగ్రహ దాతలు గొట్టిముక్కుల జమున. మహేష్ లతోపాటు అశోక్ నగర్ యూత్ క్లబ్ సభ్యులు కందుకూరి వాత్సవ్ కట్ట రాజేష్ ,వంకార్ పరుశురాం ,సందీప్, రవితేజ రావుల బిట్టు, పెందోట వినేష్ లతోపాటు మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# దేశ రాజధాని ఢిల్లీలో దారుణం

- ప్రసాదం కోసం సేవకుడిపై దాడి
- దుండగుల కర్రల దాడిలో మృతి



**న్యూఢిల్లీ,ఆగస్ట్30( వెలుతురు):**

దేశ రాజధాని ఢిల్లీలో ఘోరం జరిగింది. ప్రసాదం వివాదం కారణంగా ఒకరు హత్యకు గురయ్యారు. కొందరు వ్యక్తులు.. ఆలయ సేవకుడిని అత్యంత దారుణంగా కర్రలతో కొట్టి చంపేశారు. ఇందుకు సంబంధించిన దృశ్యాలు సీసీటీవీలో రికార్డ్ అయ్యారు. ప్రస్తుతం వైరల్‌గా మారాయి. ప్రముఖ కల్కాజీ ఆలయానికి కొందరు వ్యక్తులు దర్శనానికి వచ్చారు. సందర్శన తర్వాత ఆలయ సేవకుడు యోగేంద్ర సింగ్(35)ను ప్రసాదం అడిగారు. అడగ్గానే ప్రసాదం అందజేశాడు. మరింత ఇవ్వాలని డిమాండ్ చేశారు. అందుకు యోగేంద్ర సింగ్ నిరాకరించాడు. దీంతో గొడవకు దిగారు. విచక్షణ మరిచిన గ్యాంగ్ కర్రలు తీసుకుని ఆలయ సేవకుడిపై దాడికి పాల్పడ్డారు. ఒక్కడిని చేసి మూకుమ్మడి దాడికి పాల్పడ్డారు. అక్కడికక్కడే యోగేంద్ర సింగ్ ప్రాణాలు కోల్పోయాడు. ఇందుకు సంబంధించిన దృశ్యాలు సీసీటీవీలో రికార్డ్ అయ్యాయి. బాధితుడు ఉత్తరప్రదేశ్‌లోని హర్దోయ్ జిల్లాలోని ఫట్టేపూర్ ప్రాంతానికి చెందిన యోగేంద్ర సింగ్ (35)గా పోలీసులు గుర్తించారు. గత 14 నుంచి 15 సంవత్సరాలుగా కల్కాజీ ఆలయంలో సేవాదార్‌గా పనిచేస్తున్నాడు. భక్తులకు ఆచారాలు, నైవేద్యాల విషయంలో సహాయం చేస్తుంటాడు. కానీ కొందరు దుండగులు అకారణంగా కొట్టి చంపేశారు. పోలీసులు కేసు నమోదు చేసి నిందితుల కోసం గాలిస్తున్నారు. స్థానికులు బాధితుడిని ఆస్పత్రికి తీసుకెళ్లినా ప్రయోజనం లేకుండా పోయింది.. అప్పటికే మరణించినట్లుగా వైద్యులు తెలిపారు. భారతీయ న్యాయ సంహితలోని సంబంధిత సెక్షన్ల కింద పోలీసులు కేసు నమోదు చేశారు. నిందితుల కోసం గాలిస్తున్నారు. దక్షిణపురి నివాసి అయిన 30 ఏళ్ల అతుల్ పాండే అనే నిందితుడిని స్థానికులు పట్టుకుని పోలీసులకు అప్పగించారు. మిగిలిన నిందితుల కోసం గాలిస్తున్నట్లు- పోలీసులు పేర్కొన్నారు.

# యువత, అధ్యాపకులలో వ్యవస్థాపక స్ఫూర్తిని పెంపొందించేందుకు ఫిజికల్ ఐడియాథాన్

- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 30**






ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని యువత, అధ్యాపకులలో వ్యవస్థాపక స్ఫూర్తిని పెంపొందించేందుకు ఇన్నోవేషన్ ఫర్ తెలంగాణ యూత్ (ఐ4టివై) 2.0, తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ (టాస్క్) ఆధ్వర్యంలో ఫిజికల్ ఐడియాథాన్ నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ఒక్కరోజు శిక్షణ కార్యక్రమానికి జిల్లా ఉపాధి కల్పన అధికారి రవికృష్ణ, టాస్క్ జిల్లా మేనేజర్ సాయికుమార్, ఐ4టివై ప్రాజెక్టు మేనేజర్ బాలు ప్రవరాఖ్య, హెడ్ హెల్డ్ హై ఫౌండేషన్ ప్రతినిధులతో కలిసి హాజరై ఆవిష్కరణలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ "సామాజిక ఆవిష్కరణలు - సరళమైన జీవితానికి" అనే నినాదంతో ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అభివృద్ధిలో నూతన ఆవిష్కరణలు ప్రాధాన్యమని, ప్రజా ప్రయోజనకర ఆవిష్కరణల ద్వారా అవసరాలు సమకూర్చడంతో పాటు వనరులను పొదుపుగా వినియోగించుకోవచ్చని, సమాజానికి లబ్ధి చేకూరుతుందని తెలిపారు. ఒక్కరోజు శిక్షణ కార్యక్రమం ద్వారా సృష్టించిన ఆవిష్కరణలను అమలు చేసే విధానాన్ని వివరించడం, ఆవిష్కరణలను అమలు చేయడం కొరకు చేపట్టవలసిన విధానాలను తెలియజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న మంచి నిర్ణయమని, ఇందులో ఎంపికైన ఆవిష్కరణలను రూపొందించిన ఆవిష్కర్తలకు 6 నెలలు శిక్షణ అందించి ప్రజా ప్రయోజనకరంగా వ్యాపార అభివృద్ధికి ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు. ఉద్యోగం చేయడం కంటే ఉపాధిని సృష్టించి మరింత మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించడం మంచి అవకాశం అని తెలిపారు. ఈ కార్యక్రమానికి 160 మంది అభ్యర్థులు నమోదు చేసుకోగా 140 మంది హాజరయ్యారని తెలిపారు. ఐడియాథాన్ కార్యక్రమంలో 18-35 సంవత్సరాల వయసు గల యువత, అధ్యాపకులు వాస్తవ ప్రపంచ సవాళ్లను పరిష్కరించేందుకు వినూత్న ఆవిష్కరణలను సిద్ధం చేసి వ్యవస్థాపక విద్య అభివృద్ధి చేసేలా కృషి చేయాలని తెలిపారు. అనంతరం మంచిర్యాల జిల్లాకు చెందిన మిమ్స్ డిగ్రీ కళాశాల విద్యార్థులు దినేష్ కార్తీక్ టీం తయారు చేసిన ప్రోటో టైపు ఆవిష్కరణలను పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# వరద పరిస్థితుల దృష్ట్యా ప్రజల రక్షణకు చర్యలు

- **కంట్రోల్ రూమ్ 08736- 250501**
- **జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 30**

భారీ వర్షాల కారణంగా ఏర్పడుతున్న వరద పరిస్థితుల దృష్ట్యా ప్రజల రక్షణ కొరకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని కాలేజ్ రోడ్డులో గల గోదావరి నది తీరంలో, మాతా శిశు ఆసుపత్రి, రామ్ నగర్ ప్రాంతాలలో వరద పరిస్థితిని డి.సి.పి. ఎ.భాస్కర్, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ సంపత్, ఎ.సి.పి. ప్రకాష్, మండల తహసిల్దార్ రఫతుల్లా లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ఎల్లంపల్లి ప్రాజెక్టు లోనికి 8 లక్షల క్యూసెక్కుల వరద నీరు చేరిందని తెలిపారు. నది తీర ప్రాంతాలలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అధికార యంత్రాంగం సమన్వయంతో రక్షణ చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ఎగువన ఉన్న ఎస్.ఆర్.ఎస్.పి., కడెం ప్రాజెక్టుల నుండి వరద నీటిని విడుదల చేయడంతో, జిల్లాలోని వాగులు, చెరువుల నుండి అదనంగా వరద నీటిని కలుపుకొని 8 లక్షల క్యూసెక్కుల నీరు ఎల్లంపల్లి ప్రాజెక్టులోనికి ఇన్ ఫ్లో అవుతుందని తెలిపారు. వరద నీటి కారణంగా మొదట ప్రభావితమయ్యే మాత శిశు ఆసుపత్రి నుండి గర్భిణీలు, బాలింతలు, పిల్లలను ఇతర ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రైవేట్ ఆసుపత్రులకు తరలించి వైద్య సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. లోతట్టు, వరద ప్రభావిత ప్రాంతాల నుండి 27 కుటుంబాలను పునరావాస కేంద్రాలకు తరలించి రక్షణ చర్యలు చేపట్టడం జరిగిందని తెలిపారు. పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతుందని, నివాస ప్రాంతాలలో వర్షపు నీటి నిల్వలను తొలగించి, దోమల అభివృద్ధిని అరికట్టే దిశగా ఆయిల్ బాల్స్, బ్లీచింగ్ పౌడర్



పిచికారి చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రజలకు ఎలాంటి త్రాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన ప్రాంతాలలో నీటి ట్యాంకుల ద్వారా త్రాగునీటిని సరఫరా చేయడం జరుగుతుందని, సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా వైద్య శిబిరాలు నిర్వహించి వైద్య సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. వాగులు, నది ఉధృతంగా ప్రవహిస్తున్నందున సమీప ప్రాంతాలకు ఎవరు వెళ్లకుండా పోలీసు శాఖ ఆధ్వర్యంలో బందోబస్తు చర్యలు చేపట్టడం జరిగిందని, రెవెన్యూ, పోలీస్, మున్సిపల్/పంచాయితీ శాఖల సమన్వయంతో ప్రజా రక్షణ చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ఈ నేపథ్యంలో చేపల వేటకు ఎవరు వెళ్లకూడదని తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు చోటు లేకుండా గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో చర్యలు చేపడుతున్నామని తెలిపారు. అత్యవసర పరిస్థితులలో ప్రజలకు తక్షణ సహాయం, సమాచారం అందించేందుకు జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో కంట్రోల్ రూమ్ 08736- 250501 నెంబర్ ఏర్పాటు చేయడం జరిగిందని, 24 గంటలు అందుబాటులో ఉంటూ తక్షణ సహాయం అందించేందుకు సిద్ధంగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలోని సమృద్ధిగా యూరియా, ఎరువుల నిల్వలు

- **జిల్లా వ్యవసాయ అధికారి భుక్యా ఛాత్రు**

**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 30**

జిల్లాలో వ్యవసాయ సాగుకు సరిపడా యూరియా, ఎరువులు అందుబాటులో ఉన్నాయని జిల్లా వ్యవసాయ అధికారి భుక్యా ఛాత్రు ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం నాటికి రిటైలర్లో బెల్లంపల్లి మండలంలో 23.17 మెట్రిక్ టన్నుల యూరియా, 23.87 మెట్రిక్ టన్నుల డి.ఎ.పి., 1.65 మెట్రిక్ టన్నుల ఎం.ఓ.పి., 196.7 మెట్రిక్ టన్నుల కాంప్లెక్స్, 31.65 మెట్రిక్ టన్నుల ఎస్.ఎస్.పి. మొత్తంగా 277.04 మెట్రిక్ టన్నుల ఎరువులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. భీమారం మండలంలో 24.57 మెట్రిక్ టన్నుల యూరియా, 23.9 మెట్రిక్ టన్నుల డి.ఎ.పి., 15.55 మెట్రిక్ టన్నుల ఎం.ఓ.పి., 170.55 మెట్రిక్ టన్నుల కాంప్లెక్స్, 12.5 మెట్రిక్ టన్నుల ఎస్.ఎస్.పి. మొత్తంగా 247.07 మెట్రిక్ టన్నుల ఎరువులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. భీమిని మండలంలో 4.95 మెట్రిక్ టన్నుల యూరియా, 0.25 మెట్రిక్ టన్ను ఎం.ఓ.పి., 82.35 మెట్రిక్ టన్నుల కాంప్లెక్స్ మొత్తంగా 87.55 మెట్రిక్ టన్నుల ఎరువులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. చెన్నూర్ మండలంలో 18.9 మెట్రిక్ టన్నుల యూరియా, 124.4 మెట్రిక్ టన్నుల డి.ఎ.పి., 56.55 మెట్రిక్ టన్నుల ఎం.ఓ.పి., 769.3 మెట్రిక్ టన్నుల కాంప్లెక్స్, 86.65 మెట్రిక్ టన్నుల ఎస్.ఎస్.పి. మొత్తంగా 1055.8 మెట్రిక్ టన్నుల ఎరువులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. దండేపల్లి మండలంలో 28.465 మెట్రిక్ టన్నుల యూరియా, 29.85 మెట్రిక్ టన్నుల డి.ఎ.పి., 69.45 మెట్రిక్ టన్నుల ఎం.ఓ.పి., 331.75 మెట్రిక్ టన్నుల కాంప్లెక్స్, 35.4 మెట్రిక్ టన్నుల ఎస్.ఎస్.పి. మొత్తంగా 494.915 మెట్రిక్ టన్నుల ఎరువులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. హాజీపూర్ మండలంలో 30.015 మెట్రిక్ టన్నుల యూరియా, 9.75 మెట్రిక్ టన్నుల డి.ఎ.పి., 33.3 మెట్రిక్ టన్నుల ఎం.ఓ.పి., 129.475 మెట్రిక్ టన్నుల కాంప్లెక్స్, 12.5 మెట్రిక్ టన్నుల ఎస్.ఎస్.పి. మొత్తంగా 215.04 మెట్రిక్ టన్నుల ఎరువులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. జైపూర్ మండలంలో 3.255 మెట్రిక్ టన్నుల యూరియా, 48.05 మెట్రిక్ టన్నుల డి.ఎ.పి., 79.65 మెట్రిక్ టన్నుల ఎం.ఓ.పి., 235.525 మెట్రిక్ టన్నుల కాంప్లెక్స్, 39.2 మెట్రిక్ టన్నుల ఎస్.ఎస్.పి. మొత్తంగా 405.68 మెట్రిక్ టన్నుల ఎరువులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. జన్నారం మండలంలో 35.73 మెట్రిక్ టన్నుల యూరియా, 24.3 మెట్రిక్ టన్నుల డి.ఎ.పి., 9.3 మెట్రిక్ టన్నుల ఎం.ఓ.పి., 201.8 మెట్రిక్ టన్నుల కాంప్లెక్స్, 32.95 మెట్రిక్ టన్నుల ఎస్.ఎస్.పి. మొత్తంగా 304.08 మెట్రిక్ టన్నుల ఎరువులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. కన్నెపల్లి మండలంలో 4.45 మెట్రిక్ టన్ను డి.ఎ.పి., 6.9 మెట్రిక్ టన్నుల ఎం.ఓ.పి., 243.9 మెట్రిక్ టన్నుల కాంప్లెక్స్, 0.5 మెట్రిక్ టన్ను ఎస్. ఎస్. పి. మొత్తంగా 255.75 మెట్రిక్ టన్నుల ఎరువులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. కాసిపేట మండలంలో 10.665 మెట్రిక్ టన్నుల యూరియా, 19.05 మెట్రిక్ టన్నుల డి.ఎ.పి., 0.55 మెట్రిక్ టన్నుల ఎం.ఓ.పి., 118.6 మెట్రిక్ టన్నుల కాంప్లెక్స్, 2 మెట్రిక్ టన్నుల ఎస్.ఎస్.పి. మొత్తంగా 150.865 మెట్రిక్ టన్నుల ఎరువులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. కోటపల్లి మండలంలో 7.92 మెట్రిక్ టన్నుల యూరియా, 14.05 మెట్రిక్ టన్నుల డి.ఎ.పి., 13.6 మెట్రిక్ టన్నుల ఎం.ఓ.పి., 160.75 మెట్రిక్ టన్నుల కాంప్లెక్స్ మొత్తంగా 196.32 మెట్రిక్ టన్నుల ఎరువులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. లక్షెట్టిపేట మండలంలో 43.605 మెట్రిక్ టన్నుల యూరియా, 12.85 మెట్రిక్ టన్నుల డి.ఎ.పి., 60.1 మెట్రిక్ టన్నుల ఎం.ఓ.పి., 484.975 మెట్రిక్ టన్నుల కాంప్లెక్స్, 71.4 మెట్రిక్ టన్నుల ఎస్.ఎస్.పి. మొత్తంగా 672.93 మెట్రిక్ టన్నుల ఎరువులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. మంచిర్యాల మండలంలో 24.21 మెట్రిక్ టన్నుల యూరియా, 16.05 మెట్రిక్ టన్నుల డి.ఎ.పి., 10.4 మెట్రిక్ టన్నుల ఎం.ఓ.పి., 94.2 మెట్రిక్ టన్నుల కాంప్లెక్స్, 11.25 మెట్రిక్ టన్నుల ఎస్.ఎస్.పి. మొత్తంగా 156.11 మెట్రిక్ టన్నుల ఎరువులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. మందమర్రి మండలంలో 9.855 మెట్రిక్ టన్నుల యూరియా, 6.3 మెట్రిక్ టన్నుల డి.ఎ.పి., 10 మెట్రిక్ టన్నుల ఎం.ఓ.పి., 94.75 మెట్రిక్ టన్నుల కాంప్లెక్స్, 6.5 మెట్రిక్ టన్నుల ఎస్.ఎస్.పి. మొత్తంగా 127.405 మెట్రిక్ టన్నుల ఎరువులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. నస్పూర్ మండలంలో 12.33 మెట్రిక్ టన్నుల యూరియా, 4 మెట్రిక్ టన్నుల డి.ఎ.పి., 2.15 మెట్రిక్ టన్నుల ఎం.ఓ.పి., 13.65 మెట్రిక్ టన్నుల కాంప్లెక్స్, 6.4 మెట్రిక్ టన్నుల ఎస్.ఎస్.పి. మొత్తంగా 38.53 మెట్రిక్ టన్నుల ఎరువులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. నెన్నెల మండలంలో 7.155 మెట్రిక్ టన్నుల యూరియా, 35.75 మెట్రిక్ టన్నుల డి.ఎ.పి., 13.3 మెట్రిక్ టన్నుల ఎం.ఓ.పి., 299.45 మెట్రిక్ టన్నుల కాంప్లెక్స్, 5 మెట్రిక్ టన్నుల ఎస్.ఎస్.పి. మొత్తంగా 360.655 మెట్రిక్ టన్నుల ఎరువులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. తాండూర్ మండలంలో 0.405 మెట్రిక్ టన్నుల యూరియా, 34.8 మెట్రిక్ టన్నుల డి.ఎ.పి., 1 మెట్రిక్ టన్ను ఎం.ఓ.పి., 260.65 మెట్రిక్ టన్నుల కాంప్లెక్స్, 13.35 మెట్రిక్ టన్నుల ఎస్.ఎస్.పి. మొత్తంగా 310.205 మెట్రిక్ టన్నుల ఎరువులు అందుబాటులో ఉ న్నాయని తెలిపారు. వేమనపల్లి మండలంలో 4.5 మెట్రిక్ టన్నుల యూరియా, 23.55 మెట్రిక్ టన్నుల డి.ఎ.పి., 8.1 మెట్రిక్ టన్నుల ఎం.ఓ.పి., 94.05 మెట్రిక్ టన్నుల కాంప్లెక్స్ మొత్తంగా 130.2 మెట్రిక్ టన్నుల ఎరువులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. రిటైలర్ మొత్తం 289.7 మెట్రిక్ టన్నుల యూరియా, 454.97 మెట్రిక్ టన్నుల డి.ఎ.పి., 391.8 మెట్రిక్ టన్నుల ఎం.ఓ.పి., 3982.425 మెట్రిక్ టన్నుల కాంప్లెక్స్, 367.25 ఎస్.ఎస్.పి. మొత్తంగా 5486.145 మెట్రిక్ టన్నుల ఎరువులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. హెూల్సేల్లా 12.735 మెట్రిక్ టన్నుల యూరియా, 25 మెట్రిక్ టన్నుల డి.ఎ.పి., 276.7 మెట్రిక్ టన్నుల ఎం.ఓ.పి., 337.1 మెట్రిక్ టన్నుల కాంప్లెక్స్, 48.5 ఎస్.ఎస్.పి. మొత్తంగా 687.3 మెట్రిక్ టన్నుల ఎరువులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. మార్క్‌ఫెడ్ బఫర్లో 110 మెట్రిక్ టన్నుల యూరియా, 124.35 మెట్రిక్ టన్నుల డి.ఎ.పి., 144.35 మెట్రిక్ టన్నుల కాంప్లెక్స్ మొత్తంగా 268.7 మెట్రిక్ టన్నుల ఎరువులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. కమీషనర్ రిజర్వ్ పూల్లో 299.5 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందని తెలిపారు. జిల్లాలో మొత్తంగా 711.935 మెట్రిక్ టన్నుల యూరియా, 604.32 మెట్రిక్ టన్నుల డి.ఎ.పి., 668.5 మెట్రిక్ టన్నుల ఎం.ఓ.పి., 4463.88 మెట్రిక్ టన్నుల కాంప్లెక్స్, 415.75 ఎస్.ఎస్.పి. మొత్తంగా 6741.645 మెట్రిక్ టన్నుల ఎరువులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. రైతులు ఆందోళన చెందవలసిన అవసరం లేదని, ఎరువులు సమృద్ధిగా అందుబాటులో ఉందని తెలిపారు.

# తిరుపతిలో మహిళా ఎమ్మెల్యేల సదస్సు

**- సెప్టెంబరు 14, 15 తేదీల్లో నిర్వహణ: స్పీకర్**



**అనకాపల్లి,ఆగస్ట్30( వెలుతురు):**
తిరుపతిలో మహిళా ఎమ్మెల్యేల కోసం ప్రత్యేకంగా ఓ సమవేశాన్ని ఏర్పాటుచేస్తున్నామని, సెప్టెంబరు 14, 15 తేదీల్లో మహిళా ఎమ్మెల్యేలకు ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు- చేస్తున్నట్టు- ఏపీ శాసనసభ స్పీకర్ అయ్యన్నపాత్రుడు తెలిపారు. ఈ మేరకు అనకాపల్లి జిల్లా నర్సీపట్నంలో మీడియాకు విడుదల చేసిన వీడియోలో ఈ వివరాలు వెల్లడించారు. దేశంలోని అన్ని రాష్ట్రాల పరిధిలో ఉన్న వివిధ పార్టీలకు చెందిన సుమారు 300 మంది మహిళా ఎమ్మెల్యేలు సదస్సుకు హాజరు కానున్నట్టు- చెప్పారు. ఈ కార్యక్రమానికి తొలిరోజు సీఎం చంద్రబాబు, లోక్‌సభ స్పీకర్ హాజరవుతారని, ముగింపు రోజున గవర్నర్ హాజరుకానున్నారని ఏపీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు తెలిపారు. సదస్సుకు హాజరయ్యే ఎమ్మెల్యేలకు శ్రీవారి దర్శనం కల్పించేందుకు ఏర్పాట్లు- చేస్తున్నామన్నారు. సెప్టెంబరు 18 నుంచి శాసనసభ సమావేశాలు జరగుతాయని, ఈమేరకు ఎమ్మెల్యేలకు సమాచారం పంపించినట్టు పేర్కొన్నారు.

# ఆసియా కప్ క్రికెట్ మేనేజర్‌గా ప్రశాంత్

**- అభినందించిన డిప్యూటి సిఎం పవన్**



**విశాఖపట్నం,ఆగస్ట్30( వెలుతురు):**
దుబాయ్, అబుదాబిలో సెప్టెంబరు 9 నుంచి ప్రారంభమయ్యే ఆసియా కప్ టీ-20 క్రికెట్ పోటీలకు టీమిండియా మేనేజర్‌గా నియమితులైన పీవీఆర్ ప్రశాంత్‌ను ఏపీ డిప్యూటీ- సీఎం పవన్ కల్యాణ్ అభినందించారు. భీమవరం జనసేన ఎమ్మెల్యే, పీఏసీ ఛైర్మన్ పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) కుమారుడైన ప్రశాంత్.. విశాఖ పర్యటనలో ఉన్న పవన్‌ను కలిశారు. తెలుగు వ్యక్తికి ఇలాంటి అరుదైన గౌరవం దక్కడం పట్ల డిప్యూటీ- సీఎం ఆనందం వ్యక్తం చేశారు. ఇది మనకు గర్వకారణమని అన్నారు. భవిష్యత్‌లో ప్రశాంత్ మరిన్ని ఉన్నత పదవులను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఆంధ్ర క్రికెట్ సంఘం (ఏసీఏ) ఉపాధ్యక్షుడిగా పని చేసిన ప్రశాంత్.. భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అల్లుడు. గతంలో ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా నుంచి క్రికెట్‌కు ప్రాతినిధ్యం వహించారు.

# ప్రజలకు అనుగుణంగా పాలన: నారాయణ



**నెల్లూరు,ఆగస్ట్30( వెలుతురు):**
ప్రజల అవసరాలు తెలుసుకుని అందుకు అనుగుణంగా ముందుకు సాగడమే ప్రజాపాలన అని ఏపీ పురపాలకశాఖ మంత్రి నారాయణ అన్నారు. కూటమి ప్రభుత్వం అదే చేస్తోందని అన్నారు. వైకాపా ప్రభుత్వం మాపై కక్షతో అనేక పనులు నిలిపివేసిందని నారాయణ అన్నారు. నెల్లూరులో పర్యటించిన ఆయన.. 15వ డివిజన్ రౌండ్ తూము వద్ద రోడ్డు ప్రారంభ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రజలకు ఏం కావాలో తెలుసుకొని పనిచేయడమే సుపరిపాలన అన్నారు. నెల్లూరులో 6 వాటర్ ఎ÷-లాంట్ల ద్వారా ఇంటింటికీ తాగునీరు అందిస్తామని చెప్పారు. జిల్లాలో మరికొన్ని బ్రిడ్జిల నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. రైల్వే ట్రాక్‌ల వద్ద అండర్‌పాస్ బ్రిడ్జల ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నామని చెప్పారు. డ్రెయిన్ల పనులు 10 నెలల్లో పూర్తి చేస్తామని చెప్పారు.

# కాళేశ్వరం, బిసి బిల్లుపై నేడు చర్చ

**- మంత్రి శ్రీధర్ బాబు వెల్లడి**



**హైదరాబాద్,ఆగస్ట్30( వెలుతురు):**
అసెంబ్లీ సమావేశాలు ఎన్నిరోజులు నిర్వహించాలనే దానిపై ఆదివారం నిర్ణయం తీసుకుంటామని తెలంగాణ శాసనసభ వ్యవహారాలశాఖ మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. శాసనసభ వ్యవహారాల కమిటీ- (బీఏసీ) సమావేశం ముగిసిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. కాళేశ్వరం కమిషన్ నివేదికపై ఆదివారం సభలో చర్చ జరుగుతుందన్నారు. బీసీ రిజర్వేషన్ల బిల్లును ఆదివారం సభలో పెడతాం. కాళేశ్వరంపై సభలో భారత రాష్ట్రసమితి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చేందుకు స్పీకరే నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుందని అన్నారు. అన్ని అంశాలపై చర్చ చేయాలంటే.. నాలుగైదు రోజుల తర్వాత సభ నడుపుతాం. గణేష్ నిమజ్జనం, వరదల దృష్ట్యా సభను వాయిదా వేయాలని శ్రీధర్‌బాబు తెలిపారు. అయితే బీఏసీ సమావేశం నుంచి భారత రాష్ట్ర సమితి వాకౌట్ చేసింది. ఎరువుల కొరత, వరదలు, రైతుల సమస్యలపై చర్చ జరగాలని భారత రాష్ట్ర సమితి నేతలు డిమాండ్ చేశారు. స్పష్టమైన హామీ రాకపోవడంతో బీఏసీ నుంచి ఆ పార్టీ ఎమ్మెల్యేలు వాకౌట్ చేశారు.

# ట్రస్ట్‌లు - సొసైటీలు నిబంధనలతోనే నడవాలి, పారదర్శకతే మూలం

**- తూప్రాన్ లోని వర్తక సంఘ భవన్ లో మూడు జిల్లాల ట్రస్ట్ అవగాహన సదస్సు**



**తూప్రాన్, వెలుతురు ఆగస్టు, 30:**
ట్రస్ట్‌లు - సొసైటీలు నిబంధనలతోనే నడవాలని అందుకు పారదర్శకతే మూలం అని అన్నారు. శనివారం సాయంత్రం తూప్రాన్ లోని వర్తక సంఘ భవన్ లో మూడు జిల్లాల ట్రస్ట్ అవగాహన సదస్సు నిర్వహించారు. సేవా పేరుతో కాకుండా నిజంగా సేవే లక్ష్యం.. సమాజంలో విద్య, వైద్యం, పేదల సహాయం, పర్యావరణ పరిరక్షణ వంటి అనేక రంగాల్లో ట్రస్ట్‌లు, సొసైటీలు కీలకపాత్ర పోషిస్తున్నాయన్నారు. అయితే ఇవి నిజాయితీగా, పారదర్శకంగా నడవకపోతే ప్రజల విశ్వాసం దెబ్బతింటుందన్నారు. సేవా పేరుతో కాకుండా సేవే అసలు లక్ష్యం కావాలి. డాక్యుమెంటేషన్ సరిగ్గా - నిధుల వినియోగం పారదర్శకంగా ప్రతీ ట్రస్ట్ తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ పత్రాలు, వార్షిక ఆడిట్ రిపోర్టులు, పన్ను వివరాలు క్రమం తప్పకుండా సమర్పించాలన్నారు. దాతల నుండి వచ్చిన ఒక్క రూపాయి కూడా ఖచ్చితంగా లెక్కల్లో చూపించాలన్నారు. ట్రస్ట్ సభ్యుల ముందే ఖాతాలను ఉంచడం ద్వారా మాత్రమే నమ్మకం పెరుగుతుందన్నారు. విభాగాల వారీగా బాధ్యతలు తీసుకొని - సేవలో క్రమశిక్షణ. ఒకే వ్యక్తి అన్నీ చూసుకోవడం కన్నా విభాగాల వారీగా బాధ్యతలు ఇవ్వడం మంచిది. విద్య, ఆరోగ్యం, సామాజిక సేవ ఇలా విభజిస్తే పనితీరు మెరుగవుతుందన్నారు. ప్రభుత్వ నిబంధనలు తప్పనిసరి.. ప్రభుత్వం నిర్దేశించిన రూల్స్ ప్రకారం పని చేయకపోతే చట్టపరమైన ఇబ్బందులు ఎదురవుతాయి అని తెలిపారు. కాబట్టి రిజిస్ట్రేషన్లు, రిటర్న్లు, ఫైలింగ్స్ అన్నీ సమయానికి చేయాలన్నారు. నిబంధనలు పాటిస్తేనే ట్రస్ట్‌కు గౌరవం వస్తుందని అని నాయకులు హెచ్చరించారు. మూడు జిల్లాలకు చెందిన ట్రస్ట్ ప్రతినిధులు పాల్గొన్న ఈ అవగాహన సదస్సులో టి.ఎస్.ఎన్ మూర్తి, గంటా తిరమల్ జీ, ఒడ్డేటి భుమేష్ జీ, మెంగాణీ నారాయణ, మల్యాల ప్రవీణ్ జీ, రాఘవులు జీ, భోళా నాగభూషణం, గట్టు బాలేష్, కాశీనాథ్ జీ, సదాశివ, మధుసూదన్ రెడ్డి, ఏపూరి రాజు బయ్యా, జానకిరామ్ సిఆర్, తాటి వెంకటేష్, బొడ్డు శ్రీహరి తదితరులు ట్రస్ట్ సభ్యులను ఉద్దేశించి ప్రసంగించారు. ప్రజల విశ్వాసమే ట్రస్ట్‌లకు మూలధనం, దానిని కాపాడుకోవడం అందరి కర్తవ్యం" అని పిలుపు నిచ్చారు, మొత్తానికి - ట్రస్ట్‌లు నిజంగా సేవలో నిలదొక్కుకోవాలంటే నిబంధనలు, పారదర్శకత, క్రమశిక్షణ తప్పనిసరి. సేవే శాశ్వత బలం అని అన్నారు.

# ప్రధాని మోదీ మాతృమూర్తి పై అసభ్యకర భాష, దూషణలు కాంగ్రెస్ కుసంస్కారానికి నిదర్శనం...

**- రాహుల్ గాంధీ వెంటనే క్షమాపణ చెప్పాలి**

**- బిజెపి నేతల డిమాండ్....**



**కరీంనగర్ వెలుతురు ఆగస్టు 30:**
కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ బీహార్ లో పాల్గొన్న సభా వేదికపై నుంచి ప్రధాని మోదీ మాతృమూర్తిని దూషిస్తూ , అసభ్యకర వ్యాఖ్యలు చేయడం కాంగ్రెస్ పార్టీ కుసంస్కారానికి నిదర్శనమని బీజేపీ నేతలు మండిపడ్డారు.. ప్రధాని మోదీ తల్లిపై కాంగ్రెస్ వ్యాఖ్యలను నిరసిస్తూ బిజెపి జిల్లా శాఖ, కరీంనగర్ అసెంబ్లీ శాఖ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమం చేపట్టారు. ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి నేతలు , మాజీ మేయర్ సునీల్ రావు , మాజీ డిప్యూటీ మేయర్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుగ్గిళ్ళపు రమేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్ లు మాట్లాడుతూ ప్రధాని మోదీ తల్లి



గురించి అసభ్యకర వ్యాఖ్యలు , దూషణలతో కాంగ్రెస్ దిగజారుడు రాజకీయాల స్థాయికి చేరుకుందని విమర్శించారు. ఆ పార్టీ అధినేత రాహుల్ గాంధీ చేస్తున్న పనికిమాలిన రాజకీయాలను చూసి దేశవ్యాప్తంగా ప్రజలు అసహ్యించుకునే పరిస్థితి వచ్చిందన్నారు. మోడీ తల్లి పై రాహుల్ గాంధీ బీహార్లో నిర్వహించిన సభా వేదికగా ప్రధాని మోదీ తల్లిపై దూషణలు తలెత్తినందున ఆయన వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. మోడీ తల్లి పేదరికంలో నుంచి వచ్చిన విలువలు నేర్పారని, అందువల్లే మోదీ ప్రధాని స్థాయికి చేరుకున్నారన్నారు. ఒక పేద తల్లి కుమారుడు 11 ఏళ్లుగా ప్రధాని పీఠంపై ఉండడాన్ని కాంగ్రెస్ జీర్ణించుకోలేకపోతుందన్నారు. మోడీ తల్లిని దూషిస్తూ , కాంగ్రెస్ నేతలు చేసిన అసభ్యకర భాషను ప్రతి ఒక్కరూ ముక్తకంఠంతో ఖండించాలని ఈ సందర్భంగా కోరారు.

### కొత్తపల్లి రూరల్ మండల శాఖ ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దహనం...

ప్రధాని మోదీ మాతృమూర్తి పై అసభ్యకర భాష ,దూషణల పై కొత్తపల్లి బిజెపి శాఖ భగ్గుమంది. రూరల్ మండల అధ్యక్షులు కుంట తిరుపతి ల ఆధ్వర్యంలో కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను దహనం చేశారు.

ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న కుంట తిరుపతి మాట్లాడుతూ ఒక పేద తల్లి కుమారుడు 11 ఏళ్లుగా ప్రధాని పీఠంపై ఉండడాన్ని కాంగ్రెస్ జీర్ణించుకోలేకపోతుందన్నారు. మోడీ తల్లిని దూషిస్తూ కాంగ్రెస్ నేతలు చేసిన అసభ్యకర భాషను ప్రతి ఒక్కరూ ముక్తకంఠంతో ఖండించాలని , రాహుల్ గాంధీ క్షమాపణ చెప్పాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు కడార్ల రతన్ కుమార్ , కోమటిరెడ్డి అంజన్ కుమార్ సోమినేని కరుణాకర్ బోనాల నరేష్ బైరెడ్డి వంశీ ఇల్లెందుల ఆనంద్ కట్ల శ్రీనివాస్ బోయిన మహేష్ మెరుగు మల్లేశం రాచకొండ అనిల్ విలాసగరం రామచంద్రం మల్లెం నాగరాజు బోనాల అంజన్న తదితరులతోపాటు బూత్ అధ్యక్షులు పాల్గొన్నారు

# కుప్పం చేరుకున్న కృష్ణమ్మ

**- పరమసముద్రం వద్ద బాబు జలహారతి**

**- నీటి చేరికతలో సీమ వాసుల్లో ఆనందం**



**చిత్తూరు,ఆగస్ట్30( వెలుతురు):**
సొంత నియోజకవర్గం చిత్తూరు జిల్లా కుప్పం పర్యటనలో ఉన్న సీఎం చంద్రబాబు కృష్ణమ్మకు జలహారతి ఇచ్చారు. వేద పండితుల మంత్రోచ్చారణల నడుమ కుప్పం మండలం పరమసముద్రం చెరువు వద్ద హంద్రీనీవా జలాలకు సీఎం జలహారతి ఇచ్చారు. పంచెకట్టుకుని సంప్రదాయ పద్ధతిలో కృష్ణమ్మకు జలహారతి కార్యక్రమంలో పాల్గొన్నారు సీఎం చంద్రబాబు.. వేద మంత్రోచ్చారణల మధ్య కృష్ణమ్మకు పసుపు, కుంకమ సమర్పించి జలహారతి ఇచ్చారు.. ఈ జలహారతి కార్యక్రమంలో మంత్రి నిమ్మల రామానాయుడు, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, కుప్పం స్థానిక టీడీపీ నేతలు, ప్రజలు పాల్గొన్నారు.. తమ నియోజకవర్గానికి కృష్ణా జలాలు రావడంపై సంతోషాన్ని వ్యక్తం చేస్తూ.. జై చంద్రబాబు... జైజై చంద్రబాబు అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు కుప్పం ప్రజలు..కుప్పంలో స్త్రీ శక్తి బస్సులో ప్రయాణించారు ముఖ్యమంత్రి చంద్రబాబు .. మహిళలు, రైతులతో కలిసి బస్సులో ప్రయాణించారు.. కుప్పం బ్రాంచ్ కెనాల్ వరకు మహిళలు, రైతులతో సంభాషిస్తూ బస్సులో ప్రయాణం చేశారు. స్త్రీ శక్తి పేరుతో అందిస్తున్న ఉచిత బస్సు సదుపాయం ఎలా ఉందని మహిళలను అడిగి తెలుసుకున్నారు.. తాము ఎక్కడికి వెళ్లినా ఇబ్బంది లేకుండా... ఫ్రీ బస్సులో వెళ్తున్నామని ఆనందం వ్యక్తం చేశారు మహిళలు.. చక్కటి సదుపాయాన్ని కల్పించారని.. తమకు డబ్బులు ఆదా అవుతున్నాయని సీఎంతో చెప్పారు.. హంద్రీ - నీవా ద్వారా కృష్ణా నీళ్లు తొలిసారి కుప్పానికి వచ్చాయి.. కాల్వల్లో నీళ్లు చూశారా..? చెరువులు నిండాయా అంటూ చంద్రబాబు ఆరా తీశారు.. తొలిసారి కుప్పానికి కృష్ణమ్మ వచ్చిందని... చాలా సంతోషంగా ఉందని రైతులు, మహిళలు సీఎం చంద్రబాబు తెలియజేశారు.. మొత్తంగా సీమ ప్రజల ఎన్నో ఏళ్ల కల నెరవేరింది. కరువు సీమ కాదు.. ఇక నుంచి ధాన్య రాశులను పండించే రతనాల సీమ అని చెప్పుకునే సమయం ఆసన్నమైంది. కృష్ణా జలాలు కుప్పం చేరటమే అందుకు కారణం. శ్రీశైలం నుంచి కృష్ణమ్మ వందల కిలోమీటర్లు ప్రయాణించి కుప్పం చేరుకోవడంతో రాయలసీమలో ఆనందోత్సాహం నెలకొంది. కృష్ణా జలాలు కుప్పం చేరిన వేళ జలహారతి ఇచ్చేందుకు సీఎం చంద్రబాబు శుక్రవారం కుప్పం చేరుకున్నారు. సీమకు పూర్తిస్థాయిలో కృష్ణా జలాలు అనే కలను చంద్రబాబు నిజం చేశారని కార్యకర్తలు సంబరాలు చేసుకుంటున్నారు. సీమలో ప్రాజెక్టులు మొదలుపెట్టింది ఎన్టీఆర్ అయితే వాటిని ముందుకు తీసుకువెళ్లింది చంద్రబాబు నాయుడు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. అతి తక్కువ వర్ష పాతం ఉండే సీమ జిల్లాల్లో నీళ్లతోనే సీమ ప్రజల స్థితిగతులు మారుతాయని హంద్రీ నీవాకు ఉమ్మడి రాష్ట్రంలో 1999 జులై 9 చంద్రబాబు శంకుస్థాపన చేశారు. 2014 నుంచి ఇప్పటి వరకు ప్రభుత్వం భారీ ఎత్తున సాగునీటి ప్రాజెక్టులపై నిధుల ఖర్చు చేయడం వల్ల ఇవాళ హంద్రీనీవా నీళ్లు చిత్తూరు జిల్లాలో చివరి ఆయకట్టు- భూములకు చేరాయని హర్షం వ్యక్తం చేస్తున్నారు. సాగు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందనే లక్ష్యంతో హంద్రీనీవా ప్రాజెక్టుపై 2014-19 మధ్య రూ.4,183 కోట్లు- ఖర్చు పెట్టారు చంద్రబాబు. మళ్లీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రికార్డు స్థాయిలో కేవలం 100 రోజుల్లో మెయిన్ కెనాల్ విస్తరణ, లైనింగ్ పనులు పూర్తి చేసి ప్రధాన కాలువ సామర్థ్యాన్ని 3850 క్యూసెక్కులకు పెంచారు. హంద్రీనీవా కాల్వ విస్తరణ పనులతో సీమకు జలకళ వచ్చింది. ఈ ప్రాజెక్టు ద్వారా మొత్తంగా 6 లక్షల ఎకరాలకు సాగునీరు, 33 లక్షల మందికి తాగునీరు అందుతోంది. విస్తరించిన కాల్వల ద్వారా పరుగులు పెడుతున్న కృష్ణమ్మ 19 నియోజకవర్గాలను తాకింది. 10 రిజర్వాయర్‌లను నింపుతోంది. కర్నూలు జిల్లాలో కృష్ణగిరి, పత్తికొండ, అనంతపురం జిల్లాలో జీడిపల్లి, పెన్నా అహోబిలం బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌లు నిండాయి. సత్యసాయి జిల్లాలో మారాల, గొల్లపల్లి, చెర్లోపల్లి... అన్నమయ్య జిల్లాలోని శ్రీనివాసాపురం, అడవిపల్లి రిజర్వాయర్లు నిండుతున్నాయి. అలాగే గాజుల దిన్నెకు నీరు చేరింది. హంద్రీనీవా ఆయకట్టు-లో చిట్ట చివరి జిల్లా చిత్తూరు. చిత్తూరు జిల్లాలో 16 లక్షల ఎకరాల సాగుభూమి ఉన్నా... కేవలం 6 లక్షల ఎకరాలకే సాగునీరు అందుతోంది. మిగిలిన 10 లక్షల ఎకరాలకు సాగునీరిస్తే...రైతన్నకు నీటి కొరతే ఉండదు. హంద్రీనీవా రెండో దశ పనులు పూర్తి చేసి జిల్లాలోని 2.20 లక్షల ఎకరాలకు సాగునీరు ప్రభుత్వం ఇవ్వనుంది. పీలేరు, పుంగనూరు, చంద్రగిరి, పూతలపట్టు-, చిత్తూరు, జీడీ నెల్లూరు నియోజకవర్గాల ప్రజలకు దీంతో ప్రయోజనం కలుగుతుంది. జులై 17న కర్నూలు జిల్లా మల్యాల ఎత్తిపోతల నుంచి నీటిని విడుదల చేశారు. నాటి నుంచి హంద్రీనీవా కాలువల్లో ప్రవహించిన కృష్ణమ్మ 738 కి.మీ ప్రయాణించి కుప్పానికి చేరింది. పరమ సముద్రంలో సీఎం చంద్రబాబు కృష్ణా జలాలకు హారతి ఇవ్వడంతో కల నెరవేరింది. ప్రభుత్వ చిత్తశుద్ధి సంకల్పంతో 40 టీ-ఎంసీల నీటిని ఒక్క హంద్రీనీవా ప్రాజెక్టు ద్వారా రాయల సీమ జిల్లాలు వినియోగించుకోనున్నాయి. చెరువులు అన్ని నింపే కార్యక్రమాన్ని ప్రభుత్వం ఇప్పటికే ప్రారంభించింది. దీంతో సీమలో భూగర్భ జలాలు పెరగనున్నాయి. ఉద్యాన పంటల ఉత్పత్తులు పెంచేందుకు సాగునీటి సౌకర్యం ఎంతో దోహదం చేయనుంది.

# అసెంబ్లీ వర్షాకాల సమావేశాలను 30 రోజుల పాటు నిర్వహించాలని ప్రభుత్వాన్ని కోరాము.

## బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి

**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 30:**
తెలంగాణ అసెంబ్లీ - 2025 వర్షాకాల సమావేశాల్లో చర్చ కోసం బిజెపి ప్రతిపాదిస్తున్న ప్రజాసమస్యలు



**1. భారీ వర్షాలకు రాష్ట్రం అతలాకుతలం, భారీగా నష్టం**

పలు జిల్లాల్లో భారీ వర్షాలు వరదలకు పలువురి మృతి, బాధిత కుటుంబాలను ఆదుకోవడం ... వేల ఎకరాల్లో పంటనష్టం, వాటికి పరిహారం ... పలు గ్రామాల్లో కూలిన పేదల ఇండ్లు ... చాలా చోట్ల తెగిన రోడ్లు, గండ్లు పడిన చెరువులు ... తక్షణమే మరమ్మతులు చేపట్టడం

**2. వ్యవసాయరంగ సమస్యలు**

యూరియా కొరత .. రైతుల ఆత్మహత్యలు ... పంట రుణాల మాఫీ ... రైతులకు, కౌలు రైతులకు పెట్టుబడి సహాయంగా ఎకరానికి ఏటా రూ.12 వేలు ఇచ్చే రైతు భరోసా (రైతుబంధు) పథకం ... రైతు కూలీలకు ఏటా రూ.12 వేలు ఇచ్చే ఆత్మీయ భరోసా పథకం ... వరి క్వింటాలకు రూ.500 బోనస్ ... ఇతర తొమ్మిది పంటలకు బోనస్ .. ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయానికి అనుసంధానం చేయడం ... పంట నష్ట పరిహారం అందించేలా పటిష్టమైన పంటల బీమా పథకం

**3. కాంగ్రెస్ ఆరు గ్యారంటీలు**

కాంగ్రెస్ ఆరు గ్యారంటీల కార్డు (అభయ హస్తం) కు చట్టబద్ధత - ఫైలుపై సిఎంగా తొలి సంతకం చేసిన రేవంత్ రెడ్డి - క్యాబినెట్ తొలి భేటీలోనే ఆరు గ్యారంటీలకు చట్టబద్ధత కల్పించాలని ఆమోదం - అసెంబ్లీ తొలి సెషనులోనే చట్టబద్ధత కల్పిస్తామన్న సిఎం రేవంత్ రెడ్డి - 20 నెలలు దాటినా ఆరుగ్యారంటీలకు దక్కని చట్టబద్ధత

**4. సాగునీటి (ఇరిగేషన్) రంగం - సమస్యలు**

కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతి, అవకతవకలు ... జస్టిస్ పీసీ ఘోష్ కమిటీ విచారణ ... మేడిగడ్డ మరమ్మత్తులు ... ప్రాజెక్టు వినియోగం ... ప్రాణహిత - చేవెళ్ల ప్రాజెక్టును పూర్తి చేయడం ద్వారా ఆదిలాబాదుతో పాటు ఇతర జిల్లాలకు సాగునీరు అందించడం ... పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేయడం ... నలభై వేల చెరువుల నిర్వహణను నీటి సంఘాలకు అప్పగించడం ... మిషన్ కాకతీయలో అక్రమాలు

**5. ఉద్యోగ ఖాళీల భర్తీ, ఉపాధి అవకాశాల వంటి నిరుద్యోగుల సమస్యలు**

ప్రభుత్వ ఉద్యోగ ఖాళీల భర్తీ .. మొదటి ఏడాదిలోనే రెండు లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ హామీ అమలు ... ప్రతి ఏడాది జూన్ రెండు నాటికి ప్రభుత్వ ఉద్యోగ ఖాళీలతో జాబ్ క్యాలెండర్ ... నిరుద్యోగ యువతకు నెలకు రూ.4 వేల నిరుద్యోగ భృతి ... ప్రతి జిల్లాలో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లు ... యూత్ కమిషన్ ఏర్పాటు .. 10 లక్షల వరకు వడ్డీ లేని రుణ సదుపాయాలు కల్పించడం ... రాజీవ్ యువ వికాసం స్కీము అమలు

**6. మహిళలకు ఇచ్చిన హామీలు - సమస్యలు**

మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ప్రతినెలా రూ.2,500 ఇచ్చే పథకం ... కళ్యాణమస్తు పథకం కింద నిరుపేద ఆడబిడ్డ వివాహానికి లక్ష రూపాయల ఆర్థిక సహాయంతో పాటు ఇందిరమ్మ కానుకగా ఇస్తామన్న తులం (పది గ్రాములు) బంగారం ఇచ్చే స్కీము, మహిళా స్వయం సహాయక సంఘాలకు పావలా వడ్డీతో రుణాలు ఇచ్చే పథకం, అంగన్వాడీ టీచర్ల నెల వేతనాన్ని 18 వేలకు పెంచుతామన్న హామీల అమలు..

**7. విద్యారంగం - సమస్యలు**

విద్యార్థులకు రూపాయల ఐదు లక్షల విద్య భరోసా కార్డు ప్రతి మండలంలో తెలంగాణ ఇంటర్నేషనల్ స్కూల్స్ ... ఫీజు రీఎంబర్స్మెంట్ బకాయిలు పూర్తిగా చెల్లించడం ... కాలేజీ యువతులకు ఎలక్ట్రిక్ స్కూటర్లు అందజేత ... మూతపడిన పాఠశాలల పునరుద్ధరణ ... ప్రతి పల్లెకు ప్రైమరీ స్కూలు, గ్రామానికి హైస్కూలు, మండలానికి జూనియర్ కాలేజీ, అసెంబ్లీ నియోజకవర్గానికి డిగ్రీ కాలేజీ, జిల్లా హెడ్ క్వార్టర్స్ లో పీజీ కాలేజీలను ఏర్పాటు చేయడం ... హై స్కూలు స్థాయిలో దశలవారీగా ఇంగ్లీష్ మీడియం బోధన .. కాలేజీలు, యూనివర్శిటీల్లో అధ్యాపక ఖాళీల భర్తీ .. గురుకులాల్లో విద్యార్థుల మరణాలు ... గురుకులాలు, పాఠశాలల్లో ఫుడ్ పాయిజన్ ఘటనలు ... పలువురు విద్యార్థులు ఆసుపత్రుల పాలు

**8. పంచాయతీరాజ్ శాఖ - సమస్యలు**

గ్రామ పంచాయతీలకు, మండల, జిల్లా పరిషతులకు ఎన్నికల నిర్వహణ ... మాజీ సర్పంచులకు పెండింగ్ బకాయిలు చెల్లించడం ... గ్రామాల నిర్వహణ కోసం కార్యదర్శుల ఖర్చు చేసిన వాటికి బిల్లులు చెల్లించడం .. పారిశుధ్య కార్మికులకు సకాలంలో వేతనాలు చెల్లించడం ... గ్రామ పంచాయతీలకు రాష్ట్ర ఆర్థిక సంఘం నిధులు విడుదల చేయడం .. అంగన్ వాడీల సమస్యలు

**9. ఎస్సీ, ఎస్టీలకు ఇచ్చిన హామీల అమలు**

ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు 12 లక్షల ఆర్థిక సాయం అందించే అంబేద్కర్ అభయ హస్తం పథకం .. ఎస్సీ, ఎస్టీల ఉప కులాలకు ప్రత్యేక కార్పొరేషన్లు ఐదు కొత్త ఐటీడీఏలు, తొమ్మిది సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులు .. ఎస్సీ ఎస్టీ విద్యార్థులకు విద్యాజ్యోతి పథకం స్కాలర్షిప్ ... అసైన్డ భూముల అంశం

**10. పౌరసరఫరాల శాఖలో అవినీతి, అక్రమాలు - ఇతర సమస్యలు**

పౌరసరఫరాల శాఖలో అవినీతి ... సన్న వడ్లకు సరిగా అందని రూ.500 బోనస్ ... మిల్లర్ల వద్ద ఉన్న ధాన్యం విక్రయించే టెండర్లలో గోల్ మాల్ ... కస్టమ్ మిల్లింగ్ రైస్ ఇవ్వకుండా అక్రమాలకు పాల్పడుతున్న మిల్లర్లు ... కొత్త రేషన్ కార్డుల జారీ ... వాటిపై సన్న బియ్యం సరఫరా ... రేషన్ డీలర్లకు నెలకు రూ.ఐదు వేల గౌరవ వేతనం, కమిషన్ పెంపు

**11. గృహ నిర్మాణ శాఖ - ఇచ్చిన హామీలు - సమస్యలు**

ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ లోపభూయిష్టం .. ఇల్లు లేని వారికి ఇంటి స్థలముతో పాటు ఐదు లక్షల ఆర్థిక సహాయం ఇచ్చే ఇందిరమ్మ ఇండ్ల పథకం ... డబుల్ బెడ్రూమ్ ఇళ్ల పంపిణీ ... పట్టణాలు, నగరాల్లో ఇందిరమ్మ ఇళ్ల పథకం అమలు ఎలా

**12. సామాజిక పెన్షన్లు - సమస్యలు**

వృద్ధులు, వితంతువులకు నెల పెన్షన్ రూ.4 వేలకు పెంచడం ... దివ్యాంగులకు నెల పెన్షన్ రూ.6వేలకు పెంచడం .. కొత్త పెన్షన్ల మంజూరు

13. రెవెన్యూ శాఖ - భూముల సమస్య

పోడుభూమి రైతులకు, అసైన్డ్ భూముల లబ్ధిదారులకు భూ యాజమాన్య హక్కులు ఇవ్వడం ... ధరణి పోర్టల్లోని లోపాలను సవరిస్తూ భూమాత పోర్టలును రూపొందించడం ... సమగ్ర భూ సర్వే .. అన్యాక్రాంతమైన ప్రభుత్వ భూములు, భారీ అవినీతి, అక్రమాలు

**14. విద్యుత్ రంగ సమస్యలు**

వ్యవసాయానికి 24 గంటల విద్యుత్ సరఫరా ... నష్టాల్లో డిస్కములు ... గత ప్రభుత్వ హయాంలో విద్యుత్ ప్లాంటుల ఏర్పాటులో, విద్యుత్ కొనుగోలు ఒప్పందాల్లో జరిగిన అవినీతి, అక్రమాలు ... వీటిపై ప్రభుత్వానికి నివేదిక సమర్పించిన జస్టిస్ మదన్ భీంరావు లోకూర్ కమిషన్ .. మరి బాధ్యులపై చర్యలేవీ

**15. ఎక్సయిజ్ శాఖ - సమస్యలు**

మద్యం విక్రయాలను పెంచడం ద్వారా ఎక్సైజ్ ఆదాయాన్ని పెంచుకోవడాన్ని గతంలో వ్యతిరేకించిన కాంగ్రెసు, ఇపుడు అధికారంలోకి వచ్చాక అదే పని చేస్తూ బీఆర్ఎస్ బాటలోనే నడవడం ... బెల్ట్ షాపులను పూర్తిగా రద్దు చేస్తామన్న హామీ అమలును విస్మరించడం .. కల్తీ కల్లును అరికట్టడం .. కల్లుగీత కార్మికుల సమస్యలు

**16. బీసీ సంక్షేమం - సమస్యలు**

స్థానిక ఎన్నికలు, విద్యా, ఉద్యోగావకాశాల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ... కాంట్రాక్టుల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు .. బీసీ సబ్ ప్లాన్ పేరుతో ఏడాదికి రూ.20వేల కోట్లు కేటాయిస్తామన్న కాంగ్రెస్ హామీ .. బీసీల సంక్షేమానికి ఎంబీసీ కులాల అభివృద్ధి కోసం ప్రత్యేకంగా ఎంబీసీ సంక్షేమ మంత్రిత్వ శాఖ ఏర్పాటు హామీ ... వివిధ సామాజిక వర్గాలకు కాంగ్రెస్ ఇచ్చిన హామీలు

**17. వైద్య, ఆరోగ్య శాఖ - సమస్యలు**

అంబులెన్స్ ల (108, 104) ఆధునీకరణ ... ప్రభుత్వాసుపత్రుల్లో అందుబాటులో లేని మందులు ... జిల్లా కేంద్రంలో, అసెంబ్లీ నియోజకవర్గాల్లో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రుల ఏర్పాటు.. ఆరోగ్య శ్రీ స్కీము బకాయిలు

**18. ఆటో డ్రైవర్లను ఆదుకోవడం**

మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వల్ల ఉపాధి కోల్పోతున్న ఆటో డ్రైవర్లు, క్యాబ్ డ్రైవర్లను ఆదుకోవడం ప్రతి ఆటో డ్రైవరుకు ఏటా రూ.12 వేల ఆర్థిక సహాయం చేస్తామన్న కాంగ్రెస్ మేనిఫెస్టో హామీని అమలు చేయడం

19. ప్రజా దర్బారు నిర్వహణ - ఇతర సమస్యలు

ప్రజాదర్బారులో స్వీకరించిన ఫిర్యాదుల పరిష్కారం ... సమగ్ర పోర్టల్ ఏర్పాటు ... పౌర సేవల హక్కుల చట్టం ఏర్పాటు ... తెలంగాణ ఉద్యమ అమరవీరుల కుటుంబాలకు ప్రభుత్వ ఉద్యోగము, నెలకు రూ.25 వేల పెన్షన్

**20. ఆర్థిక రంగం**

ఆర్థిక రంగం - అప్పులు పెరగడం - గత బీఆర్ఎస్ సర్కారు మాదిరే కార్పోరేషన్ల ద్వారా రుణాలు ... భూముల తనఖా ద్వారా రుణాల సమీకరణ - రెవెన్యూ పెరుగుదల లేకపోవడం - ఆర్థిక సంక్షోభం దిశగా రాష్ట్ర పయనం

**21. రాజధాని హైదరాబాద్**

రాజధాని హైదరాబాద్ ఆగమాగం - లక్షన్నర కోట్లతో మూసీ ముస్తాబు - డిపిఆర్ లేని మూసి ముస్తాబు ప్రాజెక్టు - చెరువుల పునరుద్ధరణ పేరుతో హైడ్రా ఏర్పాటు - పేదలు, మధ్యతరగతి వారి నివాసాల కూల్చివేతలు - నిర్వాసితులైన పేదలు - కాలేజీ పేరుతో ఎంఐఎం నేత ఓవైసీ అక్రమ నిర్మాణాలను ముట్టుకోని హైడ్రా - దుర్గం చెరువు పరిధిలో సిఎం సోదరుడి నివాసానికి నోటీసులు ఇచ్చి వదిలేసిన హైడ్రా

**22. శాంతిభద్రతలు**

శాంతిభద్రతలు- ఆంక్షలు పెరగడం - కొరవడిన ప్రజాస్వామ్య స్ఫూర్తి - బలవంతపు భూసేకరణలు - రైతులపై అక్రమ కేసులు - బాధితులకు అండగా నిలబడిన నేతల నిర్బంధాలు, అరెస్టులు.. వేతనాలు పెంచాలన్న ఆశా వర్కర్లపై పోలీసుల దౌర్జన్యం - మహిళలపై దాడులు.. నిరుద్యోగుల ఆందోళనలను ప్రభుత్వం ఉక్కు పాదంతో అణచి వేయడం ...

**23. దేవాలయాలపై దాడులు, బాధ్యులను శిక్షించని కాంగ్రెస్ సర్కారు**

బంజారాహిల్స్ లోని పాత పెద్దమ్మ తల్లి ఆలయం కూల్చివేత - హిందువుల మనోభావాలను దెబ్బతీస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం - దేవాలయ భూముల అన్యాక్రాంతాన్ని అరికట్టని సర్కారు

24. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడము

ఆర్టీసీ కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయడం - మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పేరుతో బస్సు సర్వీసుల్లో కోత

**25. నిబంధనలకు విరుద్ధంగా ఫార్మాసిటీ స్థానంలో ఫోర్త్ సిటీ ఏర్పాటు**

ఫార్మాసిటీని రద్దు చేస్తామన్న హామీకి కాంగ్రెస్ సర్కారు కట్టుబడి ఉందా లేదా ... ఫార్మా సిటీ ఉన్నట్టా, లేనట్టా ... ఫార్మా క్లస్టర్ల పేరుతో బలవంతంపు భూసేకరణ ... ఫోర్తు సిటీ హాడావుడి ... ఫోర్త్ సిటీకి రోడ్డు పేరుతో బలవంతపు భూసేకరణ ... ఆర్ఆర్ఆర్ కోసం కూడా బలవంతపు భూసేకరణ

**26. చేనేత రంగ సమస్యలు - ఉపాధి కరువై నేత కార్మికుల ఆత్మహత్యలు**

చేయూత కరువైన చేనేత రంగం ... చేనేత సంఘాలకు జరగని ఎన్నికలు.. చేనేత రుణాల మాఫీ, చేనేత అభయ హస్తం, త్రిఫ్ట్ వంటి పథకాల అమలు

**27. ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలు**

తమ సమస్యల పరిష్కారం కోసం ఉద్యమ బాట పట్టిన ఉద్యోగ సంఘాలు ... సమస్యలను పరిష్కరించకుండా కమిటీలు వేస్తూ ప్రభుత్వం కాలయాపన చేస్తోందని మండిపడుతున్న ఉద్యోగ జేఏసి ... రూ.12వేల కోట్ల బకాయిలను నెలకు రూ.700కోట్ల చొప్పున చెల్లిస్తామన్న హామీను అమలు చేయని సర్కారు ... పెండింగులోనే మరో డి.ఏ.

**28. భూముల సమస్యలపై ...**

ధరణి పోర్టల్ అక్రమాలపై విచారణ, ప్రభుత్వ భూముల అన్యాక్రాంతం, అసైన్డ భూములు, ఫారెస్టు భూములు, దేవాలయాల భూములు, భూదాన్ భూముల అన్యాక్రాంతం - విచారణ చేపట్టని కాంగ్రెస్ సర్కార్

**29. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన పలు అక్రమాలపై విచారణ దాటవేస్తున్న కాంగ్రెస్ సర్కార్ ...**

కాళేశ్వరం కమిషన్ రిపోర్టు, విద్యుత్ కోనుగోలు ఒప్పందాలపై విచారణ కమిషన్ నివేదిక, ఈ-కార్ ఫార్ములా రేసింగ్ స్కామ్, మిషన్ భగీరథలో అవినీతి, అక్రమాలు, ఫోన్ ట్యాపింగ్ కేసు, ధరణి అక్రమాలపై విచారణ ఎందుకని జరగడం లేదు

**30. మున్సిపాలిటీల సమస్యలు**

పాలకమండళ్లు, నిధులు లేక మున్సిపాలిటీలు విల విల ... మున్సిపాలిటీలకు ఎన్నికల నిర్వహణ ... నిధుల కొరత వల్ల కుంటుపడుతున్న అభివృద్ధి, పారిశుధ్య నిర్వహణ.

# గోదావరికి పోటెత్తిన వరద

**- నీట మునిగిన బాసర వీధులు**

**ఆదిలాబాద్,ఆగస్ట్30( వెలుతురు):**
నిర్మల్ జిల్లా బాసర వద్ద గోదావరి నది ఉధృతంగా ప్రవహిస్తోంది. రెండు రోజులుగా వరద పెరగడంతో గోదావరి నుంచి సరస్వతి ఆలయం వరకు ప్రధాన రహదారి జలమయమైంది. వరదనీరు వ్యాసమహర్షి ఆలయానికి, ఆలయ ఆవరణలోని తితిదే గృహాల వరకు చేరుకుంది. ఆలయం వద్ద దుకాణాలు, ప్రైవేటు- లాడ్జిలు, సత్రాలన్నీ నీట మునిగాయి. దీంతో సరుకులు మొత్తం నీటిలో కొట్టుకు పోయాయని దుకాణదారులు విలపించారు. గంగాదేవి, సూర్యేశ్వర శివాలయం, అక్షర కాలనీ, ఎస్బీఐ, యూనియన్ బ్యాంక్లు జలమయమయ్యాయి. అక్షర కాలనీలో చిక్కుకున్నవారిని ట్రాక్టర్ల సహాయంతో సురక్షిత ప్రాంతాలకు తరలించారు. స్థానిక నాగభూషణ్ విద్యాలయంలో 30 మంది విద్యార్థులు, ఆరుగురు టీ-చర్లు చిక్కుకున్నారు. వరద చుట్టు-ముట్టడంతో భవనం పై అంతస్తుకు వెళ్లి తలదాచుకున్నారు. వారిని బయటకు తీసుకొచ్చేందుకు వెళ్లి మరో 8 మంది కూడా వరదనీటిలో చిక్కుకున్నారు.

# కల్కాజీ ఆలయ సేవకుడు దారుణ హత్య

**- ఢిల్లీలో ప్రజలు క్షేమంగా లేరని కేజ్రీవాల్ వ్యాఖ్య**


**న్యూఢిల్లీ, ఆగస్ట్30( వెలుతురు):**
ఢిల్లీలోని కల్కాజీ ఆలయంలోని సేవకుడు దారుణ హత్యకు గురయ్యారు. ఈ ఘటనపై ఆ రాష్ట్ర మాజీ సిఎం అరవింద్ కేజ్రీవాల్ అధికార బిజెపి ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. రాష్ట్రంలో హత్యలు జరుగుతున్నా బిజెపి ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆయన మండిపడ్డారు. అసలు ఢిల్లీలో ఎవరైనా సురక్షితంగా ఉన్నారా అని కేజ్రీవాల్ ప్రశ్నించారు. ఆలయంలో సేవకుడిని హత్య చేసేముందు ఆ దుర్మార్గుల చేతుల వణకలేదా? అని ఆయన ప్రశ్నించారు. ఇది శాంతి భద్రతల వైఫల్యం కాకపోతే మరేమటి అని ఆయన ఎక్స్ లో బిజెపి ప్రభుత్వాన్ని నిలదీశారు. బిజెపి నాలుగు ఇంజన్లు ఢిల్లీని ఇంతటి స్థితికి తీసుకువచ్చాయి. ఇప్పుడు దేవాలయాల్లో కూడా ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో ఢిల్లీలో ఎవరైనా సురక్షితంగా ఉన్నారా? లేదా అని కేజ్రీవాల్ ప్రశ్నించారు. ఈ సేవకుడి పేరు యోగేంద్ర సింగ్. ఢిల్లీలో పరిస్థితి రోజురోజుకీ దిగజారుతోంది అని ఆప్ ఢిల్లీ అధ్యక్షుడు సౌరభ్ భరద్వాజ్ అన్నారు. రాష్ట్రంలోని పోలీసులు రాజకీయ పనులతో బిజీగా ఉన్నారు. పోలీసులు చట్టాలను గౌరవించే ప్రజలను బెదిరిస్తారు. దొంగలు, గూండాలు, గ్యాంగ్స్టర్లకు పోలీసులంటే అస్సలు భయం ఉండదు. డబ్బుతోనే ప్రతిదాన్ని నిర్వహించాలని ప్రభుత్వం భావిస్తున్నారు.

# తలనొప్పిగా మారిన యూరియ

**హైదరాబాద్, ఆగస్ట్30( వెలుతురు):**
తెలంగాణ రాజకీయాలు ఇప్పుడు యూరియా చుట్టూ తిరుగుతున్నాయి. యూరియా సరైన స్థాయిలో సరఫరా కాకపోవడంతో తెలంగాణ రైతులు ఇబ్బంది పడుతున్నారు.




కేంద్రం డిమాండ్ కు తగ్గట్టుగా యూరియా సప్లై చేయకపోవడంతో రైతులు అష్ట కష్టాలు పడుతున్నారు. వాస్తవానికి యూరియా సరఫరా చేయడం లేదని బిజెపి పార్లమెంట్ సభ్యుడు చెప్పినప్పటికీ.. గులాబీ పార్టీ మీడియా రాష్ట్ర ప్రభుత్వాన్ని బద్నాం చేస్తోంది. తన అనుకూల సోషల్ మీడియా గ్రూపుల ద్వారా ప్రభుత్వం పై తీవ్ర స్థాయిలో విమర్శలు చేస్తోంది. ఇవేవీ తెలియని రైతులు రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యం అని చెప్పుకుంటున్నారు.స్థానిక ఎన్నికలు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తున్న నేపథ్యంలో యూరియా కొరతను సాకుగా మార్చుకొని.. ఎన్నికల్లో లబ్ధి పొందాలని భారత రాష్ట్ర సమితి చూస్తోంది. ఇదే అదునుగా ఎరువు కష్టాలకు కారణం రేవంత్ ప్రభుత్వం అని ప్రాజెక్ట్ చేస్తోంది. దానికి తగ్గట్టుగానే కొంతమంది రైతులతో నెగిటివ్ కామెంట్స్ చేయించి సోషల్ మీడియాలో విపరీతంగా ప్రచారం చేయిస్తున్నది.. దురదృష్టవషత్తు ఇలాంటి ప్రచారానికి అడ్డుకట్ట వేసి.. గట్టి కౌంటర్లు ఇవ్వాల్సిన అధికార పార్టీ సోషల్ మీడియా నిశ్శబ్దంగా ఉండిపోయింది. భారత రాష్ట్ర సమితి సోషల్ మీడియా చేస్తున్న ప్రచారాన్ని ఎండ కట్టడంలో కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా విఫలం అవుతూనే ఉంది. ఆ పార్టీ సోషల్ మీడియా ఎప్పటికీ మేల్కొంటుంది.. ఎప్పుడు గట్టి కౌంటర్లు ఇస్తుందో అంతు పట్టకుండా ఉంది.స్థానిక ఎన్నికల ముందు రైతులు పడుతున్న యూరియా కష్టాలు అధికార పార్టీకి ప్రతిబంధకంగా మారుతాయి అని విశ్లేషకులు అంటున్నారు. ఎందుకంటే రైతులకు యూరియా సప్లై చేసింది ఎవరనేది తెలియదు. పైగా తెలంగాణ రాష్ట్రంలో వరి సాగు పెరిగిపోయిన నేపథ్యంలో యూరియా కు విపరీతమైన డిమాండ్ ఉంది. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంది కాబట్టి కేంద్రం కావలసిన స్థాయిలో యూరియా సప్లై చేయడం లేదని అధికార పార్టీ నాయకులు ఆరోపిస్తున్నారు. అయితే కేవలం తెలంగాణలో మాత్రమే కాదని.. దేశ వ్యాప్తంగా యూరియా కొరత ఉందని బిజెపి నాయకులు అంటున్నారు. అంతర్జాతీయంగా ఏర్పడిన పరిస్థితుల వల్ల యూరియా కొరత నెలకొందని.. త్వరలోనే ఈ సమస్య పరిష్కారం అవుతుందని బిజెపి నాయకులు అంటున్నారు.. అయితే రైతులు మాత్రం యూరియా కోసం ఎదురుచూసి ఇబ్బంది పడుతున్నారు. ఇప్పటికైనా రేవంత్ ప్రభుత్వం కేంద్రం మీద ఒత్తిడి తీసుకొచ్చి.. కావలసిన ఎరువులను తెలంగాణకు తీసుకొస్తే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇబ్బంది ఉండదు. ఒకవేళ ఇదే తీరు కొనసాగిస్తే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతిభంధకం తప్పదు. స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లే కంటే ముందు రేవంత్ ఈ సమస్యను పరిష్కరిస్తే సరిపోతుంది



# గుండెపోటుతో కార్డియాలజీ వైద్యుడు మృతి

**- విధుల్లో ఉండగానే కుప్పకూలి మృత్యువాత**

**చెన్నై, ఆగస్ట్30( వెలుతురు):**
విధుల్లో ఉండగానే తమిళనాడుకు చెందిన కార్డియాక్ సర్జన్ డా.గ్రాడ్లిన్ రాయ్ (39) గుండెపోటు-తో ప్రాణాలు కోల్పోయిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. చెన్నైలోని ప్రైవేటు-ఆసుపత్రిలో కార్డియాక్ సర్జన్గా పనిచేస్తున్న డా. గ్రాడ్లిన్ రాయ్ బుధవారం విధుల్లో భాగంగా ఆసుపత్రి వార్డుల్లో రౌండ్స్లో ఉండగా ఒక్కసారిగా గుండెపోటుతో కుప్పకూలిపోయాడు. అతడిని కాపాడడానికి సహోద్యోగులు ఎన్ని ప్రయత్నాలు చేసినప్పటికీ ఫలితం లేకపోయిందని.. గ్రాడ్లిన్ రాయ్ ప్రాణాలు కోల్పోయారని ఆసుపత్రి అధికారులు పేర్కొన్నారు. కార్డియాలజీపై అవగాహన ఉండి.. అన్నిరకాల జాగ్రత్తలు తీసుకునే కార్డియాక్ సర్జన్ గుండె పోటుతో మరణించడం ఆందోళనకరమైన విషయమని సహచర డాక్టర్లు పేర్కొన్నారు. గ్రాడ్లిన్ రాయ్కు ఎలాంటి అనారోగ్య సమస్యలు కూడా లేవన్నారు. యువతలో హఠాత్తుగా సంభవిస్తున్న గుండెపోటు-మరణాలకు ఒత్తిడి, దీర్ఘకాలిక పని గంటలే కారణమని పలువురు నిపుణులు అభిప్రాయం వ్యక్తంచేస్తున్నారు. వైద్యులు రోజుకు 12-18 గంటలు పనిచేయాల్సి వస్తుందని.. కొన్నిసార్లు ఒకే షిఫ్ట్లో 24 గంటలు కూడా విధుల్లో ఉండాల్సి వస్తుందన్నారు. అందువల్ల వారిపై ఒత్తిడి అధికంగా ఉంటు-ందన్నారు. మరికొందరిలో అనారోగ్యకరమైన జీవనశైలి, శారీరక వ్యాయామం లేకపోవడం వంటి అనేక కారణాలు కూడా ఉండొచ్చని తెలిపారు.

https://epaper.velthuru.com

వెలుతురు

cinema

# దసరా కానుకగా పవన్ కళ్యాణ్ ఓజి

## సువ్విసువ్వి పాటకు వేలాది లైక్‌లు

హరిహర వీరమల్లు చిత్రంతో నిరాశపరిచిన పవన్ కళ్యాణ్ ఇప్పుడు ఓజీ చిత్రంతో ఫ్యాన్స్‌కి మంచి కిక్ ఇవ్వబోతున్నాడు. ఈ సినిమా ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తోన్న ' ఓజీ ' చిత్రం దసరా కానుకగా సెప్టెంబర్ 25న రిలీజ్ కానుంది. నందమూరి బాలకృష్ణ, బోయపాటి శ్రీను కాంబినేషన్లో తెరకెక్కుతోన్న 'అఖండ 2' చిత్రం దసరాకి వస్తుందని ముందు ప్రచారం జరిగినా, అది రేసు నుంచి తప్పుకోవడంతో 'ఓజీ'కి మరింత ప్లస్ కానుంది. సుజీత్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రాన్ని డీవీవీ ఎంటర్-టైన్‌మెంట్స్ బ్యానర్‌పై డీవీవీ దానయ్య నిర్మించారు. పీరియాడికల్ గ్యాంగ్‌స్టర్ డ్రామాగా రానున్న ఈ చిత్రంలో పవన్ సరసన ప్రియాంక అరుళ్ మోహన్ కథానాయికగా నటిస్తోంది. ఎప్పుడో రావాల్సిన ఈ చిత్రం పవన్ కళ్యాణ్ బిజీ షెడ్యూల్ కారణంగా కాస్త ఆలస్యమైంది. చివరికి అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకుని సెప్టెంబర్ 25న రిలీజ్‌కి సిద్ధమైంది. ఓవర్సీస్‌లో ఒకరోజు ముందుగానే ప్రీమియర్ షోలు పడనున్నాయి. ఇందుకోసం ఇప్పటికే అడ్వాన్స్ బుకింగ్స్ కూడా మొదలయ్యాయి. ఈ చిత్రానికి సంబంధించి స్టోరీ లైన్ ఒకటి బలంగా వినిపిస్తోంది. అదే నిజమైతే 'ఓజీ' బ్లాక్‌బస్టర్ కావడం ఖాయం అంటూ ఫ్యాన్స్ చెప్పుకొస్తున్నారు. సోషల్‌మీడియాలో వినిపిస్తోన్న సమాచారం ప్రకారం ... ముంబయి అండర్ వరల్డ్ నుండి పూర్తిగా మాయమైన 'ఓజస్ గంభీర' మళ్లీ తిరిగి రావడం, చీకటి ప్రపంచాన్ని శాసిస్తోన్న నిరంకుశ శత్రువైన ఓమి భావుని మట్టి కరిపించి తన సామ్రాజ్యాన్ని మళ్లీ ఎలా హస్తగతం చేసుకున్నాడన్నది చిత్ర కథగా తెలుస్తుంది. ఓజస్ గంభీర ప్రత్యర్థుల్ని ఎంత కిరాతకంగా హతమార్చాడు, నమ్మక ద్రోహానికి పాల్పడిన వారిని ఎలా శిక్షించాడు వంటి సీన్స్‌ని సుజీత్ చాలా అద్భుతంగా తెరకెక్కించాడట. పదేళ్లు కనిపించకుండా పోయిన ఓజస్ ఎక్కడికి వెళ్లాడు, ఏం చేశాడు అన్నది ఏ మాత్రం గెస్ చేయలేరట. కథ వినడానికి రొటీ-న్‌గానే ఉన్నా సుజీత్ టేకింగ్ సినిమాని మరో స్థాయికి తీసుకెళతాడని ముచ్చటించుకుంటున్నారు. వినాయక చవితి సందర్భంగా రిలీజ్ చేసిన 'సువ్వి సువ్వి' సాంగ్‌లో అయితే పవన్ లుక్ ఫ్యాన్స్‌కి తెగ నచ్చేసింది అని చెప్పాలి. ఈ మూవీ కోసం ఫ్యాన్స్ చాలా ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.




# ఎమోషనల్ స్టోరీ లైన్‌లో ఘాటీ

## విడుదల కోసం అభిమానుల ఆసక్తి




స్టార్ బ్యూటీ అనుష్క శెట్టి లీడ్ రోల్‌లో నటిస్తున్న తాజా చిత్రం 'ఘాటి' ఇప్పటికే ప్రేక్షకుల్లో మంచి బజ్ క్రియేట్ చేసింది. దర్శకుడు క్రిష్ జాగర్లమూడి తెరకెక్కిస్తున్న ఈ చిత్రం ఎప్పుడు ఎప్పుడు విడుదల అవుతుందా అని అందరూ ఆసక్తిగా చూస్తున్నారు. ఈ సినిమా పలు కారణాల వల్ల వాయిదా పడుతూ వచ్చింది. ఇక ఇప్పుడు ఈ చిత్రం సెప్టెంబర్ 5న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అయింది. ఈ చిత్రానికి సంబంధించిన ప్రమోషన్స్ కూడా శరవేగంగా జరుపుతున్నారు. ఈ క్రమంలో ఈ చిత్రం తాజాగా సెన్సార్ పనులు కూడా ముగించుకుంది. కాగా ఈ సినిమాకు సెన్సార్ బోర్డు యూ/ఎ సర్టిఫికెట్ జారీ చేసింది. ఈ సినిమాలో శీలవతి పాత్రలో అనుష్క స్టన్నింగ్ పర్ఫార్మెన్స్‌తో ప్రేక్షకులను ఆకట్టుకోనుందని చిత్ర యూనిట్ చెబుతోంది. ఈ చిత్ర రన్-టైమ్‌ను 2 గంటల 37 నిమిషాలకు లాక్ చేశారు మేకర్స్. కాగా ఈ సినిమాలోని యాక్షన్ సీక్వెన్స్‌లు ప్రేక్షకులను థ్రిల్ చేస్తాయని చిత్ర యూనిట్ వెల్లడించింది. ఈ సినిమా కథ ఎమోషనల్ జర్నీగా ప్రారంభమై, ఇంటర్వెల్ వరకు సున్నితంగా నడిచినప్పటికి, ఇంటర్వెల్ తర్వాత మాత్రం ఆడియన్స్‌ను పూర్తిగా షాక్‌కు గురిచేయడం ఖాయం అంటున్నారు. ఇంటర్వెల్ తర్వాత కథ ఒక్కసారిగా అతి తీవ్ర యాక్షన్ మోడ్ లోకి వెళ్లి, గంజాయి మాఫియా నేపథ్యం పై రగిలే కథతో ప్రేక్షకులను సీట్ ఎడ్జ్‌లో కూర్చోబెట్టనుందట. కోట్లాది అభిమానులను సంపాదించుకున్న అనుష్క పెద్దగా సినిమాలు చేయక పోవడంతో, ఆమె అభిమానులు కొత్త సినిమా కోసం చాలా రోజులుగా ఎదురు చూస్తున్నారు.

# మిరాయ్ చిత్రంపై అంచనాలు పెంచిన ట్రైలర్




ఈ మధ్యకాలంలో వందల కోట్ల బడ్జెట్‌తో రూపొందుతున్న సినిమాలు కూడా గ్రాఫిక్స్ విషయంలో నెటిజన్లను మెప్పించలేక ట్రోలింగ్ బారిన పడుతున్నాయి. కానీ యంగ్ హీరో తేజ సజ్జ పరిమిత బడ్జెట్‌లోనూ వావ్ ఫ్యాక్టర్ ఉన్న విజువల్ సినిమాలతో సూపర్ హీరోగా ఎదుగుతున్నాడు. 'హనుమాన్' తర్వాత ఆయన జాగ్రత్తగా సినిమాలు ఎంచుకుని, పాన్ ఇండియా ప్రేక్షకులకు యూనివర్సల్ కంటెంట్ అందిస్తున్నాడు. తాజాగా, కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వంలో తెరకెక్కిన 'మిరాయ్' ట్రైలర్ రిలీజ్ అయింది. కేవలం మూడు నిమిషాల -ట్రైలర్ మాత్రమే అయినా, సినిమాపై అంచనాలను విపరీతంగా పెంచింది. ప్రారంభం నుండి ముగింపు వరకు ప్రతి ఫ్రేమ్ గూస్‌బంప్స్ ఇచ్చేలా ఉంది. ఈ మధ్యకాలంలో ఇంత యునానిమస్ పాజిటివ్ రెస్పాన్స్ పొందిన -ట్రైలర్ మరొకటి రాలేదని చెప్పాలి. -ట్రైలర్‌లో హీరో తేజ సజ్జ, విలన్ కోసం వెతికే తొమ్మిది శక్తివంతమైన గ్రంథాలు, వాటిని అడ్డుకునే యోధుడి పోరాటం, ఎనర్జిటిక్ యాక్షన్ స్టంట్స్, అడ్వెంచర్ ఎలిమెంట్స్ అందించిన విధంగా సన్నివేశాలు ఉన్నాయి.యోధుడిగా కనిపించబోతున్న తేజ.. మరోసారి సూపర్ హీరోగా -ట్రైలర్‌తో సక్సెస్ అయ్యాడు. -ట్రైలర్ చివర్లో శ్రీరాముడు షాట్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. నిర్మాణ సంస్థ పీపుల్ మీడియా ఫ్యాక్టరీ విజువల్ ఎఫెక్ట్స్ విషయంలో సోషల్ మీడియాలో ప్రశంసలు పొందుతోంది. ఈ సినిమాలో డైనమిక్ హీరో మంచు మనోజ్, సీనియర్ హీరోయిన్ శ్రియ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. మొత్తంగా, ఈ ఫాంటసీ యాక్షన్-అడ్వెంచర్ సినిమా పాన్ ఇండియా ప్రేక్షకులకు అంచనాలను పెంచుతూ, సెప్టెంబర్ 12న బాక్సాఫీస్ దగ్గర సెన్సేషన్ క్రియేట్ చేయడానికి సిద్ధంగా ఉంది.

# చిరుతో...వెంకటేశ్ చేరేది అప్పుడే

'మన శంకరవరప్రసాద్ గారు'గా సంక్రాంతి బరిలో సందడి చేయనున్నారు కథానాయకుడు చిరంజీవి. ఆయన -టైటిల్ పాత్రలో నటిస్తున్న ఈ చిత్రాన్ని అనిల్ రావిపూడి తెరకెక్కిస్తున్న సంగతి తెలిసిందే. సాహు గారపాటి, సుస్మిత కొణిదెల నిర్మిస్తున్నారు. నయనతార కథానాయిక. హీరో వెంకటేశ్ ఇందులో ప్రత్యేక పాత్రలో సందడి చేయనున్నట్లు- అనిల్ ఇప్పటికే ప్రకటించారు. ఈ సినిమా కోసం ఆయన వచ్చే నెల మధ్య నుంచి సెట్లోకి అడుగు పెట్టనున్నట్లు- సమాచారం. హైదరాబాద్‌లో మొదలు కానున్న ఈ కొత్త షెడ్యూల్ కోసం ఇప్పటికే సన్నాహాలు మొదలయ్యాయి. ఈ కథలో వెంకీ పాత్రకు ఎంతో ప్రాధాన్యత ఉందని.. చిరుతో పాటతో పాటు- యాక్షన్ సీక్వెన్స్‌లోనూ భాగమయ్యే అవకాశముందని ప్రచారం జరుగుతోంది. వినోదం, యాక్షన్ అంశాల మేళవింపుతో సాగే ఈ కుటుంబ కథా చిత్రానికి భీమ్స్ సిసిరోలియో సంగీతమందిస్తున్నారు.




# అల్లు అరవింద్ ఇంట విషాదం

## అల్లు రామలింగయ్య సతీమణి కన్నుమూత

భౌతిక కాయం సదర్శించిన నివాళి అర్పించిన ప్రముఖులు

అల్లు అరవింద్ ఇంట విషాదం నెలకొంది. ఆయన తల్లి, దివంగత అల్లు రామలింగయ్య భార్య కనకరత్నమ్మ (94) కన్నుమూశారు. గత కొంతకాలంగా వృద్ధాప్య సమస్యలతో బాధపడుతోన్న ఆమె శనివారం తెల్లవారుజామున తుదిశ్వాస విడిచారు. ఈ వార్త తెలిసిన వెంటనే చిరంజీవి కుటుంబం అల్లు అరవింద్ ఇంటికి చేరుకున్నారు. ప్రస్తుతం రామ్ చరణ్, అల్లు అర్జున్‌లు షూటింగ్ నిమిత్తం మైసూర్, ముంబయిలో ఉన్నారు. మధ్యాహ్నం వారు హైదరాబాద్ చేరుకున్నారు. కనకరత్నమ్మ మరణవార్త తెలుసుకున్న సినీ ప్రముఖులు ఆమె పార్థివదేహానికి నివాళులు అర్పించేందుకు అల్లు అరవింద్ ఇంటికి చేరుకున్నారు. ఈ నేపథ్యంలో ఆయన నివాసం వద్ద బందోబస్తు ఏర్పాటు-చేశారు. మా అత్తయ్య.. దివంగత అల్లు రామలింగయ్య భార్య కనకరత్నమ్మ శివైక్యం చెందడం ఎంతో బాధాకరం. మా కుటుంబాలపై ఆమె చూపిన ప్రేమ, ధైర్యం, జీవిత విలువలు ఎప్పటికీ మాకు ఆదర్శం. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని దేవుడిని ప్రార్థిస్తున్నానని చిరంజీవి అన్నారు. మా అత్తయ్య.. దివంగత అల్లు రామలింగయ్య భార్య కనకరత్నమ్మ శివైక్యం చెందడం ఎంతో బాధాకరం. మా కుటుంబాలపై ఆమె చూపిన ప్రేమ, ధైర్యం, జీవిత విలువలు ఎప్పటికీ మాకు ఆదర్శం. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని దేవుడిని ప్రార్థిస్తున్నాను' అని తెలిపారు.



కనక రత్నమ్మ గారి జీవితం, కుటుంబం కోసం చూపిన సేవ, ప్రేమ, మరియు ధైర్యం ఎల్లప్పుడూ అల్లు కుటు-ంబం కోసం మార్గదర్శకంగా నిలుస్తుంది. దివంగత అల్లు రామలింగయ్య సతీమణి కనకరత్నమ్మ కన్నుమూశారని తెలిసి చింతిస్తున్నాను. చెన్నైలో ఉన్నప్పటినుంచి ఎంతో ఆప్యాయత చూపేవారు. చుట్టూఉన్నవారిపై అమితమైన ప్రేమాభిమానాలు చూపేలా తన కుమార్తె సురేఖను తీర్చిదిద్దారు. కనకరత్నమ్మ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నాను. అల్లు అరవింద్‌కు, వారి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నానని పవన్ కల్యాణ్ తెలిపారు. వార్తతెలిసిన వెంటనే అల్లు అర్జున్ కూడా చేరుకున్నారు. నానమ్మ మృతి చెందిన విషయం తెలుసుకున్న అల్లు అర్జున్ ముంబైలో తన సినిమా షూటింగ్‌ను మధ్యలో ఆపేసి హుటాహుటిన హైదరాబాద్ వచ్చారు. అనంతరం నానమ్మ మృతదేహాన్ని చూసి కన్నీటిపర్యంతమయ్యారు. ఈ క్రమంలోనే అల్లు అరవింద్ ఇంటికి చేరుకున్న మెగాస్టార్ చిరంజీవి, ఆయన సతీమణి సురేఖ తన తల్లి మరణంతో శోకసంద్రంలో ఉన్న అల్లు అరవింద్, అలాగే తీవ్ర దుఃఖంలో ఉన్న అల్లు అర్జున్‌ను చిరంజీవి ఓదార్చారు. ఇక నానమ్మ మీద ఉన్న ప్రేమతో అల్లు అర్జున్ చిరంజీవి ఎదుట కంటతడి పెట్టు-కున్నారు. మరోవైపు అల్లు కనకరత్నమ్మ మృతి పట్ల సినీ ప్రముఖులు, అభిమానులు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నారు. పవన్ కల్యాణ్ సతీమణి కూడా హాజరయ్యారు. అయితే తన అమ్మమ్మ మృతి చెందిన విషయం తెలుసుకున్న నటుడు రామ్ చరణ్ మైసూరులో తన సినిమా షూటింగ్‌ను మధ్యలో ఆపేసి హుటాహుటిన హైదరాబాద్ వచ్చారు. అనంతరం అమ్మమ్మ మృతదేహాన్ని చూసి కన్నీటిపర్యంతమయ్యారు. ఈ క్రమంలోనే మేనమామ అరవింద్‌తో పాటు- అల్లు అర్జున్‌ని రామ్ చరణ్ ఓదార్చారు. పెద్ది సినిమా షూటింగ్‌లో మధ్యలో ఆపేసి రామ్ చరణ్ హైదరాబాద్ చేరుకున్నారు. నటులు వెంకటేశ్, బ్రహ్మానందం, దర్శకుడు త్రివిక్రమ్ ఆమెకు నివాళి అర్పించారు. పలువురు సినీ ప్రముఖులు వచ్చి పలకరించారు.

# సంక్రాంతి బరిలో స్టార్ హీరోల సినిమాలు

టాలీవుడ్‌లో సీజన్ అంటేనే సినిమాల పండుగ అని చెప్పాలి. ముఖ్యంగా సంక్రాంతి సమయంలో ప్రేక్షకులు థియేటర్ల వైపు పరుగులు తీస్తారు. ఆ క్రేజ్ దృష్ట్యా పెద్ద హీరోలు, స్టార్ డైరెక్టర్లు, ప్రముఖ బ్యానర్లు అన్నీ ఈ సీజన్‌లోనే తమ సినిమాలను రిలీజ్ చేయాలని చూస్తుంటారు. కానీ ఇలాంటి హై వాల్యూ సీజన్‌లో ఎక్కువ సినిమాలు ఒకేసారి వస్తే అవి ఒకదానితో ఒకటి క్లాష్ అవ్వడం తప్పదు. ఎందుకంటే మెగాస్టార్ చిరంజీవి ప్రధాన పాత్రలో తెరకెక్కుతున్న 'మన శంకర వరప్రసాద్ గారు'మూవీ సంక్రాంతి రేసులో ఉన్న విషయం తెలిసిందే. మరోవైపు పాన్-ఇండియా స్టార్ ప్రభాస్ కూడా 'రాజా సాబ్' సినిమాను జనవరి 9న రిలీజ్ చేస్తామని అధికారికంగా ప్రకటించారు. ఇంతలోనే నందమూరి బాలకృష్ణ నటిస్తున్న 'అఖండ 2' అనుకోకుండా వాయిదా పడింది. సెప్టెంబర్ 25న రిలీజ్ అవ్వాల్సిన ఈ చిత్రం ఇప్పుడు సంక్రాంతి సీజన్‌కి మళ్లే అవకాశం ఉంది. అంటే 2004లో లానే మళ్లీ చిరంజీవి, బాలకృష్ణ, ప్రభాస్ సినిమాలు ఒకేసారి బరిలోకి దిగే పరిస్థితి కనిపిస్తోంది. అంటే 2026 సంక్రాంతి కూడా తెలుగు సినిమా అభిమానుల కోసం ఒక మరపురాని బాక్సాఫీస్ ఫెస్టివల్ అవుతుందనడంలో సందేహం లేదు.

# మరోమారు బంగారం, వెండి ధరల పెరుగుదల



**న్యూఢిల్లీ,ఆగస్ట్30( వెలుతురు):**

దాదాపు ఆగస్టు నెల చివరికి వచ్చినప్పటికీ బంగారం, వెండి రేట్లలో ర్యాలీ కొనసాగుతూనే ఉంది. ప్రధానంగా అమెరికా ఆర్థిక వ్యవస్థ, ట్రంప్ దూకుడు చర్యలతో పాటు– ప్రపంచ భౌగోళిక రాజకీయ పరిస్థితులు ఇన్వెస్టర్లను ప్రభావితం చేస్తున్నాయి. దీనికి తోడు సెప్టెంబర్ ఫెడ్ వడ్డీ రేట్ల తగ్గింపు ఊహాగానాలు గోల్డ్ వంటి సేఫ్ హెవెన్ దిశగా పెట్టుబడిదారులు మారేలా చేస్తోందని రేట్ల పెరుగుదల గురించి బులియన్ నిపుణులు అభిప్రాయపడుతున్నారు. 24 క్యారెట్ల బంగారం రేటు ఆగస్టు 29తో పోల్చితే 10 గ్రాములకు ఆగస్టు 30న రూ.1640 పెరిగింది. అంటే గ్రాముకు రేటు– రూ.164 పెరగటంతో కొనుగోలు దారులకు ధరలుచుక్కలు చూపిస్తున్నాయి. ఇక 22 క్యారెట్ల గోల్డ్ రేటు– ఆగస్టు 29తో పోల్చితే శనివారం అంటే ఆగస్టు 30న 10 గ్రాములకు రూ.150 పెరుగుదలను చూసింది. బంగారం రేట్లతో పాటు– మరోపక్క వెండి కూడా తమ ర్యాలీని వారాంతంలో కొనసాగిస్తోంది. ఆగస్టు 30న కేజీకి వెండి ఆగస్టు 29తో పోల్చితే రూ.11 వందలు పెరగటంతో తెలుగు రాష్ట్రాల్లో స్వచ్ఛమైన సిల్వర్ రేటు– కేజీకి రూ.లక్ష 31వేలకు చేరుకుంది. అంటే గ్రాము వెండి రేటు– రూ.131 వద్ద విక్రయాలు జరగుతున్నాయి.

# ట్రంప్ సుంకాలు చట్టవిరుద్ధం

**- అమెరికా ఫెడరల్ కోర్టు తీర్పు**




**వాషింగ్టన్,ఆగస్ట30( వెలుతురు):**

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధించిన సుంకాలు చట్టవిరుద్ధమని అమెరికా ఫెడరల్ కోర్టు తీర్పునిచింది. టారిఫ్‌లను విధించేందుకు అధ్యక్షుడికి విస్తత అధికారాలు లేవని స్పష్టం చేస్తూ, ఓ ఫెడరల్ అప్పీల్స్ కోర్టు సంచలన వాఖ్యలు చేసింది. ఈ తీర్పుపై డొనాల్డ్ ట్రంప్ తీవ్రంగా స్పందించారు. ఇది అత్యంత పక్షపాతంతో కూడుకున్న నిర్ణయమని, దీనిపై సుప్రీంకోర్టులో అప్పీల్ చేస్తామని ఆయన తన ట్రూత్ సోషల్ ఖాతాలో పేర్కొన్నారు. ఈ తీర్పు ఇలాగే కొనసాగితే, అది అమెరికాను నాశనం చేస్తుందని ఆయన వ్యాఖ్యానించారు. కాగా ట్రంప్ సుప్రీంకోర్టుకు అప్పీల్ చేసుకునేం దుకు వీలుగా ఈ తీర్పు అమలును అక్టోబర్ 14 వరకు కోర్టు నిలిపివేసింది. అప్పటివరకు ప్రస్తుతం ఉన్న టారిఫ్‌లు యథావిధిగా అమల్లో ఉంటాయి. ఈ తీర్పు సుప్రీంకోర్టులో కూడా నిలబడితే, భారత్‌పై విధించిన 25 శాతం ప్రతిస్పందన సుంకం రద్దవుతుంది.ట్రంప్ సుంకాలు చట్టవిరుద్ధం.. అమెరికా ఫెడరల్ కోర్టు ??వాషింగ్టన్ : అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధించిన సుంకాలు చట్టవిరుద్ధమనిఅమెరికా ఫెడరల్ కోర్టు తీర్పునిచింది. టారిఫ్‌లను విధించేందుకు అధ్యక్షుడికి విస్తత అధికారాలు లేవని స్పష్టం చేస్తూ, ఓ ఫెడరల్ అప్పీల్స్ కోర్టు సంచలన వాఖ్యలు చేసింది. ఈ తీర్పుపై డొనాల్డ్ ట్రంప్ తీవ్రంగా స్పందించారు. ఇది అత్యంత పక్షపాతంతో కూడుకున్న నిర్ణయమని, దీనిపై సుప్రీంకోర్టులో అప్పీల్ చేస్తామని ఆయన తన ట్రూత్ సోషల్ ఖాతాలో పేర్కొన్నారు. కాగా ట్రంప్ సుప్రీంకోర్టుకు అప్పీల్ చేసుకునేందుకు వీలుగా ఈ తీర్పు అమలును అక్టోబర్ 14 వరకు కోర్టు నిలిపివేసింది. అప్పటివరకు ప్రస్తుతం ఉన్న టారిఫ్‌లు యథావిధిగా అమల్లో ఉంటాయి. ఈ తీర్పు సుప్రీంకోర్టులో కూడా నిలబడితే, భారత్‌పై విధించిన 25 శాతం ప్రతిస్పందన సుంకం రద్దవుతుంది.

# రైతులపై స్పందన లేని సిఎం రేవంత్

**- బిజెఎల్‌పినేత ఎలేటి విమర్శలు**

**హైదరాబాద్,ఆగస్ట30( వెలుతురు):**

సీఎం రేవంత్ రెడ్డి గాలి మోటర్‌లో తిరుగుతూ గాలి మాటలు మాట్లాడుతున్నారని బీజేపీ శాసన సభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి విమర్శించారు. రాష్ట్రంలో కురిసిన భారీ వర్షాల పెద్దఎత్తున పంట నష్టం జరిగిందని చెప్పారు. శాసనసభ సమావేశాల్లో భాగంగా అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద పార్టీ ఎమ్మెల్యేలతో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. రైతులను కాపాడాలన్న కనీస ఇంకిత జ్ఞానం ముంఖ్యమంత్రికి లేదన్నారు. వేలాది ఎకరాల్లో పంట నష్టం, ప్రాణ నష్టం జరిగిందని, రైతులు నష్ట పోయారని చెప్పారు. ముఖ్యమంత్రికి ఏమాత్రం సోయి లేకుండా అందాల పోటీ–ల మీద, మూసీ నదిపై రివ్యూలు నిర్వహిస్తూ కాలయాపన చేస్తున్నారని ధ్వజమెత్తారు. అసెంబ్లీలో చర్చకు రావాల్సిన అనేక సమస్యలు ఉన్నాయని, మూడు రోజులు మాత్రమే సభను నడపాల్సిన అవసరం ఎందుకొచ్చిందని ప్రశ్నించారు. దీనికి ముఖ్యమంత్రి సమాధానం చెప్పాలన్నారు. సీఎం చర్చలకు భయపడుతున్నారా అని ప్రశ్నించారు. భేషరతుగా 4 వారాలపాటు– అసెంబ్లీ నిర్వహించాలని, ముఖ్యమంత్రికి దమ్ము, ధైర్యం లేక తప్పించుకు తిరుగుతున్నారని విమర్శించారు.

# మరోమారు కాళేశ్వరంపై హరీష్ పిటిషన్

**- పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌కు భయమెందుకని ప్రశ్న**

**హైదరాబాద్,ఆగస్ట30( వెలుతురు):**

మాజీ మంత్రి, బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు మరోసారి హైకోర్టును ఆశ్రయించారు. కాళేశ్వరం కమిషన్ నివేదికను సస్పెండ్ చేయాలని మధ్యంతర పిటిషన్ దాఖలు చేశారు. అసెంబ్లీలో కాళేశ్వరం కమిషన్ నివేదికను ప్రవేశపెట్టకుండా చూడాలన్నారు. ఈ పిటిషన్ ప్రస్తుతం హైకోర్టు రిజిస్ట్రీ పరిశీలనలో ఉంది. కాళేశ్వరం కమిషన్ నివేదికను కొట్టివేయాలని గతంలోనూ కేసీఆర్, హరీశ్‌రావు పిటిషన్లు దాఖలు చేశారు. పిటిషన్ల ఆధారంగా గతంలో విచారణ చేపట్టిన హైకోర్టు.. నోటీసులు జారీ చేసి వాయిదా వేసింది. అక్టోబర్ ఈ పిటిషన్లపై తదుపరి విచారణ చేపట్టనుంది. తప్పులు చేశారో.. లేదో తేల్చాల్సింది మంత్రులు, కాంగ్రెస్ పార్టీ కాదని హరీశ్‌రావు అన్నారు. అది తేల్చాల్సింది కోర్టులు, ప్రజలు అని పేర్కొన్నారు. కాళేశ్వరంపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌కు అవకాశం ఇవ్వట్లేదంటే.. అధికార పక్షం భయపడుతున్నట్లే అని పేర్కొన్నారు. వాస్తవాలు వినడానికి ప్రభుత్వం సిద్ధంగా లేదని విమర్శించారు. పీపీటీకి అవకాశం ఇవ్వడం లేదంటే.. వాస్తవాలను వినడానికి సిద్ధంగా లేరని అర్థం అవుతుందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రజలు అన్ని గమనిస్తున్నారని గుర్తు చేశారు. మంత్రి శ్రీధర్ బాబు మాటలు చూస్తుంటే.. ఆయనకు వాస్తవాన్ని అంగీకరించడం ఇష్టం లేదని తెలుస్తోందని అన్నారు. ఏ విషయం గురించైనా నిజానిజాలు కోర్టులో తెలుస్తాయని హరీష్ రావు స్పష్టం చేశారు.

# మాతరుతున్న అంతర్జాతీయ సమీకరణాలు

**- మోడీ చైనా పర్యటనపై సర్వత్రా ఆసక్తి**

**- శాశ్వత మిత్రులు, శతృవులు ఉండరన్న రాజ్‌నాథ్ సింగ్**



**న్యూఢిల్లీ,ఆగస్ట్30( వెలుతురు):**

ట్రంప్ సుంకాల బాదుడు వేళ అంతర్జాతీయ సమీకరణాలు మాతరుతు న్నాయి. మోడీ చైనా పర్యటనపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఈ సందర్భంగా శాశ్వత మిత్రులు, శతృవులు ఉండరని రాజ్‌నాథ్ సింగ్ చేసిన వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నారు. ఆయా దేశాల మధ్య శాశ్వత మిత్రత్వం.. శత్రుత్వం అంటూ ఏమీ ఉండదని, అలాగే శాశ్వత మిత్రులు కాని, శత్రువులు కాని ఉండరని రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. కేవలం ఏదేశానికి తగ్గట్లుగా ఆ దేశానికి ఉపయోగపడే శాశ్వత ప్రయోజనాలే ఉంటాయని ఆయన వ్యాఖ్యానించారు. అలాగే రక్షణరంగంలో ఆత్మనిర్భరత సాధించడం అత్యావశ్యకమని ఓ జాతీయ మీడియా సదస్సులో పాల్గొని మాట్లాడారు. పహల్గాం ఉగ్రదాడి– ఆపరేషన్ సిందూర్ తదనంతర పరిణామాలు, ట్రంప్ టారిఫ్‌లు, ప్రధాని మోదీ చైనా పర్యటన నేపథ్యంలో భారత్ అనుసరిస్తోన్న వైఖరిని వెల్లడించారు. ప్రపంచం వేగంగా మారుతోంది. అదే సమయంలో కొత్త సవాళ్లు పుట్టుకొస్తున్నాయి. మహమ్మారులు, ఉగ్రవాదం, ప్రాంతీయ ఘర్షణలు వంటి వాటితో ఈ శతాబ్దం అత్యంత సవాలుతో కూడి ఉందని అర్థమవుతోంది. ఈనేపథ్యంలో మన వ్యూహాత్మక అవసరాల దృష్ట్యా.. ఆత్మనిర్భరత అనేది అత్యావశ్యకం అన్నారు. మనకు శాశ్వత శత్రువులు, మిత్రులు ఉండరు. శాశ్వత ప్రయోజనాలే ఉంటాయి. భారత్ ఎవరినీ శత్రువుగా పరిగణించదని కూడా వెల్లడించారు. మన రైతులు, వ్యాపారవేత్తల ప్రయోజనాలే మనకు ముఖ్యం. ప్రస్తుతం మారుతున్న భౌగోళిక రాజకీయాల కారణంగా రక్షణ పరంగా విదేశాలపై ఆధారపడటం సరైన ఎంపిక కాదని స్పష్టమవుతోందని అన్నారు. స్వావలంబన అనేది మన ఆర్థిక వ్యవస్థకు, భద్రతకు అత్యవసరం. 2014లో మన రక్షణ రంగం ఎగుమతుల విలువ రూ.700 కోట్లు–. ఇప్పుడది రూ.24వేల కోట్లకు చేరింది. ఈ గణాంకాలు చూస్తుంటే.. భారత్ ఒక కొనుగోలుదారుగానే మిగలకుండా ఎగుమతిదారుగా మారుతుందని వెల్లడవుతోంది. ఇక మన బలగాలు స్వదేశీ పరికరాలతో లక్ష్యాలపై కచ్చితత్వంతో చేసిన దాడులు.. దూరదృష్టి, సమన్వయానికి నిదర్శనం. అలాంటి సన్నద్ధత లేకపోతే ఏ మిషన్ విజయవంతం కాదని మంత్రి రాజన్‌నాథ్ సింగ్ పేర్కొన్నారు. భారత్‌ను మిత్ర దేశం అంటూనే అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్‌పై సుంకాల మోత మోగించారు.

రష్యా నుంచి ముడిచమురు కొంటున్న భారత్‌పై ఒత్తిడి తెచ్చేందుకు గతంలో విధించిన 25 శాతానికి అదనంగా మరో 25 శాతం సుంకాలు విధించారు. అవి ప్రస్తుతం అమలవుతున్నాయి. ఈ తరుణం లోనే ఏడేళ్ల తర్వాత తొలిసారి ప్రధాని మోదీ చైనా పర్యటనకు వెళ్తుండటం ప్రాధాన్యం సంతరించుకుంది. అయితే ఆసియాలో బలమైన కూటమి ద్వారా అమెరికాను ఎదుర్కోవాలన్న అభిప్రాయం కూడా బలపడుతోంది. భారత్, చైనాలు సఖ్యతగా ఉంటే ఎలాంటి ఒత్తిళ్లనైనా తట్టుకోవచ్చి అంటున్నారు.

# మాగంటి గోపీనాధ్ ప్రజల మనిషి

**- ఆయన కుటుంబానికి అండగా ఉంటాం**

**- సంతాప చర్చలో కెటిఆర్ వెల్లడి**



**హైదరాబాద్,ఆగస్ట30( వెలుతురు):**

జీవించినంత కాలం మాగంటి గోపీనాథ్ మాస్ లీడర్, డైనమిక్ లీడర్‌గా పని చేశారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కొనియాడారు. శాసనసభలో మాగంటి గోపీనాథ్ సంతాప తీర్మానం సందర్భంగా కేటీఆర్ మాట్లాడారు. ఈ సభలో సోదరుడు, సహచరుడు, హైదరాబాద్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గోపీనాథ్ సంతాప తీర్మానం ప్రవేశపెట్టాల్సి వస్తదని కలలో కూడా అనుకోలేదు. జీవించి ఉన్నంతకాలం ఆయన అనారోగ్యం గురించి చెప్పుకోలేదు. గుమ్మనంగా ఉంటూ తన వ్యక్తిగతమైన ఆరోగ్య విషయాలను చాలా రహస్యంగా ఉంచారు. కానీ పబ్లిక్ పరంగా చాలా యాక్టివ్‌గా ఉండేవారు. హైదరాబాద్ నగరంలో జూబ్లీహిల్స్ అంటేనే సంపన్నులు నివసించే ప్రాంతం అని పేరు. కానీ అక్కడ ఉండేది మొత్తం పేద ప్రజలు. బస్తీలతో కూడిన ఏరియా. అలాంటి ఏరియాను మాగంటి గోపీనాథ్ ఎంతో అభివృద్ధి చేశారని కేటీఆర్ కొనియాడారు. హైదరాబాద్‌లోని హైదర్‌గూడలో గోపీనాథ్ జన్మించారు. ఇక్కడే చదవుకుని ఉస్మానియాలో డిగ్రీ చేశారు. ఎన్టీఆర్‌కు వీరాభిమానికిగా టీడీపీలో అడుగుపెట్టారు. బషీర్‌బాగ్‌లోని ఎమ్మెల్యే క్వార్టర్స్ నివాసం ఉండేది మేం. ప్రస్తుతం ఉన్న అమర జ్యోతి ముందు ఓ కటౌట్ కనబడేది.. నిలువెత్తు కృష్ణుడు, రాముడు రూపంలో ఎన్టీఆర్ కటౌట్ ఉండేది.. దాని కింద మాగంటి గోపీనాథ్ అని రాసి ఉండేది. అప్పటు–÷–నంచే తనకంటూ ఒక ప్రత్యేకత సంపాదించుకున్నారు గోపీనాథ్ అని కేటీఆర్ తెలిపారు. విద్యార్థి దశ నుంచి క్రియాశీలంగా రాజకీయాల్లో ఉన్నారు గోపీనాథ్. ఒక పార్టీని, నాయకుడిని నమ్ముకుంటే.. ఎన్టీఆర్ నాయకత్వంలో.. కేసీఆర్ నాయకత్వంలో కష్టమొచ్చినా నష్టమొచ్చినా పని చేశారు. ఎమ్మెల్యేగా సేవలందించారు.



హ్యాట్రిక్ కొట్టడం ఎమ్మెల్యేలకు అంత సులువు కాదు. అది గోపీనాథ్‌కు సాధ్యమైంది. మాదాపూర్ ఏరియాలో చాలా చిన్న ఇంట్లో గోపీనాథ్ నివాసం ఉన్నారు. గోపీనాథ్ ఎప్పుడూ కూడా గుమ్మనంగా ఉండేవారు. ముగ్గురు పిల్లలు 21 ఏండ్ల లోపే. ఎవరూ సెటిల్ కాలేదు పెళ్లిల్లు కాలేదు. ఆయన ఇల్లు చూసి బాధపడ్డాం. బతుకమ్మ చీరలను ప్రారంభించే కంటే ముందు.. తన నియోజకవర్గంలో బతుకమ్మ పండుగకు చీర పెట్టే సంస్కృతి తీసుకొచ్చారు గోపీనాథ్. నియోజ కవర్గంలో గోపన్న అని పిలుచుకుంటారు. ప్రజలతో నిత్యం మమేకమయ్యేవారు గోపీనాథ్ అని కేటీఆర్ గుర్తు చేశారు.ఎస్పీఆర్ హిల్స్‌లో ఓ స్థలాన్ని కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తే.. దాన్ని అడ్డుకుని పిల్లలకు గ్రౌండ్‌గా తీర్చిదిద్దారు. బతుకమ్మ వేడుకలు, రంజాన్, క్రిస్మస్ వేడుకలను ఆ గ్రౌండ్‌లో నిర్వహించారు. బతికినంత కాలం మాస్ లీడర్‌గా డైనమిక్‌గా ఉన్నారు. స్పందించే గుణం ఎక్కువ గోపీనాథ్‌కు. కేసీఆర్‌కు నమ్మిన విధేయుడిగా పని చేశారు. ఆయన మరణం పార్టీకి, జూబ్లీహిల్స్ నియోజకవర్గానికి తీరని లోటు– . గోపీనాథ్ కుటుంబానికి మా పార్టీ పూర్తిస్థాయిలో అండగా ఉంటుందని కేటీఆర్ స్పష్టం చేశారు.

# యూరియా కొరతపై బిఆర్ఎస్ ఆందోళన

**- కమిషనర్‌కు వినతి పత్రం సమర్పణ**

**- సచివాలయం ముందు ఆకస్మిక ధర్నా**

**- కెటిఆర్, హరీష్ తదితరులను అదుపులోకి తీసుకున్న పోలీసులు**



**హైదరాబాద్,ఆగస్ట30( వెలుతురు):**

రైతు సమస్యలు, పంట నష్టం, యూరియా కొరతపై వ్యవసాయ శాఖ కమిషనర్‌కు భారత రాష్ట్ర సమితి నేతలు వినతి పత్రం అందజేశారు. అనంతరం కార్యాలయం వద్ద నిరసన చేపట్టారు. అన్నదాతల సమస్యలను పరిష్కరించాలని బైఠాయించారు. దీంతో కేటీఆర్, హరీశ్‌రావు, నిరంజన్‌రెడ్డితో పాటు పార్టీ ఎమ్మెల్సీలు, నేతలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అంతకుముందు హరీశ్‌రావు మాట్లాడుతూ.. ఏ రాష్ట్రంలోనూ యూరియా సమస్య లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వైఫల్యం వల్లే.. తెలంగాణలో కొరత ఏర్పడిందని చెప్పారు. గత ప్రభుత్వంలో కరోనా సమయంలోనూ ఇబ్బంది లేకుండా పంపిణీ చేసినట్లు– వివరించారు. భాజపా, కాంగ్రెస్ ఒకరిపై ఒకరు నెపం వేసుకొని తప్పించు కుంటున్నారని దుయ్యబట్టారు. యూరియా పంపిణీ చేతకాకపోతే తప్పుకోవాలన్నారు. తాము రాజకీయాల కోసం రాలేదని.. రైతుల కోసం వచ్చినట్లు– పేర్కొన్నారు. యూరియా కోసం వెళ్తే రైతులపై దాడి చేస్తున్నారని నిరంజన్‌రెడ్డి విమర్శించారు. కొరత సమస్యపై ఒక్కరోజైనా సమీక్ష చేశారా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి అన్నదాతలకు కష్టాలు మొదలైన సంగతి తెలిసిందే. నాటి నుంచి నేటి వరకు రైతులకు అండగా నిలుస్తూ.. వారి పక్షాన బీఆర్ఎస్ నేతలు పోరాడుతూనే ఉన్నారు. గత కొద్ది రోజుల నుంచి యూరియా కొరతపై రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రైతుల కష్టాలపై బీఆర్ఎస్ నేతలు స్పందిస్తూనే ఉన్నారు. ఇవాళ కూడా వ్యవసాయ శాఖ కమిషనర్‌కు యూరియా కొరతను తక్షణమే తీర్చాలంటూ రైతుల తరపున బీఆర్ఎస్ నేతలు వినతిపత్రం సమర్పించామని అన్నారు. ఆ తర్వాత ఎమ్మెల్యే హరీశ్‌రావు నేతృత్వంలో బీఆర్ఎస్ నాయకులు తెలంగాణ సచివాలయాన్ని ముట్టడించారు. సచివాలయం ప్రధాన గేటు– వద్ద బైఠాయించారు. యూరియా కొరత తీర్చాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ క్రమంలో సచివాలయం వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు– చేశారు. యూరియా సంక్షోభానికి కారణం కాంగ్రెస్ పార్టీ అంటూ నినాదాలు చేశారు. పండగపూట కూడా రైతన్నలను రోడ్లపై నిలబెట్టింది ఈ ప్రభుత్వం అని ధ్వజమెత్తారు. గణపతి బప్పా మోరియా – కావాలయ్యా యూరియా అంటూ నినదించారు. రైతన్నలకు ఎరువులు సరఫరా చేయలేని కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే దిగిపోవాలని నినాదాలు చేశారు. రైతన్నలకు యూరియా వెంటనే సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. రేవంత్ దోషం – రైతన్నకు మోసం అంటూ నినాదాలు చేశారు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు.

# కోటంరెడ్డి హత్యకు కుట్ర

**- లోతుగా దర్యాప్తు చేస్తున్న పోలీసులు**

**నెల్లూరు,ఆగస్ట30( వెలుతురు):**

ఎమ్మెల్యే కోటం రెడ్డి శ్రీధర్ రెడ్డిపై దాడి చేసేందుకు జరిగిన కుట్ర వ్యవహారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజకీయాలను కుదిపేస్తోంది. ఈ కుట్ర చేసిందెవరు? ఆ కుట్ర వెనుక ఉన్నది ఎవరు? అనేది ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. ఈ వ్యవహారాన్ని సీరియస్‌గా తీసుకున్న పోలీసులు.. కోటంరెడ్డి హత్య కుట్ర వీడియోపై లోతుగా దర్యాప్తు చేస్తున్నారు. వీడియోలో ఉన్న వారిలో ఒకరు ప్రస్తుతం జైలులో ఉండగా.. మరో నలుగురిని అదుపులోకి తీసుకున్నట్లు– సమాచారం అందుతోంది. నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి హత్యకి కుట్రపై పోలీసులు ముమ్మర దర్యాప్తు చేపట్టారు. వీడియోలో ఉన్నది రౌడీషీటర్ శ్రీకాంత్ ముఖ్య అనుచరుడు జగదీశ్, మహేశ్, వినీత్, జకీర్, రాజశేఖర్ రెడ్డిగా గుర్తించారు. వారంతా పాత నేరస్థులు అని నిర్ధారించారు. గతంలో పలు నేరాలకి పాల్పడినట్లు– పోలీసులు వెల్లడించారు. జగదీశ్ ఇటీవల అరెస్ట్ అయ్యి, గంజాయి కేసులో రిమాండ్‌లో ఉన్నాడు. మిగిలిన నలుగురుని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అయితే, సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న వీడియోలో ఉన్న అంశం, కుట్ర వెనుక ఎవరున్నారనే వాటిపై పోలీసులు లోతైన దర్యాప్తు చేస్తున్నారు. ఇదిలాఉంటే.. ఈ వీడియో వైరల్ అవడంతో రాష్ట్ర రాజకీయం ఒక్కసారిగా హీటెక్కింది. హోంమంత్రి అనిత వెంటనే ఎమ్మెల్యే కోటంరెడ్డికి ఫోన్



చేశారు. ప్రభుత్వం మొత్తం అండగా ఉంటు–ందని, ధైర్యంగా ఉండాలని భరోసా ఇచ్చారు. కోటంరెడ్డి అనుచరులు, టీడీపీ శ్రేణులు ఆయన కార్యాలయం వద్దకి ఒక్కొక్కరిగా చేరుకుంటున్నారు.


Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at SRI SHANTHI PUBLICCATIONS H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609. Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com